
భక్తి యోగం

# అష్టలక్ష్మి ప్రసన్నం



ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్

www.freegurukul.org



సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజి
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస
అమ్మ శారదా దేవి
గురు వివేకానంద
గురు సాయిబాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళ స్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

Free Gurukul

"ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్" ద్వారా విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందించే సేవా కార్యక్రమంలో బాగంగా ఈ పుస్తకాన్ని భారత ప్రభుత్వపు వెబ్ సైట్( డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా) నుంచి సేకరించి అందిస్తున్నాము. ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము.

సాయి రామ్ వారి సేవల విస్తరణలో బాగంగా ఈ ఫౌండేషన్ స్థాపించబడినది. ఈ స్వచ్ఛంద సంస్థ ద్వారానే అన్ని సేవలు అందించబడును. ఇటువంటి పుస్తకాలు మీరు వ్రాసినట్లయితే (లేక) సేకరిస్తే మాకు తెలియచేయండి. మేము ప్రతి విద్యార్థికి ఉచితంగా అందేలా చేస్తాము, తద్వారా ఉన్నత విలువలు, నైపుణ్యాలు కలిగిన విద్యార్థులను మన దేశానికి అందించవచ్చు. మాతో కలిసి నవ భారత నిర్మాణ కార్యక్రమంలో పనిచేయుటకు, భాగస్వామ్యం అగుటకు ఆసక్తి ఉంటే సంప్రదించగలరు.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in
2) ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ వెబ్ సైట్ : www.freegurukul.org
3) సాయి రామ్ వెబ్ సైట్ : https://sites.google.com/site/sairealattitudemanagement
4) మొబైల్ ఆప్: Free Gurukul

గమనిక: భక్తి,జ్ఞాన,ధర్మ ప్రచారార్ధం ఉచితంగా eBook రూపంలో భారత ప్రభుత్వపు డిజిటల్ లైబ్రరీ సహాయంతో ఇవ్వడం జరిగింది. ఇది లాభార్జన దృష్టిలేని ఉచిత సేవ. ఈ సేవలో అంతర్జాలంలోని(ఇంటర్నెట్) లైసెన్సు / కాపీరైటు అభ్యంతరాలు లేనివి అనుకొన్న పుస్తకాలను గ్రహించటం జరిగినది. అనుకోకుండా ఏవైనా అభ్యంతరకరమైనవి ఉన్నచో మాకు తెలుప మనవి, వాటిని తొలగించగలము అని మనవి చేసుకొంటున్నాము.

Website: www.freegurukul.org Mobile App: Free Gurukul email: support@freegurukul.org
Facebook: www.facebook.com/freegurukul Help Line / WhatsApp: 9042020123


" మన లక్ష్యం: విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య అనేది ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందరికి అందించబడాలి "

ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ – Free Gurukul Education Foundation

సర్వం పరమాత్మ పాద సమర్పణమస్తు

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in



# అతి విశిష్టం ఈ దానం!

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్న్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, ఐవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014



అష్టలక్ష్మీ ప్రసన్నం
రంతిశ్రీ బొట్కవి
గజలక్ష్మి
సంతానలక్ష్మి
విజయలక్ష్మి
ఆదిలక్ష్మి
ధనలక్ష్మి


294.53
BOT

554/2.31

# అష్టలక్ష్మీ సహస్రం

( నిత్య పారాయణ కొఱకు )

Registrar of Publications
1 MAY 1999
Andhra Pradesh, Hyderabad
ఆంధ్రప్రదేశ్, హైదరాబాదు

సంస్కృతమూలం

శ్రీ వేంకటాధ్వరి అష్టలక్ష్మీ సహస్రమునకు

ఆంధ్రీకరణ "శాంతిశ్రీ" బొత్సకవి

Acc No
20866



రోహిణి పబ్లికేషన్స్
మెయిన్‌రోడ్, రాజమండ్రి - 1

# ప్రరోచన

పాఠకోత్తములారా !

శ్లేష యమకానుప్రాస చక్రవర్తి, మహాకవి వేంకటాధ్వరి దీనిని రచించారు. శ్రీమహాలక్ష్మి ప్రసాదమందగోరువారు అను నిత్యం ఈ మహాగ్రంథాన్ని పారాయణచేస్తే వారిగృహము కుబేరుని నిధులవలె శ్రీలక్ష్మి తాండవిస్తుంది.

ఈ మహాకవి "విశ్వగుణాదర్శం" అను సంస్కృత కావ్యాన్ని విలక్షణంగా వ్రాశాడు. అనగా విశ్వములో గల సమస్త దేవతలనూ ఒకరు వర్ణిస్తే, యింకొక పాత్రచేత, ఆ యా దేవతలను చెడ్డగా చెప్పడం జరిగింది. అందువలన, శ్రీ వేంకటాధ్వరి మహాకవికి అంధత వచ్చింది. మహాకవియే కాక మహాభక్తుడుకూడా అగు నీతడు అహోరాత్రిలూ అలమటిస్తుండగా శూన్యంలో నుండి ఉపశ్రుతి వినిపించింది. దాంతో నిర్గుణ పరబ్రహ్మం ఏ మహాతల్లి కరుణ గలిగిన కూటికిలేనివాడు కోటీశ్వరుడగునో ! ఏ దేవి కరుణ తప్పిన కోటీశ్వరుడు కూటికి లేనివాడగునో అట్టి శ్రీ మన్మహాలక్ష్మిని భక్తి పారవశ్యంతో, తన కవితా రామణీయకంతో, వేయి శ్లోకాలు వ్రాసి శ్రీదేవికి సమర్పించాడు. ఇంకేముంది, నేత్ర దృష్టియే కాక, దివ్య దృష్టి వచ్చిందాతనికి.

అటువంటి ఈ మహాగ్రంథాన్ని పండిత మండలిలో నూటికి తొంభై తొమ్మిది మందికి తెలీదు. తూ॥ గో॥ జిల్లా॥ గొల్లల మామిడాడ గ్రామమున 1900 సం॥ మహాదాతయైన శ్రీ కొవ్వూరి బసివిరెడ్డి మహోదయులు "శ్రీ సూర్యనారాయణ స్వామివారి దేవాలయం నిర్మించారు. దాని అర్చకులు, మంచి పండితులైన శ్రీమాన్ గేడేటి గోపాలాచార్య స్వామివారు 1962 సం॥ ఆ దేవాలయమున 7×7=49 రోజుల సప్తసప్తాహం ప్రారంభించి అప్పుడా కార్యక్రమములో నన్ను "దశావతారాలు" ఉపన్యసించ ఏర్పాటు గావించారు. ఆ సమయమున శ్రీమాన్ ఆచార్యులవారికి గురువులూ, మహాపండితులూ మామిడాడకు దగ్గరనున్న "ఊలపల్లి" వాసులగు శ్రీ నేమాని సత్యం

గారు నా ఉపన్యాసం విని ఆనందించి, ఆశీర్వదించి, యీ మహా గ్రంథం గూర్చి చెప్పారు. అప్పటికి దీనిపేరే వినలేదు. శ్రీ నేమాని వారు "నాయనా! నీ కా గ్రంథం తెప్పించి యిస్తాను దానిని నీవు తప్పక చదవాలనగా అచటగల శ్రీ సత్యంగారి శిష్యులొకరు కాశీ చౌకాంబావారు నాగరలిపిలో ముద్రించిన యీ గ్రంథాన్ని నేను మామిడాడలో ఉండగా వ్రాసి తెప్పించి యిచ్చారు. ఆ మహా గ్రంథాన్ని నిత్యం పారాయణ చేసేవాడిని. మహాపండితులకు కూడా కొరకబడని అందలి శ్లోకాలు, సంస్కృత వ్యాఖ్య మూలమున తెలిసి కొని పరమానందం పొందాను.

ఇలా ఉండగా తే: 7-3-1977 ని నా గృహాన్ని అగ్ని హోత్రుడు తీసికొనగా, అప్పటికి నేను వ్రాసిన 8000 పద్యాలు రామాయణం, శ్రీకృష్ణ ధర్మవిజయం 30 హరికథలు గల మహాగ్రంథం, 25 నాటకాల్లూ, బుర్రకథల్లూ, ఖండకావ్యాల్లూ, నవలలు మొత్తంతో పాటు ఈ గ్రంథం నా సర్వస్వం అగ్నిదేవుడారగించాడు. ఈ మహాగ్రంథం యందు తనివి తీరక కాశీ వ్రాయగా పుస్తకాలులేవు మరల ముద్రించాలని వారు జవాబిచ్చారు.

ఆనాటి నుండి సుమారు 10 సం॥ వరకూ యీ మహాగ్రంథం ఎవ్వరిదగ్గరైనా ఉన్నదేమో అని తిరిగి విసిగిపోయాను. 1982 సం॥ శ్రీరామ నవమీ మహోత్సవాలకు "పార్వతీపురం" (విజయనగరం జిల్లా) వెళ్ళాను. గొప్ప పండితులు, సహృదయ సమ్రాట్టగు శ్రీ కోడిదాసు సూర్యనారాయణగారింటిలో యీ మహా గ్రంథాన్ని చూచి ఎంతో ఆనందించాను. వారు దీనిని యిచ్చారు. మరల పారాయణ ప్రారంభించాను. "ఎప్పటికైనా దీనిని తెలుగులో వ్రాయాలి. ముద్రించి అందరికీ అందివ్వాలి" అను ఆలోచనతో ఎందరనో పుస్తక విక్రేతల నడిగాను. కాని జరుగలేదు. తెలుగులో యిప్పటికి సామాన్య ప్రజానీకానికి యీ మహాగ్రంథం అందుబాటులో లేదు. కనుక ఏలాగైనా అందరికీ అందించాలి, శ్రీదేవీకరుణ అందరూ పొందాలన్నదే నా ఆశయం. నేను నిత్యం పారాయణగావిస్తూ శ్రీ

మహాలక్ష్మికి యించుక పాత్రుడనయ్యాను. నావలెనే నా ఆంధ్ర సోదరులంతా దీనిని పారాయణ చేసి ఫలితాన్ని పొందాలన్నదే నా ఆశయం.

భక్తులారా! నిత్యం దీనిని పారాయణ చేస్తూ శ్రీ దేవి కరుణకు పాత్రులవండి. అనుభవంతో చెప్పతున్నాను. శ్రీ మహాలక్ష్మి అనుగ్రహానికి పాత్రులవండి. అదే నా కోరిక.

శ్లో॥ ఇచ్ఛాఽర్జిత బహుదేహామింద్రాఽఽ
దిపద ప్రదావలోకలవామ్
ఈశానాం లోకానా మీడే మహి
నియత మిందిరే భవతీమ్॥ (ఐశ్వర్య స్తబకమ్–20 శ్లో॥)

తాత్పర్యం–అమ్మా ! నీ కనుసన్నలతో భువనాన్ని రక్షించే దానివి. అంతేకాదు, నీ కడకంటి అణుమాత్రపు చూపే మహేం ద్రాది పదముల నివ్వగలదు. నీవు మాకు సర్వశుభాలూ పరి కూర్పుము" అని స్వయముగా మహాకవే చెప్పాడు. నేనేమిచెప్పాలి?

నా చిరకాలకోరిక తీర్చారు. తెలుగు పాఠకులకందించారు. దీనిని మూలశ్లోకాలతో ముద్రించడం అవసరమంతగా కనుపించక శ్లోకసంఖ్య యిచ్చి తాత్పర్యం వ్రాశాను. తాత్పర్యం వ్రాయుడంలో లోపాలున్న అవి నావి. మూలగ్రంథం మహత్తరం. అందు అణుమాత్రం లోపాలు లేవు. మీరు ప్రోత్సాహం కలిగిస్తే త్వరలో రెండవ ముద్రణలో మూలశ్లోకాలుతో యీ మహాగ్రంథం సమర్పింపగలమని మనవి చేస్తున్నాను. మీరందరూ భక్తిభావంతో శ్రీ మహాలక్ష్మి చరణ కమలాలర్చిస్తూ, షోడశోపచారాలతో యీ గ్రంథాన్ని పారాయణ చేయాలని మిమ్ము ప్రార్థిస్తున్నాను.

పరిపూర్ణ విశ్వాసంతో పారాయణ చేయండి. చేయించండి సత్ఫలితాన్ని పొందండి. శ్రీ దేవి అనుగ్రహానికి పాత్రులవండి.

ఈ మహాగ్రంథం ఎంత గొప్పదో చూడండి.

శ్లో॥ భువనోత్తర సింధు భూషితో
ఘనశైవాలక వత్క చోద్భవం
సురుచా మహితో హిమాలయో
విత యోద్భాసిత మీనలాంఛనః (లక్ష్మీ-సౌందర్య–9 శ్లో॥)

ఈ శ్లోకం 1) మేఘం, 2) నాచు, 3) శివజటాజూటం, 4) శ్రీ మహాలక్ష్మి కేశపాశంగా నాలుగర్థాలున్నాయి.

1) మేఘపరం : పవిత్రాగ్నికి నివాసమగు విద్యుత్తులు గలిగి శ్రీలక్ష్మికి ప్రియమగు పద్మాలు పుట్టడానికి కారణమైంది.

2) శివ జటాజూటము : మహామహిమగల హిమాలయమున పుట్టిన పార్వతీదేవిచేత, అనగా అర్థనారీశ్వర జటాజూటము, పాములచే అలంకరింపబడింది.

3) శ్రీ లక్ష్మి కేశ పరము : గొప్ప తేజంగల లక్ష్మి నివాసాలగు పద్మములు పుట్టడానికి కారణమైంది, శ్రీలక్ష్మి కేశములో పద్మములుండి అలంకారమందెను.

4) నాచుపరము: పావనమైన నీరులో నిలుచునది. అని అర్థము.

ఈ విధంగా విప్పి చెప్పితే సుమారు 10వేల గ్రంథమౌతుంది. అందుచేత యీ మహా గ్రంథంలో ఉన్న శ్రీ అష్టలక్ష్మి బీజాక్షరాలతో, యిమిడిఉన్న మహాశక్తితో కూడిన దీనిని హృదయ పూర్వకంగా పారాయణ చేస్తే వారికి సమస్త శక్తులతో అష్టైశ్వర్యాలూ సిద్ధిస్తాయి సందేహం లేదు.

ఈ మహాగ్రంథాన్ని ఈవిధంగా మీ కందించడానికి కారకులు "రోహిణీ పబ్లికేషన్సు" అధిపతి, సహృదయ సమారైట్ శ్రీ పైల అప్పారావుగారు, (శ్రీ గణేశ్ బుక్కుహౌస్ ప్రొప్రయిటరు) మాకు యిరువురకూ ఆప్తులూ, సారస్వతోపాసకులు శ్రీ పానుగంటి వేణుగోపాలకృష్ణారావుగారి పరిపూర్ణ ప్రోత్సాహమున యీ గ్రంథ రచనకు, ముద్రణకు వెనుక నుండి వెన్ను తట్టిన వీరికీ, మాతో సహకరించిన వారికి శ్రీ మహాలక్ష్మీదేవి అను గ్రహంతో రక్షించుగాక !

ఇట్లు
కవి మత్తేభ-శతాధిక గ్రంథకర్త
"శాంతిశ్రీ" బొత్సకవి
మల్లికార్జుననగర్, రాజమండ్రి-533105

శ్రీభవ ఉగాది తే : 11-4-1994
ఇందువారం

# అష్టలక్ష్మీ ప్రసన్నం

(నిత్యపారాయణ కొరకు)

శ్లో॥ వన్దే௨ తికారుణ్య మగణ్య పుణ్య దాక్షిణ్య లావణ్య
గుణం శరణ్యమ్
సత్సేవితం తంకులదైవతం మేననాది తన్ద్రిం
ప్రభు రాంజనేయమ్ ॥

## 1. ప్రారంభస్తబకము

1) శ్రీలక్ష్మిదేవీ ! నీ పాదములకు పూసిన పారాణి సృష్టి, స్థితి, లయ యొనగూర్చు శ్రీ వేంకటేశ్వరు వక్షమున చిహ్నము ఉంచికొనిన ఆ పరమాత్ముని నిత్యము గొలుతును.

2) మీరిరువురూ తామరలవంటి నేత్రములు కలవారు. ఈడులేనివారు. మహా దివ్యస్వరూపులు, అటువంటి మీ దంపతులకు లోక మాతాపితరులకు నమస్కరిస్తాను.

3) అమ్మా ! చల్లని కరుణామృత వర్షము కురిపించి, సమస్త మంగళములూ పండించిన, పవిత్రవయి, ఉదయ కమలనేత్రివగు నిన్ను కొలుస్తాను.

4) పాల సముద్రమున పుట్టిన శ్రీలక్ష్మీదేవి పాలవంటి రుచి కలిగి ప్రపంచ చీకటిని పారద్రోలిన యామున నాథమధ్యమైన మా శ్రీ గురుదేవుల పాదపద్మమును కొలుతును.

5) శ్రీ దేవీ ప్రార్థనచేత పవిత్రమైన నా వాణి, శ్రీభూజాత సీత కథామృతము యీ భూమిపై పుట్టగాచేసి సమస్త మానవాళిని పవిత్రులుగా చేసిన వాల్మీకి మహర్షి వాణికి నా నమస్సుమాలు.

6) ఏ మహాకవి గ్రంథసాగరమునగల అమృతము పండితులు తరచిన శ్రీలాభము గలుగునో ఆ వ్యాస మహర్షిని కొలుతును.

7) అమ్మా! శ్రీలక్ష్మీ! నీ భక్తులందరికీ నీవు దివ్య ప్రభుత్వమిస్తావు. అటువంటి నీకే ప్రభుత్వమీయగల మహాత్ముడు, పావనమూర్తి శ్రీవేంకటనాథుని నా గురుదేవుని ప్రార్థించెదను.

8) మొదట నావాణి, వనా, సాగర, రాజధానుల, అసత్యాముల నెన్నోరీతుల వర్ణించి, యెంతో బాధతో పాడయి, అలసినది. ఇప్పుడు తల్లీ! నిన్ను దివ్యముగా కీర్తింప పరుగిడుచున్నది ఎంత చిత్రమో?

9) మదోన్మత్తులైన రాజాధములను, మనోహర వాణితో నుతించాను చాలు, వారలకొక దండము. నీ పవిత్ర చరిత్రను కీర్తించినా పాపచారాన్ని వీడి, పారమార్థికమును చూరగొందును శ్రీలక్ష్మీ!

10) అమ్మా! ఉదరపోషణకు, నా సరసామృత సత్కవిత్వము నీచులపాలు చేసేను. కొందరసత్యగ్రంథములు వ్రాస్తారు, నేనో! పరమ పవిత్రవగు నిన్ను కీర్తిస్తాను.

11) సరస్వతి భర్త నీ కుమారుడు, వేదమయుడు వాహనము, షోడశకళాపూర్ణుడు (చంద్రుడు) నీ సోదరుడు, ఆదిశేషుడు శయ్య నీకిటువంటి పరివారముంది, అటువంటి నిన్ను నేనెలా స్తుతించి మెప్పించగలను?

12) అమృతాన్ని మించిన రుచి కలిగించు పూర్వ కవుల స్తోత్రములను వినిన ని చెవులు, నేను కూర్చిన చప్పిడి పదాలనుకూడా వినమని నిన్ను ప్రార్థించెదనమ్మా!

13) అమ్మా! మహాపండితులచే ఆదరింపబడిన నా స్తోత్రము, పామరులాదరింపకపోవుగాక! నేను బాధపడను, ఘనమైన సంగీతాన్ని చెవిటివారాదరింపకపోవుదురుగాక!

14) తల్లీ! నాకు ఎనిమిది చెవులులేవు, నాలుగు వేదవంతుడను గాను, కనులతో వినగలవాడనుకాను, హనుమదాదులకే దాట కష్ట

మైన సాగరము కుంటివాడు దాట ప్రయత్నించినట్లున్నది నిను నేను కీర్తించుట.

15) దుష్టరాజ స్తుతులను నూతిలో తెలియక కాలుజారిపడిన అంధునివలెనున్న యీ వేంకటాధ్వరి, నీ గుణామృతము త్రావ నెంచెను చింతపులుపు తినినవాడు పులకండము తినాలనునట్లున్నది.

16) కావ్యరసమెరుగను, శబ్దార్థములు తెలియవు, జాతీయాలూ ఎరుగను, లలితార్థాలంకారాలెరుగను, ఐనా ! సిగ్గులేక నిన్ను నుతిం చాలనుకొను నన్ను నీ భక్తుని రక్షించుతల్లీ!

17) కాల్లో కన్ను లేదు; (గౌతముడు) కనులతో వినలేను(ఆది శేషుడు); నాలు,ఐదు,ఆరు ముఖాల్లేవు (బ్రహ్మ-శివ-కుమారస్వామి) పుట్టలో పుట్టలేదు (వాల్మీకి); లక్ష్మీదేవీ ! అటువంటి నేను నిన్ను నుతిస్తానన్న అందరూ నన్ను నవ్వరా ?

18) నాలుగువేదాలే నిన్ను కీర్తించలేవు, నేనెలాసుతిస్తానమ్మా? సాగరాన్ని బడబానలమే త్రాగలేకపోయింది, యీగ త్రాగగలదా?

19 ఎప్పుడైనా నిన్ను కీర్తించడానికి బ్రహ్మదులు తగుదురు. నేనూ, వారితో సరిపోతాను, చంద్రుడు రాత్రిభాగంలో మిణుగురు పురుగును మించినా? పగలు రెండూ సమానమౌగదా ?

20) నిన్ను నుతించిన బ్రహ్మ నేనూ సమానులమే! జప,దాన, హోమాలతో పొందిన మహావైభవాన్ని, అటుకులిచ్చి కుచేలుడు పొందలేదా తల్లీ?

21) మహేంద్రాదులు నిత్యమూ నీ కరుణామృత పానంచేత ధన్యులయ్యారు. నీ గుణ సాగర బిందుమాత్రం గ్రోలి ధన్యుడ నౌదును. చంద్రునిలోగల అమృతం దేవతలు స్వీకరించి తృప్తిపడ తారు, చకోరపక్షి అమృత బిందువులతో తృప్తిపడలేదా అమ్మా!

22) శ్రీ వేంకటేశ్వరాణీ శ్రీలక్ష్మి ! నిన్ను కీర్తించడానికి నాకు శబ్దార్థాలియ్యుమా! నీ చేతిలోగల కలువపూలపై వ్రాలిన తుమ్మె దల ఝుంకారంవంటి మనోహర కవిత్వాన్ని చేకూర్చు తల్లీ!

23) శ్రీ వేదాంతదేశికుడు నీ పాదుకలపై వేయి పద్యాలు హృద్యంగా వ్రాశాడు. అది చిత్రం కాదు! అతడు హయగ్రీవావతార కాబట్టి, నేనల్పుడను, నేను నిన్ను నిలిపిస్తానన్న పండితులు నవ్వరా అమ్మా !

24) కోటి గ్రంథాలున్నా నీ గుణాలను యిందు కీర్తించుటవల పండితులందరూ యీ గ్రంథాన్ని పారాయణ చేస్తారు. తీర్థాలెన్ని లేవ ఐనా నీ పతి పాదంలో పుట్టిన గంగాతీర్థాన్ని పరమశివుడు తలపై ధరించలేదా? తల్లీ ?

25) ఎంతో చిత్రమై నీ స్తోత్ర గ్రంథమగు దీనిని మూర్ఖుల చదువలేరు. దానికి నేనేమీ చింతించను, ఎప్పటికైనా దీనిని చదివి యిందులోగల రసాన్ని ఆస్వాదించు పండితులను ఒకరిద్దరను బ్రహ్మ పుట్టించక పోవునా?

26) సరస్వతీ స్తనములలోగల పాలవంటి మహారుచిని గలిగి యీ స్తోత్ర గ్రంథాన్ని వ్రాసిన వేంకటాధ్వరి మహాకవి పలుకుల పలుకి తరింతురుగాక!

27) అమ్మా! నిన్నెవ్వడైనా కొలిస్తే చాలును. వానికి వేయి నేత్రాలు మొలవక తప్పదు, అటువంటప్పుడు నిత్యమూ నీ పా పద్మాల్ని మనసులోనే ధ్యానించేవానికి వేయి పద్యాలు రావా? వా నాలుకపై వాణి నాట్యం చేయదా?

28) అమ్మా! శ్రీలక్ష్మీదేవీ ! రసము లేకపోయినా ! నానా ప్రార్థన దీనిని నీవు కరుణాదృష్టితో చూడుమమ్మా !

29) రసదలంకార వచన రచనా చమత్కృతిగల యీ గ్రంథ మను పద్మము నీ చూపులను సూర్యునిచే మెప్పందుగాక !

సర్వం హనుమదర్పణమస్తు

అష్టలక్ష్మి ప్రసన్నం

( నిత్య పారాయణ కొరకు )

# 2. ప్రాదుర్భావస్తబకము

1) ఓ పాలసముద్రుడా ఎంతో కఠినమైన, ఎంతో మృదువైనా రెండు రత్నాలు నీనుండి పుట్టాయి (కౌస్తుభము,శ్రీలక్ష్మి);అటువంటి నీకు నా నమస్కారము.

2) తల్లీ!నాలుగు ముఖములుగల బ్రహ్మాది శిశువులకు తుష్టిగా పాలిచ్చి పెంచడానికి నీవు, కామధేనువుతో పాల సముద్రములో పుట్టావు. ఆహా! ఏమి కరుణ జగదంబా !

3) పాల సముద్రంలో పుట్టిన మీ యిద్దరిలో ఒకరు శ్రీవిష్ణు మున కలంకారము, రెండవది శివుని శిరమునకే మహాలంకారము. నీతో పుట్టుటచేతనే చంద్రునికంత గౌరవమబ్బింది.

4) అమ్మా! తామరల రక్షణకొరకు నీవూ, చకోరముల రక్షణకొరకు చీకటిని పోగొట్టడానికి నీ సోదరుడు చంద్రుడూ పాల సముద్రాన పుట్టువందారు.

5) జగన్మోహినివైన నీవు సాగరములో పుట్టిన నీ మోవు చూచిన శంకరుడు, నిర్మల పరిపూర్ణ చంద్రునిగా భావించి తన శిర మందున్న అర్ధచంద్రుని దిగద్రోస్తాడా! అన్నట్లు నీ స్తోత్రానికుబ్బి తలాడించును

6) అమ్మా! నీ తండ్రి పాలసముద్రుడు శ్రీనారాయణునికి నిన్నిచ్చి వివాహముసేయు సమయాన దేవతలకు గోదానామృత దానము, అశ్వదానం మహేంద్రునకూ, కౌస్తుభమణి, కల్పవృక్షము లనూ చేశాడు. దిగంబరుడైన శివునకు చంద్రుని దానంచేశాడు, ఆహా ఎంత గొప్పవాడో!

7) దేవతలు సురాభాండాన్ని తీసికొన్నారు. మహేంద్రుడు ఉచ్చైశ్శ్రవం తీసికొనినా, చంద్రుని పరమశివుడు చేకొన్నా, సాదా

చారుడైన శ్రీహరి నిన్ను వరింపగా ముందుగా ఆన్ని అందరు తీ
కొనినా యేమీ అనలేదు.

8) నీ ముఖము చంద్రుని, పలుకమృతము, చేతులూ, కాళ్లూ
కల్పవృక్షాల్ని పోలియుంటాయి. "శ్రీనబోలు చెల్లెలనేమాట పో
పోతుందా?

9) సాగరుడు అమృతాదుల నెన్నిగన్నా, నీవల్లే సంతా
వంతుడయ్యాడు, రాజ్యము పాలించు రాజుకు ధైర్యాది గుణాలెన్ని
ఉన్నా! ఒక్క దానగుణం చేతనే కీర్తివంతుడౌతాడమ్మా!

10) తొందరగా సాగరాన్ని ద్రచ్చిన సమయాన వేయి ముఖ
లతో రేగిన సుడిగాలి, పయినున్న పాలబిందువులు మందరపర్వత
ధుంధుమధ్వని శ్రీహరిని నుతించి నిన్ను కన్నాడమ్మా సాగరుడు.

11) మందరపర్వత ధంధమశబ్దాలే మృదంగనాదాలుగా, గ
హాంగు చేయుగా, కెరటాలను నాట్యాంగనలు నాట్యంచేయుగా
తండ్రి నీ పుట్టినప్పుడు మంచి మేజువాణిని యేర్పాటుచేసినట్లయిం

12) వాసుకి మొదలైన సర్పాలు మందరగిరిని చుట్టిఉం
దేవదానవులు పాల సముద్రాన్ని చిలుకుచుండగా, నీ శిరోజాలుచూ
నెమలిపింఛమనుకొని భ్రాంతిచే కృశించి త్రాళ్ళలాగయ్యాయి.

13) దేవేంద్రాదులు మహాభాగ్యం పండడం వలన నీ
పుట్టినప్పుడు సమస్తదేవతలూ నిన్ను పాలబుడగలను పూలత
పూజించారు.

14) దేవతలు నిన్ను కనుటకు ఎంతో బాధపడ్డారని, వ
శ్రమ పోగొట్టడానికి గాలిదేవుడు చల్లగా వారిపై వీచెను. శ్రమప
పాములు తనను తినునను భీతిని మాతా!

15) ఎప్పుడు నిన్ను వివాహం చేసికొందునా? అను ఆనందం
నున్న శ్రీహరి చూపుల్లాగున్న పాలకెరటాలలో నీవు నీ తండ్రి మం
స్నానం గావించాడు.

16) పాలసాగర, కల్పవృక్షాల మధ్యలోగల మణిమంటపమున అమ్మా! సింహాపీఠికపై మృదువగు పద్మముపై కొలువుతీర్చిన నిన్నే సేవిస్తాను.

17) అమృతవీచికల్లాగున్న చామరాలతో అప్సరసలు కొలువగా, సమస్త జన పాపాలు బాపిన నిన్ను నిదురలేవగానే కొలుస్తాను.

18) తల్లీ! నీవు పుట్టినప్పుడు చంద్రాగ్ని వెల్లువై దుముకగా, ముకుళించి మందర పర్వతం గిరగిరా తిరుగుటకు ఓర్వలేక గట్టెక్కిన పద్మాలవలే సమస్త దేవతలూ నీ కరుణకొరకు హస్తాలుమోడ్చి నిన్నే ప్రార్థిస్తున్నారు.

19) దిగ్గజాలభిషేకం గావిస్తుండగా శ్రీహరి ప్రక్క నున్న నిన్ను చూచి నీ తండ్రి పొందిన ఆనందానికి అంతముందా తల్లి!

20) దేవతలందరూ చూస్తుండగానే శ్రీహరి వక్షంపై కురికావు నీవు, శృంగారివయ్యావు, పిల్లలున్నా తల్లిదండ్రుల కలయికలో సిగ్గేలనమ్మా!

21) పాల సముద్ర కాంతి గంగవలె, శ్యామల వర్ణం యమున వలె బంగారురంగు సరస్వతి, శ్రీహరితో నీ కలయిక త్రివేణీ సంగమమే గదమ్మా?

22) గంగా నదీ వల్ల చల్లగాఉన్న శివుని శిరాన చంద్రుడు, కరుణచే చల్లనైన హరి వక్షమున నీవు వసిస్తున్నారు. మీరు పుట్టినింటికి తగినట్లే మెట్టినింట్లో చేరమ్మా!

23) శ్రీహరి వక్షమందు నీ అత్తవారింటికేగు సమయాన నీకు నీ తండ్రి రత్నాలయుడౌట విస్తారంగా రత్నాలిచ్చాడమ్మా!

సర్వం హానుమదర్పణమస్తు

# 3. వక్షస్స్థలావస్థాన స్తబకము

1) నిరంతరం శ్రీ వేంకటేశ్వరుని వక్షమున చలనం లేకుండా కరుణతో నివాసముగావిస్తూ సమస్త జనుల రక్షింప కంకణముధరించు పద్మాలయకు నీకు వందనము.

2) ఓ కరుణాసాగరీ ! గుణనిధీ ! భక్తమానసావాసినీ ! కోరిన కోరికలకన్నా మిన్నగా యిచ్చిన త్యాగమయీ ! శ్రీ కల్యాణీ ! సప్తలోకజననీ! నారాయణీ! నీవు నన్ను బ్రోవగా నీకే నమస్కారం.

3) శంకరాదులు సేవించు పాద పద్మములు గలదానా! పాల సాగర వంశపావనీ! శ్రీహరి వక్షస్థలాధి రోహిణీ! జగన్నివాసీ ! నా పాపాలుబాపి రక్షింపుమమ్మా !

4) నీ పతి పడక యిల్లు నీ తండ్రి, నీతమ్ముడు ఒక భూషణము, వేరొకరు కన్ను, నీవెప్పుడూ వక్షంపైనే వాసము, అమ్మా ! యిటు వంటి ప్రేమ ఎవరికి లభ్యమౌతుంది?

5) తన తమ్ముని వైభవం చూడలేని పద్మాలపై నీవుంటావనే దురభిప్రాయం పోవడానికి నీ సహోదరమైన కౌస్తుభంతో సహా నీ పతి వక్షంలోనే కాపురముంటావు శ్రీలక్ష్మీ!

6) మహాపాపాత్ములమగు మాలాంటి వారిని నీ పతి యెప్పుడు శిక్షిస్తాడో అని కరుణా వరుణాలయవగు నీవు విడువకుండా నీ భర్త వక్షంలో వశిస్తావుగదే భక్తరక్షణీ !

7) "శ్రీలక్ష్మి శ్రీహరికి ప్రాణప్రదం" అను జనుల వాక్కులు నిజం చేయడానికే తన ప్రాణసమానవు నిన్ను ప్రాణప్రదమైన దగ్గరనే ఉంచుకొనెను గదా తల్లీ!

8) అమ్మా! తన గళశంఖంనుండి జాలువారు హార లావణ్య ఆకాశ గంగాజలాన్ని ప్రణయపూరితమైన హృద సామ్రాజ్యాభి షేకం నీకు గావిస్తాడుగదా!

9) తల్లీ! నీ శరీరము శిరీష పుష్ప మృదులము, మహా మృదు గు తామరను వీడి మహా కఠినమైన కౌస్తుభంతో, ఎంతో కర్కశమైన నీపతివక్షంపై నుండుట మా రక్షణార్థం కేనమ్మా!

10) అమ్మా! క్షీర సాగరంలో పుట్టి, శ్రీవత్సశోభతో పసుపు పచ్చగా ఉన్న శ్రీహరి వక్షమను గోవుల మందలో నుండి మాకమృతాన్ని అందిస్తున్నావు.

11) పాపనాశనుడు, ఈడులేనివాడు నీ భర్త, అతన్ని కూడా అతిక్రమించింది నీ మాహాత్మ్యం, సనకాదుల హృదయాల్లో అతనికి నివాసం, మరి నీవో అతని హృదయంలో ఉంటావు.

12) ఎవరు శ్రీ వేంకటపతి శూరస్థానంలోగల నున్న నిన్ను సేవిస్తారో! వారు సూర్యమండలం మధ్యనుండి అమృతస్థానం పొందగలరు తల్లీ!

13) బలి విరోధి శ్రీహరి వక్షస్థలంలో నీవుండి, మా పాలనన్ని వు హరిస్తావుగదమ్మా!

14) అమ్మా! నీవూ, చంద్రుడూ సాగరంలోనే పుట్టారు. అతడు కృష్ణధారి (శివుని జటాజూటం), నీవు కృష్ణధారివే అయ్యావు (హరి యురము), మంచిచెడ్డలకు జన్మకాలఫలమేగదా కారణం?

15) అమ్మా! సాగరకన్యా! భక్తపారిజాతా! శ్రీహరి వక్ష టపాంతరాన పెనగి వనమాలతో చుట్టుకొన్న బంగారు తీగవుగా ఉన్నావు.

16) తల్లీ! వనమాలాశోభితము, చాలా చలువగలది, సులక్షణము, సురూపము, మహోరాఘమగు హరిఉరము నీ కాపురము.

17) పైన రత్నాలు దాల్చిన నీ పతిని యింకొకతె వరించినాడ నుకొందువేమో అని నీ సోదరునే నీ భర్త ధరించాడు.

18) తల్లీ! నీ యిష్టమైన యిల్లు హరిఉరము, స్నేహపూర్ణము, దేవతాసేవ్యము, అయి వెలుగుచున్న కౌస్తుభ దీపము మా చీకటులను హరించుగాక!

19) అమ్మా! నీవు పద్మవాసినివే! మునీంద్రుల హృదయాల్లో, శ్రీహరి వక్షంలో, వేద శిరోభాగాల్లో చిత్రముగా ఉంటావు.

20) శ్రీవత్సంతో వనమాలాలంకృతమై, శిఖిపింఛంతో, శ్రీహరి వక్షము అధిరోహించు తల్లీ! మమ్మేలరింపుమమ్మా!

21) పరతత్త్వం నీవా? శ్రీహరియా? అను సందేహం పోగొట్ట డానికే నిన్ను తన వక్షంపై పెట్టుకొని అనుమానం బాపాడు.

22) నీ శరీరం నొప్పిపెట్టునేమో అని తన వక్షంపై శ్రీహరి నిన్ను నిలుపుకొన్నాడు. నీవలన సాత్త్వికవికారాలు కలిగాయి. నీవు మమ్ము రక్షణ చేయుమమ్మా!

23) స్థిరమై నీవు శోభతో ముకుంద నిధానాన్ని నిరంజనులె పొందుటమాపి రక్షించుటకు నీవు హరి ఉరమున ఉన్నావు.

24) తామర శరణవయి (పద్మ); నతులగు అమరులకు శరణ మగు దానవు, పద ముర స్ఫురణాళిని; (హరిని) ఆనందింపు పర, ముర హరుని పత్నీ! నిన్నే గొలుస్తాను.

25) అమ్మా! ఒక్క నిమేషం నీవు హరి ఉరాన్ని విడిచిపెడితే! మాకు రక్షణ ఉందా? పాపులకోపించు నీ పతి మమ్ము బ్రతుకనిచ్చునా?

26) అమ్మా! లక్ష్మీదేవీ! నీ పాద పారాణి గుర్తుతో నిన్ను వక్షమున బెట్టికొని, కృష్ణుడయ్యా కాపాడుకొంటాడు నీవన్న ఎంత ప్రేమో యోగదంబా?

సర్వం హనుమదర్పణమస్తు

# 4. కారుణ్యాస్త బకవుం

1) కారుణ్యామే నీమరాత్రి; భక్తు లందరికీ కోరిన కోర్కెలు తీర్చి, శ్రీహరి వక్షస్థల భూషణమైన పాల సముద్రం కూతురును నిన్ను కొలుస్తాను తల్లీ!.

2) రావణాసురుడు మొదలగు రాక్షసులందరూ యీ భూమిపై పాపులై యుండ దయా సాగరివి గాన, ప్రజల రక్షణకై జనకుని కుమార్తెవై యాగ భూమిలో పుట్టావు. నిన్నెవరు తెంచలరు తల్లీ!

3) నీ దయ నిజంగా నీయెడ నిర్దయ కదా! నీవు భూమిలో పుట్టి లంకలో పడరాని పాట్లు మా కొరకే గదా తల్లీ ఎంతో కాలం పడ్డావు గదా!

4) అమ్మా! నేనెన్నో తప్పులు చేశాను. ఐనా! నీ దయ తప్పక నామీద ప్రసరింతువు. కాకాసురునే రక్షించినదానవు నన్నేల రక్షించవమ్మా?

5) అమ్మా! నీకెంతో ద్రోహం చేసిన కాకిపై నీ పతి మహా కోపంతోనున్నా, నీ దయాదృష్టితో కరిగిపోగా! అతని కోపం తరిగి పోయింది,

6) ఎంత ఘోర పాపాలను చేసిననూ, వారిపై నీ దయా వర్షాన్ని దరింపచేస్తావు, రావణుడు చనిపోగా హనుమ రాక్షసుల చంపబోగా వద్దని ఆపావుగదమ్మా!

7) స్వయంగా వాలి రామునికే హానీ చేయక పోయినా, ఆ వాలిని చంపి రాముడు నిందలో పడ్డాడు, నీవో! నిన్ను బాధించిన రాక్షస కాంతలనూ, కాకిని రక్షించినావమ్మా!

8) అమ్మా! నీ కరుణ లేకున్న, జన్మదారిద్ర్యంతో, పాపాలతో, రోగ, భయాలతో నున్న మేమేమవాలి?

9) నీ సహవాసంతో శ్రీరాముడు దయాభిరాముడయ్యాడు. నీవు లేనప్పుడే స్త్రీని చంపాడు. దోషములేని వాలిని వధించాడు, నీవుండుట వలననే కాకాసురుని రక్షించినాడు.

10) హనుమ వాలానికి రావణాజ్ఞతో భటులగ్ని రగుల్కొల్పగా, ఏనీకృపావారి చల్లార్చెనో! అని నీ కృపాజలము మా తాపాగ్నితో ఆర్పు గాక తల్లీ!

11) రాక్షస నాశనానికై శ్రీరాముడు సూర్యవంశంలో పుట్టగా, రాక్షస రక్షణకే! నీవు భూమిలోనుంచి పుట్టావు, పాప నాశిని! నీ తల్లి గుణమే నీకబ్బింది గదా!

12) నేనా దీనుడను, నీవో దీనరక్షణివి, నీకూ నాకూ పోష్య పోషకత్వం ఉన్నది, నిన్నే శరణుచొచ్చాను. నన్ను మాత్రము విడువకమ్మా! నిన్ను వంటి వారికి భక్తుల విడుచుట తగునా?

13) నీవూ, చంద్రుడూ, పాలవెల్లిలో పుట్టుటచేత, దయారసం నీకూ, అమృత భావం చంద్రునకూ వచ్చింది, తల్లీ నన్ను రక్షించుమరి.

14) నీ దయా వారిపై నున్న శంకరాదుల వంక కేగక నీ పదంలో ఉన్న నాలాంటి వారిపై సమానంగా ప్రవహిస్తుంది. అకారణ కరుణా వరుణాలయవు నీవు తల్లీ!

15) అందరి హృదయాల్లో ఉంటాడు ఆ శ్రీహరి, నీవాత హృదయంలోనే ఉంటావు, నీ హృదయంలో దయ నిండి ఉంటుంది అందుకే నీకు నమస్కరిస్తాను.

16) కొందరిమీద ఆగ్రహం, మరి కొందరిపై అనుగ్రహంతో భూమిని నీ భర్త పాలిస్తాడు, నీవో అందరి అనుగ్రహంతో చూస్తావు, మహేంద్రార్చితా! నీవే గొప్పదానవు.

17) అమ్మా! చేయవలసిన వానిని చేయక, చేయరాని పాపాలు నేను చేయుచున్నాను, అటువంటి పాపిని నన్నెలా బ్రోతువో! నిన్నే నమ్మి ఉన్నాను.

18) అకారణ కరుణా సాగరీ! నీవు త్రుటికాలమైనా నీ పతిని విడిచి వుండవు. లేకున్న అతడు తప్పులు చేసిన వారిని విడువడు. అని నీవనుగుణంగా అతని ప్రతి అవతారంలో అతని కంటియే ఉందువు గదమ్మా!

19) చెవులు వినిపించక, శ్లేష్మంతో గళం కప్పబడి, కనులు తేలవైచే కాలంలో, నీ దయ నిన్ను తొందరపెట్టగా! ఇష్టంలేని నీ పతిని నీవు వాని రక్షణ కొరకు తొందరపెట్టుదానవు.

20) మహా తపో మూర్తులే దాటలేని పాపసాగరం, పాపినైన నేనెలా దాటగలనమ్మా? ఐనా! నీ దయ సంపాదించిన వారినెందరనో గని నాకు ధైర్యం వచ్చింది.

21) మహా మునులు తపోబలంతో నీ దయాతిశయం పొందగలరు ఎలాగన్న సనకాది దివ్యులు ఎంతో తపశ్శక్తితో పొందే ఫలాన్ని, యమునా నది ఒడ్డున గల వృక్షాలు పొందలేదా?

22) రవి మండలాంతర్గతుడైన శ్రీహరి మహాగ్ని రూపుడైయున్నా నీ కృపామృతపూరముతో చల్లబడును, అటువంటి నీ శీతలత మా పాపాగ్నిని దహింపజేయుమమ్మా!

సర్వం హనుమదర్పణమస్తు

# 5. కటాక్ష స్తబకము

1) శ్రీదేవీ ముఖలావణ్యమను పాల సాగరంలో, ఆమె కటాక్షమను కల్పవృక్షం ఎప్పుడూ మేము కోరిన కోరికలన్నీ యిచ్చుగాక!

2) అమ్మా ! నీవెవరిని పరాకుగానైనా చూచితివా ! ఠ
న్యుడు అతి తొందరలో మూడో, ఎనిమిదో, వెయ్యియో కను
మహా వైభవుడగును ఆహా ! చిత్రము గదా!

3) తల్లీ ! నీ కడకంటి చూపు కొంచమైనా ఎవరిపై ప్ర
చునో వారు, హయ, గజ, పదాలతులుగల సార్వభౌముడే అ

4) అమ్మా ! నీ కడకంటి చూపులో అణుమాత్రం పోకని
ఎప్పుడూ దుఃఖపాలై కడపరాని దుఃఖసాగరంలో, హీనులై యుం
గదా !

5) నీ కటాక్షం పొందినవారు కొందరు బంగారు విమాన
తిరుగుదురు, కొందరు మహారాజులైయుందురు, నీ కటాక్షం లేనివ
ఎప్పుడూ బాధల్లోనే భ్రమింగుదురు.

6) నేని నిస్సత్వుడను, అద్రుష్టను, మందుడను, అట్టి న
త్రుటికాలమైనా నీ కటాక్షంతో రక్షింపుమమ్మా ! మేఘుడు
పుపై, స్మశానంపై ఒకేలాగు వర్షించును గదా ?

7) దుష్ట ప్రభువుల భవనాల ద్వార, ద్వారానికీ కాప
భటుల అవహేళింపులూ, దెబ్బలు తినినా పోని దరిద్రదశ, ఎం
చిత్రంగా నీ కరుణా సాగరంలో మునిగి నంతనే నశించును తల్లీ !

8) సత్కులములో పుట్టుట, మంచి కీర్తి, స్థిరమైన భాగ్య
మంచి సంతానం, శ్రీహరిపై భక్తి, విద్వత్కవులు పొగడునట్టి సు
త్వం, వేద పరిచయం, అను యీ యేడును నీ కరుణ వలనే లభిస్తా

9) ఆలోచన లేని బుద్ధిహీనులు, అధమాధములైన రా
ఎదుట రెండు చేతులూ మోడ్చి ధన కాంక్షితులై వారిని కొలు
చాలుచాలు, నిన్ను శరణు వేడిన సంపద తరంగాలతో నిం
గృహాములతో నిరంతరమూ ప్రభువులై యుందురు గదా !

10) అమ్మా ! నీవొక్కమారు నీ ఘనమైన కరుణార్ద్ర చూ
లతో చూస్తే ఎంతటి పాపము చేసినన్ను యమభటులు బాధింప

11) పాపులై రాజులెందరినీ నుతించినా, ఎన్ని మంత్రాలు జపించినా, శాస్త్రవాదంతో సర్వ ప్రపంచాన్ని జయించినా, ఒక పైసా సంపాదించలేడు. నీ కటాక్షం లేనివాడు.

12) దరిద్ర దయ్యాన్ని కొట్టడానికి వేప బెత్తమయి, భక్తి లతను తడుప వర్షమయి, మనసులో గల చీకటి త్రోల వెన్నెలై నీ దివ్య కటాక్షం మాకు దిక్కుగదా తల్లీ !

13) చంద్రుడులాగు కువలయ తాపము ( కలువ - భూమి ) పోగొట్టి ఆకాశంలో, పరమ శివుని శిరముపై వెలుగొందుట, సమస్త రక్షణకు సాగరం నిన్ను కన్నాడు.

14) అమ్మా ! దుర్మార్గ రాజ భవనాల గాచు పాపపు భటుల విష సమాన అదలింపులు నాపై సోకనీక, నీ వికసించు తామరలవలె అందమగు చూపులు చూపి, లెక్కలేని నా పాపాలు రూపు మాపచేయుము.

15) రాజును, భిక్షకునిగా, భిక్షకుని రాజుగా చేయగల అఘునా ఘటనా నీ కటాక్షాన్ని నిరంతరం కొలుస్తాను.

16) అమ్మా ! నీ లలిత కటాక్ష వీక్షణ బలం కొంచమైనా లేనిచో, కలిమి పోవును, మహేంద్రుడైనా గర్భ దరిద్రుడగును. దేవతా భూమి, స్మశాన మగును. నీ కరుణ గలిగినా ? అన్నీ కలుగును.

17) ఓ జగదంబా ! నీ చల్లని చూపు నాపై యెప్పుడూ చూపుము, ఘోర దారిద్ర్యము నన్నెప్పుడు చేరకుండా చేయుము.

18) అమ్మా ! లేమి లేకుండా, చంద్ర కిరణ, చందన, శిశిర వాయువు వలె నున్న నీ కనుల సందులనున్న అమృతాన్ని నిత్యం సేవిస్తాను.

19) ఎచట నీవుందువో! అచట నీ షట్పద మంత్ర ముండును అంతా నీ కటాక్షమే గదా తల్లీ!

20) మంచివారికి మంచి నుంచుదువు, అహా ! నీ కడ
చూపను గంగా స్నానం చేయించి మా బాధలు పోగొట్టుము.

21) "శ్రీక్షయ" (దరిద్రుడు) అని దరిద్రుని ముఖాన బ్రహ్మ
వ్రాయగా, నీవో బ్రహ్మ వ్రాత చెరపకుండా ఆ అక్షరా
కొంచెం మార్పు చేసి 'అక్షయ' (నాశన రహితం-దివ్య వైభవం)
నీ కరుణ గలవానికి వ్రాయుదువు తల్లీ!

22) నీ కటాక్షం గల నీ సేవకులు, కుబేర విభవాల
నుందురు. తక్కినవారు దుఃఖాలతో హృదయవిదారణమైన దర
దశతో వుందురు తల్లీ!

23) ఓ తల్లి ! జగములనేలు కల్పవల్లి ! నీ కటాక్షమే దే
( మనిషి ) పయి ప్రసరించునో, ఆ దేహి 'దేహీ' ( లేదు ) అన
సందేహ మిందు లేదు.

24) నీ కటాక్షమను నటుడు మహా చిత్రముగా మృదువ
ముఖ రంగమున ఎన్నో విధాల వాణిని నటిగా చేసికొని అనేక వి
దాలు చూపును తల్లీ!

25) అమ్మా నీ కడకంటిచూపులు కాటుకవలె శ్రీహరి
నీ పతిని కృష్ణమూర్తి చేయుచున్నవో ! ఆ చూపును మా ప్రాపం
మా హృదయాల్లో గల తమోగుణాలను మాపు చేయుగాక!

26) నీ కడకంటి కటాక్షములు, వేదశోభితమై మాధవప్రియమై
(శ్రీహరి) మధురమై, అనంత ఫలదాయయగునమ్మా!

27) నీ కారుణ్యము సర్వ దుఃఖాలనూ పారద్రోలి అమృ
రూపమిడి పాపనాశనము చేయును.

28) నీ కరుణ శరదృతువు, మంచి పద్మాభిగావిస్తూ, మంచి
ఉపాసకుని రీతి, మాయగు బాపును, అది మా తాపమడపు గాక!

29) మూడు, ఎనిమిది, పంద్రెండు, వేయి నేత్రాలు గల వేలుపులు గూడా నీ కడకంటి చూపుకై ఎదురుచూతురు. అందువలన నీ దయాదృష్టి నామీద బరపి రక్షింపుమమ్మా!

30) దేవతాధీశ్వరీ! నీ కటాక్ష కవచం గలవాడు గొప్ప ధన్యుడు, యుద్ధమున జయముతో ప్రభువగును. ఏ రాజుల వాక్కు-అస్త్రాలకూ భయపడడు కదా!

31) నీ కటాక్షం ఏ జన్మమందేని కలవానికి కుబేరుని మించి వైభవము గలుగును, పంచ కళ్యాణి గుఱ్ఱాలు ఆతనికుండును. కొండలవంటి ఏనుగులు, మహారాజ తేజముతో చక్రవర్తి యగును.

32) నీ కరుణ గలవాడు మహేంద్రుడై, దేవతా పాలితుడై మంచి సంతానంతో మంచి ఆనంద నందన వన సంచారము చేయును.

33) అమ్మా! ధన మదాంధుల నెందరగొల్చినా తీరని దారిద్ర్యము నిన్ను గొలిచిన పారిపోవుగదా!

34) కడకంటి చూపు మాత్రమున సర్వమూ యీయగల నీవుండగా నీచపు నరులను గొలుతురెందుకో తల్లి!

35] నీవు ఎన్ని బాధలు గలవానినైననూ, యిట్టే కడకంటి చూపుతో వానిని మహేంద్రునిగా చేయుదువుగదా తల్లీ!

36) దరిద్ర సముద్రములో మునిగిన వారిని, యెన్నో బాధలు గలవారినీ నీ కరుణ వలన రక్షింతువుగదా మాతా!

37) నీ కటాక్షమను చెరువులో చల్లని నీరు, సద్విజ [గొప్పవారు - జలపక్షులు] గల దానిలో నా శరీర తాపము పోగొట్టుకొనుటకు స్నానము చేయుదును తల్లీ!

38) జగజ్జననీ! నీ చూపు ఏ జడునిపై ప్రసరింపజేతువో, వాడు సామాన్యుడై దివ్యుడగును చాలా చిత్రము గదా!

39) నీ కటాక్షం మొదట అన్ని కోరికలూ తీర్చును, స
సాగరాన్ని దాటికదా నీ కటాక్షం (సీతమ్మ) పొందగలిగారు హ
ఆహా! నీ మహిమలద్భుతాలమ్మా!

40) అమ్మా! నీ కటాక్ష వృక్షము మా ముందుంటగా
ద్రుని చెట్టు (కల్పవృక్షము) నెవ్వరు ఆశ్రయిస్తారు?

41) పాపాలు రూపు ... మూర్ఖులను కూడా తరింపచే
నీ కటాక్షమును మాంత్రికుడు మా దరిద్ర భూత వికారాలన్నీ వ
జేయుగాక!

42) అష్టమ స్థానంలో శని, కుజులున్నా బ్రహ్మ కష్టదశ
వ్రాసినా నీ దృష్టి కొంచం మాపై ప్రసరించినా అవేమీ మమ్మ
లేవు తల్లీ!

43) నీ కరుణ కొంచం గలవారికి జయము. లేనివారికి
జయం తప్పక కలుగును, ముందు నీ కటాక్షమందిన హను
విజయం, రాక్షసులకు అపజయం కలిగెగదా తల్లీ!

44) అమ్మా! నీ కరుణ గలవానిని మహాగ్ని కూ
దహింపలేదు, ఇందుకు హనుమత్ స్వామియే తార్కాణముకద

45) జననీ! నీ కరుణ గలిగినచో, సూర్యుని వలన అంధకా
వలె సమస్త దరిద్రాలూ పోవునుగదా!

46) అమ్మా! నీ కటాక్ష వసంతుని వలన భూమి జతతి (వృ
ములు) కవిపల్లవితె తీర్చి, సుమనో (పూవులు — పండితులు) వి
సము కలుగజేయును.

47) జగజ్జననీ! నీ కరుణామృత సాగరములో మునకలు వే
సర్వ దారిద్ర్యాలూ పోయి, మహేంద్రుడగును.

48) అమ్మా! (శ్రీ) నరసింహ స్వామి మహా కోపాన్ని చ
ర్చిన కటాక్షం మా పాపతాపాన్ని రూపుమాపు గాక!

49) తల్లీ ! నీ కరుణా సాగరములో మంచి మనస్సుతో స్నానం గావించిన, వారు దేవతలే అగుదురు కదా!

50) అమ్మా ! మహా ప్రదానము చేసిన నీవు లవలేశము నీ కరుణ నాపై చూపుము; కుంభ వృష్టి కురిపించిన మేఘునకు ఒకనీటి బిందువు యిచ్చుట కష్టము కాదుగదా!

51) నీ కరుణ నందినవారు ఉద్యాన వనాల్లో హాయిగా కోకిలలు, చిలుకలు, గోరువంకల రమ్యగానామృతం పొంది, హంసల వలన ఆనందముతో స్వర్గ సుఖాలు పొందగలుగుతారు.

52) తల్లీ! స్వర్గ పదము, ఆనంద పదము యిచ్చిన నీ కరుణ అణుమాత్రమేని నాకిమ్మా.

53) మాతా! పవర్గ (పాప-దరిద్ర) మును బ్రహ్మ నానుదిటి వ్రాసెను. నీ కరుణ దృష్టితో దానిని తుడిచి, అపవర్గ ( దివ్య భోగ)మును నీవీయుము.

54) అమ్మా! నీ కటాక్ష లేశ మెవనిపై బడునో, వానినే పండితులు పొగుడుదురు, వానిదే గొప్ప వంశము, గుణవంతుడు వాడే, బుద్ధిమంతుడు వాడే, ఆహా! ఎంత చిత్రము?

55) శ్రీదేవీ! నీ కటాక్షమను కల్పవృక్షము, మాకు నీడ, అమృతము, ఎక్కువ ఫలాలు యిచ్చుటకు నేను కోరి భజించెదను.

56) అమ్మా! నీ కరుణా విరజా నదిలో మునిగి తేలిన వానికి సర్వ పాపములు రూపుమాసి, సమస్త సంపదలూ కలుగును.

57) భక్తుని నుదుట నున్న దరిద్రదశ తుడిచి నీ సౌభాగ్యమగు కటాక్షము వలన భాగ్యదశాక్షరాలు లిఖింతువు.

58) నీ దివ్యదృష్టి వలన హీనుడు కూడా మహా భాగ్యరాసులతో తులతూగుతాడు గదమ్మా!

59) తల్లీ! నీ కడకంటి చూపు ఎవనిపై బడునో! అటువంటి వాడు సర్వభాగ్యవంతుడగును.

60) దరిద్ర రాత్రిలో నిద్రించు భక్తులకు నీ కటాక్షమను మందిచ్చి, వారిని భాగ్యవంతులుగా చేయుదువు.

61) తల్లీ! అదృష్టవంతుని నీ కటాక్షముచేత ఒక్క నిమిషంలో వేయి నేత్రాలున్న వానిగా చేసి, త్రిదశ నేత్రాకృతిగ మార్చి,మరల అసదృతుగా చేయుదువు గదా!

62) జగజ్జననీ! నీ కటాక్షం కొంచంగల వారెంతవారైనా అగుదురు.

సర్వం హనుమదర్పణమస్తు

# 6. యత్న స్తబకము

1) ఏ జగన్మాత కొరకు నారాయణుడు యింతంత అనరాని పరియత్నము చేసినో! అట్టి మహా దేవిని నా హృదయమున దలచి నమస్కరిస్తాను.

2) నిను పొందుటకు శ్రీహరి ఎన్నో కఠిన కర్మలు చేసెనో తల్లీ! సాగర మథనము కన్నా మిన్న కలదా?

3) నీ గుస్తనద్వయము మోయుటకొరకు ముందుగా, పాల సాగరములో మందరగిరిని మోసెను నీ భర్త శ్రీహరి తల్లీ!

4) ఒకరికి యిచ్చిన వానికే పుచ్చుకొనే వాక్కు కలదన్న ట్లుగా ముందుగా నీ భర్త రాతిని నాతిగాచేసి షడ్గుణ సంపన్నుడు గౌతమున కిచ్చెను గదా జానకీదేవీ!

5) విశ్వామిత్రుని గొలిచి"బలా" అను విద్య పొంది శ్రీరాముడు తను బాధనీక, అతని బాదహారిణి (మన్మధబాధ) నిన్ను పెండ్లాడగ ఆ మునినే కోరెనుకదా తల్లీ!

6) శ్రీరాముడు తాను దశరథమహా యజ్ఞఫమగుట చేత, జనకరాజు యజ్ఞ ఫలమగు నిన్ను పొందుటకు, రాక్షసులను చంపి విశ్వామిత్రుని యజ్ఞాన్ని కాపాడెగదమ్మా?

7) పాపహారుడగు శ్రీరాముడు భవచాపము (శివుని విల్లు) చి సీతమ్మా! అంత ప్రయత్నము నిన్ను వివాహమాడుటకే కదా?

8) తల్లీ! శ్రీరామచంద్రుడు నీ బోమముడికి మన్మధున కోడి యి, ఆతని విరోధి యీశ్వరుని చాపము విరిచాడు. అదే నీకు పాయనముగా చేశాడు గదా!

9) అమ్మా! నీ తండ్రి జనకరాజు స్వయంవరంలో నీకు బోలిన పడెవ్వడని యూహించి తన తల్లి రాతిని నాతిగా మార్చిన శ్రీరాముడున్నాడని మీ పురోహితుడు శతానందుడు చెప్పి నీకు వివాహం గావించినాడు.

10) తల్లీ! శ్రీరాముడు మారీచ సుబాహుల పరిమార్చి, విశ్వామిత్రుని సేవించి, శివ ధనస్సు విరిచి యెంతో కష్టముమీద నిన్ను వివాహం చేసికొన్నాడు.

11) నీ వార్త తనకు చెప్పిన గ్రద్దకు ఉన్నతోన్నత స్థానం శ్రీరాముడిచ్చాడు, మహాత్ములుకూడా ఒకొక్కప్పుడు హద్దుమీరిన అనురాగం చూపిస్తారుగదా తల్లీ?

12) మహా మానవుడైన శ్రీరాముడు ఎందరికో తాను శరణమిడిన వాడైనా, కొరకు, తానొక వానరుని (సుగ్రీవుని) శరణు వేడినాడు. ఫలము కావలసినవారు చిన్న పెద్దతనమెంచరు కదమ్మా!

13) నిన్ను వివాహమాడ జనకుడిడిన శివుచాపమెత్తిన బొటనవ్రేలు కాయగాచింది, నీ కొరకు సుగ్రీవుడు చూపిన దుందుభి కళేబరం కాలి బొటనవ్రేలితో తన్నుటచే కాలు బొటనవ్రేలు కాయలు గాచిందిగదా తల్లీ!

14) రావణుని వధించి నిన్ను తీసుకొని రావడానికి కారణమైన సుగ్రీవుని అన్న వాలిని నిరపధాని కొరకు శ్రీరాముడు చంపెనుగదా తల్లీ!

15) వైకుంఠములో, వేదాల్లో, మహర్షుల హృదయాల్లో, నివసించిన నిర్గుణ పరబ్రహ్మమైన శ్రీరామచంద్రుడు తల్లీ! నీ కొరకు ఋష్యమూకమున బండపై పరుండెనాహా!

16) అమ్మా! నీవు లంకా నగరంలో ఉండగా శ్రీరాముని సందేశమును మహాబలముగొని సాగరాన్ని దాటి హనుమ నీ కటాక్షము పొందెనుగదా!

17) రాక్షసులు వాలమును కాల్చి ఎన్నో విధాల బాధించినా యెట్లో [illegible] జూచి వెళ్ళిన హనుమకు శ్రీరామ కౌగిలి లభించి సమస్త బాధలు బాపెను హనుమన్న గదా! తల్లీ!

18) నీతిశాలియగు శ్రీరాముడు నిన్ను పొందుటకు ముందుగా విభీషణునకు లంకాభిషేకం గావించాడు, మహా సౌఖ్యము పొందడానికి సాహసమే మూలము గదా!

19) అమ్మా! శ్రీరాముడు తండ్రికితగిన కొడుకు, దశరథుడే చిన్నయగు భరతునికి పట్టం కట్టనెంచగా, సీపతి వాలిని చంపి సుగ్రీవునికి, రావణుని వధించి విభీషణునికి పట్టాభిషేకం జరిపించాడు.

20) తల్లీ! శ్రీరాముడు అందరికీ అతను శరణొసంగి లంకకు మార్గం చూపని ఒకజడ రాశిని (సముద్రుడు) శరణం కోరాడు. ఎంతవింతయో!

21) నీవు లంకలో సముద్రునికి చాలా దగ్గరగా ఉన్నావు. అందువలన శ్రీరాముడు లంకనుంచి నిన్ను తీసుకొని వచ్చుటకు మార్గమిమ్మని సాగరుని కోరినా ఒకంతట యీయలేదు. నీవు దూరమవాదువనే భ్రాంతిలోనే నమ్మా!

22] సోదరుడైన మహేంద్రుడు పర్వతాలన్నింటినీ సముద్రములో గలుపగా! మిగిలినవాటిని తాను కొండలను శ్రీరాముడు సముద్రంలోనే వూడ్చెను తల్లీ!

2) శ్రీరాముడు నీ నిమిత్తముగా నరులను, వానరులను సంసార సాగరము నుంచి దాటించెను కదా ! అమ్మా!

24) సముద్రునిలోన అరికట్టాడొక అనలుడు (అగ్ని) నీ మిత్తం శ్రీరాముని కోరికపైని నలుడు వంతెన నిర్మించెను కదా తల్లి

25) నీ కొరకు శ్రీరాముడు సాగరముపై వంతెన నిర్మించి తాను దాటి అందరినీ దాటించెను. సూర్యవంశజులకు యీ విషయం కొత్త కాదు కదా!

26) నిన్ను హృదయపూర్వకముగా ప్రేమించుచున్నాడు నీ పతి అనుకొనుటకే నిన్ను రొమ్మున నుంచుకొనెను కదమ్మా!

27) శ్రీరాముని ఇష్టదేవత వగు నిన్ను సంతుష్టి జేయుటకు సాగర తీరాన మహా యజ్ఞము నీ పతి యొనరించెను కదమ్మా?

28) శ్రీరాముడు ధర్మ (బాణమున) గుణానుషంగమునవి ప్రహస్తపరముగ (ప్రహస్తుని) నీ కొరకై పరిమార్చెను కదమ్మా?

29) అమ్మా! హనుమ నిన్ను ధ్యానించి లలితో రణాగ్ర భూమిలో అతి కాయాది రాక్షసుల అవలీలగా వధించినాడు.

30) నిన్ను బాసి శ్రీరాముడు ఎంతో బాధపడినాడు, తాను విష్ణుడే, కాని నీ వియోగ సహిష్ణుడు మాత్రం కాలేకపోయెను తల్లీ !

31) తల్లీ! నిన్ను గూర్చి నీ పతి కుంభవధము (కుంభకర్ణుని వధ) చేసెను కదా! కుంభిని (భూమి) తనయా!

32) అమ్మా! కుంభకర్ణు కీలుకు కీలు, ఎముకకు ఎముక విరిచి చంపి నీ తల్లి భూభారం నీ కొరకే పతి చేసెను కదమ్మా?

33) ఎక్కువ పుణ్యశాలవగు నీ కొరకు పూణజనుల (రాక్షసుల) వధించి నీ పతి వారు స్వర్గ కన్యకల వివాహమాడునట్లు చేసెను కదమ్మా?

34) ఎంతో సంతోషముతో ధర్మము కొరకు పతి అరణ్యవాసం గావించి, మరల నీకొరకు ధర్మము (బాణము) నూని ఎంతో ఆనందముతో రాక్షసుల వధించెను.

35) సముద్రముపై వంతెన నీకొరకు నిర్మించి పాపరాక్షసుల నందర నీ పతి వధించినాడు తల్లీ!

36) అంబా! "అగ్ని దేవుని ఆరాధన సర్వ భాగ్యములిచ్చు" నను పెద్దల మాట ప్రకారము ఆ అగ్ని దేవునిచే నిన్ను తీసుకొనెను నీ పతి ఎంత చిత్రమో!

37) నీ కొరకు యుద్ధమున వానరులు ప్రాణము లర్పింపగా, వారిని బ్రతికింప రాముడు దేవతల ప్రార్థించెను, తానే సర్వానికీ ఆధారమైనా? కార్యశూరుడు ఏమాత్రం గర్వ పడడుగదా తల్లీ!

38) అమ్మా! నీకూర్చి ప్రాణాలను గూడా అర్పించిన వారి కందరికీ మణి, కంకణ, బట్టలను బహుమానము చేసిన నీ పతి సామాన్య బహూకరణార్హుడైన విభీషణునకు మనస్సే యిచ్చినాడు.

39) నీ సంతానమై యీ జగమంతా రక్షించడానికే పతి అనేకవతారాలు దాల్చాడు. అతని కార్యాలన్నీ సఫలం చేయుటే నీకు ఫలంకదా తల్లీ!

సర్వం హనుమదర్పణమస్తు

# 7. మంగళ స్తబకము

1) సర్వమంగళాలకూ మంగళకరమైనదని ఏ మంగళ దేవతను ఆరాధిస్తారో! అట్టి నారాయణుని పత్నివగు జననీ! నిన్నారాధించెను.

2) నీ అంశ ఎందున్నా, గడ్డిపరకైనా మంగళకరమౌతుంది. శ్రీఫలం, శ్రీతృణం (గడ్డి) బిల్వములే దీనికి తార్కాణం.

3) వర్ణగణ దోష సాగము నుండి దాటించుమనని కదా! మహాకవులు వారి కావ్యముఖములలో (శ్రీ)పరమనుముంచి విన్నారాధింతురు తల్లీ!

4) నీ పాదములు నిరంతరం పూజించుటచేతనే కదా! పార్వతి స్మశానవాసిని (శివుని) వివాహం చేసికొన్నా "సర్వమంగళ" నామముతో పూజింపబడుచున్నది.

5) పాలవల్లి తండ్రి, కౌస్తుభాదులు అనుజులు, దేవాదిదేవుడు భర్త పేరు "(శ్రీ)" బ్రహ్మ కుమారుడు, వేదాలు విహారభవాములు, గరుత్మంతుడు వాహానం, పద్మము గృహ, యిటువంటి మంగళ దేవతవు నిన్నవరు స్తోత్రం చేయగలరు?

6) అమ్మా! నీ నివాసాన్ని ధిక్కరించిన సర్వ సంపదలూ నశిస్తాయి. దుర్వాస ముని పద్మమాల మహేంద్రుని కీయగా, దానిని ఏనుగు తలపై గర్వంతో నుంచగా ముని శాపాన యింద్రుడు సర్వ సంపదలూ పోగొట్టుకో లేదా?

7) మహేంద్రుడు సర్వసంపదలూ పోగా, మరల నీ పతి, నీ కటాక్షంతో తిరిగి సంపాదింపలేదా అమ్మా!

8) తల్లీ! నీ సోత్రము సర్వమంగళకరము, అందువలననే కుజనులను (భూజనులు-చెడ్డవారు) నైనా రక్షణ కల్పించుచున్నది.

9) బుధగ్రహము, మూర్ఖుడు, కుజుడూ, ఐనా నీ తమ్ముని కొడుకు (చంద్రునిపుత్రుడు) అగుట వలన మంగళశబ్దముతో వ్యవహరింపలేదా తల్లీ!

10) రామావతారంలో నీ పతి ఇన సంబంధం (సుగ్రీవ స్నేహము) చేసిన నీవూ ఎంతో ఆనందించావుగదా?

11) కుజన్మ (భూజన్మ) మైన పతి పాదపద్మంలో పుట్టిన గంగమ్మను శివుడు శిరసుపై నుంచి పూజింపలేదా?

12) పసుపు నీ రూపంతో నుండబట్టేకదా ! స్త్రీలందరు సుమంగళకరమైనది జగదంబా?

13) హరిద్రాజశ్రీ (పసుపు రూపు)తో నున్న నీ రూపా నీ పతి భావించి "హరిద్రాజశ్రీ" (గొప్ప కీర్తిని) గొనుచుం గదమ్మా!

సర్వం హనుమదర్పణమస్తు

# 8 సౌందర్య స్తబకము

1) చంద్రుడు, బ్రహ్మదేవుడు, సోదరుడు, కుమారుడు, ఏ మ సౌందర్యరాశికి అగుదురో! అట్టి శ్రీ మహాలక్ష్మికి వందనలు స్తాను.

2) అమ్మా! చెవులకూ, కనులకూ అద్వైతభావమున్న నా కను ద్వైతభావమున్న (కనులూ—చెవులూ ఒకటై-నాలుకలు రెండై నీ నిరుపమాన సర్వావయవ రామణీయకాన్ని ఏ కొంచమో. వర్ణి గలనేమో!

3) అమ్మా! నీ తల నీలాలు తుమ్మెదలు (మధుపాలు) స్నేహము మానవు; నీ తపై పెట్టుకున్నా విడువవు, కుటిలాత్మ మలిన స్నేహమే చేయుదురుగదా

4) తల్లీ! నీ జడపైని నీవెల్లప్పుడూ దాల్చిన నూతన చం మాలికా సౌరభమునకే సువాసన నిచ్చుటచే తుమ్మెదలు కూడా జడ విడకుండా ఉండును,

5) అందము చిందించు నీ తలనీలాలు పుష్పములతో గూ యుండుట వలన సూర్య, చంద్రులను ఎప్పుడూ నీ తలయందు స్తావు, అందుచే వారిరువురూ 'పుష్పలీత్వదము' సూర్య, చంద్రు పొందారు.

6) నీ జుట్టు పూవులకే వాసనలనిచ్చి, కృష్ణునసత్యమును (నలుపును) బొంది విజయము సాధించును తల్లి!

7) నీ కేశపాశమగు మేఘకాంతిని, నెమిళ్ళయందు, అంధకార మును, వంకరతో, నాగాభరణముతో, ముడిపెట్టబడి యుండును.

8) నీ ముంగురుల ఆకారము, మంచిపుష్పములతో అలంకరింప బడినది, మంచి శోభను గూర్చుటచే నల్లని ఆకృతిని దాల్చినది.

9) ఎంతో మహాకాంతిగల, లక్ష్మీ నివాసముగల పద్మములు పుట్టుటకు, వైకుంఠమున గల శ్రీనివాసునకు గూడా నీ కేశపాశము ఆనందమిచ్చును గదమ్మా?

10) అమ్మా! నీ కేశమునకు చామరము ఎలా సాటి వస్తుంది? అది పసుపుచేతకూడా సమ్మానింప బడలేదది.

11) అమ్మా! సిందూరము మల్లిపూల సరముతో నీ ముంగు రులందంబంది సరస్వతి-గంగను కలిసిన కాళిందీ నదివలె గాన్పించును.

12) వాడని పూల శోభతో వాసనతో గూడినదై మహా రామనుతయై (తోటవలన) యున్న నీ కబరీభరము బహు స్తోత్ర పాత్రము కాదా

13) పూవిలుకాడగు మన్మథుడెప్పుడూ, పూవుల బాణాలతో నన్ను బాధింపుచున్నాడని, శ్రీహరి ఆ పూవులను నీ తలపైనే బంధిం చెను గదమ్మా:

14) అమ్మా పూవులతో కూడ, నారాయణుని మనస్సు కూడ నీ కేశ పాశమున బంధించావు, అందుకే నీ శిరోగ్రమంత అందగలద య్యెనుగదా

15) చెట్టునుండి విడి నీ జడపై పెట్టిన నందనవన పారిజాత సుమములు మంచి ఫలితముల నొసగునుగదా తల్లీ!

16) మహా దివ్య సువాసనతో నున్న నీ జడ చుట్టూ తుమ్మెదలమూక ఝుంకార స్తోత్రములు చేస్తూ, దత్తాన్నరూపత్వం పొంది ప్రదక్షిణ నిత్యం చేయుచుండుట నా మదిలో కొలుస్తాను.

17) అమ్మా తుమ్మెదలు తొందరగా నీ పద నాభిపద్మాన్ని నాలుగు దిక్కులకూ సువాసనలతో నీ జడను, చేరును నిజమే! మధు విరోధి మధుపాళి (తుమ్మెదలకు) కి ఇష్టుడగునా?

18) బాగా పూసిన పూలు సువాసనను విడిచిపెట్టి తుమ్మెద జడ సువాసనను గ్రోలగా ఎంతో ఆశతో మూగునుగదా తల్లి!

19) మన్మధుడు పుట్టుటకు కారణమగు నీ జడ అను అంధకారములో అలరిన మహా సువాసన నాలుగు దిక్కులందలముచున్నది త

20) సరిగా కట్టినా తళతళలు, నల్లని కాంతిని, నీ జెడ చీకటి చెట్ల ఔన్నత్యాన్ని, అభివృద్ధి పరచును, అమ్మా మహాచిత్రముగదా

21) ముంగురులు చెదరి నాట్యమొనర్చిన నీ వదనము పాల సాగరము నుండి బయటబడు సమయాన నాచుతో గూడిన బాల చంద్రుని నా సెంతురుగదమ్మా

22) చిరకాలం చీకటితో గల స్నేహమువలననో, లేదా ఆకాశంలో తొలిమబ్బుతో కలిసియుండుటవలననో, నీ జడ అందంతో ఉన్న నీ ముఖంతో చంద్రుడు సరిపోయెనుగదా!

23) సూర్య, చంద్రాదులవలె నున్న నీ పతి చూపులు నీ వదన బింబముపై బడగా, ఎంతో అందముగా నుండునన్న కవుల వాక్యము సత్యమే అగునమ్మా!

24) ముగ్ధాంగనలు అద్దమందు గనిపించిన నీ మోమునుచూచి, అద్దము నీ ముఖ కాంతులను తీసికొన్నదని దానిని చేతులతో కొట్టగా, అద్దానికి మలినమంటెనుకదా!

25) నీ మోము జడతో, పద్మము వికసించి, నీరసత్వముపద్మము సరసమిది, బురదతో అది; అందంతో యిది; అందువలన పద్మము నీ ముఖంతో ఎలా సరిపోతుంది తల్లి?

26) అమ్మా ! దుర్గాధీశ్వరుని తలపైనున్న చంద్రుని గెల్చిన నీ మోమునకు ఎండ కెండి, వానకు తడిసి వనవాసియైన పద్మాని ఎలా సమానమౌతుంది?

27) తల్లీ ! "నదవనజ"ము (పద్మము) నీ ముఖంలాగుండాలని మహాతపంతో నిష్ఠతో తపస్సు తలక్రిందులుగాచేసినా "జనవదన" మైంది నీ వదనమవ లేకపోయింది.

28) చంద్రుడూ, పద్మమూ, పరస్పరము విరోధులైనా, ఒకటై నిన్నెదిరించి ఓడిపోయారు గదమ్మా?

29) నీ ముఖకాంతులను చంద్రుడు దొంగిలించును, నీవు పద్మ గృహమునకు గడియపెట్టి శయనింపగా, అటూ ఇటూ సంచరించిన శశి తలుపులు నీవు తీయగా, సూర్యకిరణాలందో, అస్తగిరియందో దాగుండును గదమ్మా!

30) తల్లీ! పవిత్రమైన అశోకసంపదకు, మహాకాంతికి, నిలయ మగు నీ ముఖము చూచిన నీ పతి నిన్ను వదలక హృదయంలో దాచెను గదా !

31) చంద్రుడు స్వస్వరూపముచే సాగరాన రెండు విధాలుగా పుట్టాడు. అందువలననే రాజుదాల్చిన ద్విజరాజయ్యెను.

32) ఎంతో తేట నీటితోనున్న సరస్సులో, నల్లకలువవలె, చంద్రునిలోగల మచ్చవలె, పద్మములోనున్న తుమ్మెదవలె నీ ముఖ మున కస్తూరిబొట్టు శోభించుచున్నది.

33) పూర్ణిమా చంద్రునిమించిన నీ మోము, పద్మమునుగూడా పరిహసించుట వలననే నీ పతి నీ యందంత మక్కువ గొనెనమ్మా!

34) పద్మము, చంద్రుడు, సరోవరంలో, ఆకాశములో సంచ రించినా, నీ నేత్ర, ముఖములకు సరిహద్దులుగ కనుబొమలుంచి యున్నారు. పుట్టువులందుకూడా శత్రుత్వము వీడరుగదమ్మా?

35) చెవులవరకూ వ్యాపించిన నీ కనులనుచూచి, ముఖాన్ని ఆక్రమించునను భయంతో బ్రహ్మ హద్దురాళ్ళగా నీ కనుబొమలు విసిలకాంతులతో సృష్టించెను.

36) బ్రహ్మ, శంకర, మహేంద్రులతో పూజలందిన శ్రీహరి నీ కనుబొమ్మలకు కింకరుడై నిత్యమూ కొలుస్తూఉంటాడు. కాను వంకరబుద్ధివానికి అందరూ జడిసి సేవిస్తారమ్మా!

37) శ్రుత్యంతము (చెవులు) వ్యాపించి, పద్మములవలెనుండి, మన్మథ జనన హేతువై, కృష్ణ (నల్లగా) రూపమైయున్న నీ నేత్రములను ఎవరు వర్ణింపగలరు?

38) లేడి నీ కనులచేత ఓడి చంద్రుని శరణందెను, అతడు లేడితో గూడి ముఖానికి ఓడిపోయాడు, తాను మరల తన మండలాన్నె వీడి దుర్గవిభుని శరణంచొచ్చాడు. ఆతడు (పరమశివుడు) లేడిని హస్తమున శశిని మస్తకమున దాల్చి మహేశ్వరుడైనా భిక్షుకుడైనాడమ్మా!

39) నీ "నయన"ము అమ్మా! తలక్రిందులైనా ఏ మార్పూ చెందదు, కమలమో (పద్మము) వికృతరూపం దాల్చును. అందుచేత పద్మము నీ నయనమును ఎలా జయించును? ("నయన- తిరుగవేసినా నయన" అగును)

40) చంద్రుడు తన కాంతులను కలువ దొంగిలిస్తుందని, దానిని వికసింపచేయుటచూచి, చకోరాలూ మేమూ దొంగలమే అని చంద్రుని పాదాలు పట్టుకొనును.

41) తమ కాంతులు దొంగిలించిన కలువల కాశ్రయములై యుండుటవలన నీ చెవులను నేత్రాలు కబళించునమ్మా! కోపంతో సమర్థులైన జనములతో కోపగించినా కీడుమాత్రం కాదమ్మా!

42) చెవులు, కన్నుల సంబంధముతో ఎంతయేని ఆనందం కూర్చెను. అందువలననే శశి నిన్ను విడువదమ్మా!

43) ఒక రాజ్య సమూహము, నీ చెవులతో స్నేహమొనరించి మంచి కాంతిగల మిత్రత్వమున, నలుపు, తెలుపు కాంతుల సంబంధమున నొప్పిన నీ నేత్ర సోయగము వర్ణింపతరమా?

44) శ్రీ వేంకటేశ్వరుని పత్నివగు నీవు నీ పతిధైర్యమును సమ్మోహము చేతువు. అందువలన నీ నేత్రములు మరుని బాణములగును.

45) అమ్మా! నీ నేత్రద్వయము చెవులవరకూ వ్యాపించినవి. చంద్రుడనిన పద్మాలు భయపడును, పగలు కలువ ముడుచుకొనును. ఇంతా చిత్రము కదా!

46) తల్లీ! నీ నేత్రములను తుమ్మెదలు నీ పెదవుల మధువు గ్రోలగా ప్రయాణంకట్టి, మధ్యలో నీ ముక్కును సంపెగను జూచి సహించలేక అనుకున్నది సాధించలేక తిరుగుచున్నవి కదా?

47) నీ నేత్రములను రెండు మత్స్యములు, అమృతములో పుట్టిన వగుట చాలా పెరిగి నీ పతినేత్రములను మ్రింగివేయును. మత్స్య జాతికి యిది సహజముగదమ్మా!

48) నీ నేత్ర నీలకాంతిరాసులు పోకి ఇంద్రనీల ప్రశస్తిని మను నీ బంగారుకర్ణభూషణకాంతిని నా ఆటంకచీకట్లుపోగొట్టునుగాక.

49) తన కొడుకు పేరుతో నుంట (కర్ణ) నీ చెవులు కర్ణికగా నుండును. సూర్యుడు, వాని చేరువచే నీ నేత్రపద్మములు మంచి కాంతిచే, నుండగలిగెను గదమ్మా?

50) అమ్మా! నీ కర్ణభూషణమగు పద్మమందు తుమ్మెద ఝుం ఝుం' మ్మని రొదచేయును, ఆ ధ్వని నీ ప్రియుని సందేశాన్ని నీచెవి దగ్గర చెప్పనట్లే అందును.

51) మన్మథుడు నీ బిడ్డడైనా తుమ్మెదగుండ్లచే నీ ఆత్మనాథు ధైర్యమును పోగొట్టును గదమ్మా?

52) తల్లీ! నీచెవి భూషలు పద్మములమీద ఆశతో తుమ్మెద లచట నుండుటలేదు. శ్రీనివాసుని పలుకు తేనెవాకలగూడి అచ్చట ఆనందముతో నిల్చుచున్నవి.

53) నీ నేత్రములు, నీ చెవిభూషణమైన కలువనుపట్టి, కర్ణ పద్మమిత్రుడు తన కాంతిచోరుడు ఇదిగో అని తుమ్మెదల రొదతో చెప్ప చున్నవి.

54) అమ్మా ! వేదవేత్తలు నీ చెవులను (వేదాలను) ఆరోగ్య ప్రదములందురు. సుమనోఽంచిత (పూవులు_పండిత) మగు శ్రుతి (చెవి) శిరమందె నీ పతి చూపులుండును.

55) నీ రెండవ చెవికూడా సర్వదేవతారాధనమంది నారాయణునికి ఆనందమిడునుగదమ్మా!

56) మన్మథుడను యజమానునితో తుమ్మెదాధ్వర్యుడు రత్నాలు నిప్పులతో నీ చెవి సువర్ణకాంతులనిను కుండలాల హోమాగ్నిలో హరిమానసధైర్యమను హవ్యము ఝుంకారాలతో ప్రదక్షిణతో కీర్తించును గదమ్మా!

57) అమ్మా! నిసర్గ[illegible] పత సంపదలతో దేవతలు నిన్ను కీర్తించు దానితో, నా కీర్తనలూ సరివచ్చును. నీ చెవిని పడినంత ముత్తెపు చిప్పలో పడిన వర్షబిందువు ముత్తెమై హారాల్లో చేరి మహా విలువ సంపాదింపదా!

58) ముత్యాలకాంతులు ప్రవహించునట్టి జలము, రత్నాల కాంతులు కకల్పిచాలు, నీ పతిచూపులే ముత్యాలు, నీ నీలాల నిగనిగలే నీలోత్పలములుగా నీ తాటంకమను సరస్సును భజించె[illegible]నమ్మా నేను.

59) బంగారు కమలాలను మునులు శ్రుతుల (చెవుల) విడువని ముత్తెములతో (ముక్తితో) కాంతిబొంది, జ్యోతిష్పథంబున మెరుగుదురమ్మా!

60) అప్పుడే విడిన నువ్వుపువ్వువలె నీ ముక్కు ప్రకాశించును ఆ పూవు చివర మంచుబిందువువలె ని ముక్కుకు ఆణిముత్తెమొప్పును కదమ్మా?

61) నీముక్కు వేణువందురు, వేణు (వెదురు) గర్భము నుండి వెలికిజారి ముత్తెము నిముక్కుచివర వెలుగునుగదమ్మా!

62) నీ ముఖ కాంతి అనే సాగరమందు ముక్కును వంతెనను జూచినరాముడహో! కేశినిశాచర సంహారమును చేయునుగదా!

63) నీ ముక్కును స్తంభాన్ని నిలబెట్టి దానికి కనుబొమలను పగ్గాలుగా కట్టి, మరుడను సాధక దొమ్మరీడు దానిపై నాట్యమొనరించునమ్మా !

64) సౌరభ దానము పూర్వజన్మమున చేయుట రెండవ జన్మ నీ ముక్కుగా పుట్టి ఏన్నో రెట్లు చంపకము నీవాసందెను మంచివారలు చేసిన దానము కోటి గుణితమగునుగదమ్మా !

65) నీ ఉచ్ఛ్వాస, నిశ్వాస పిల్లవాయువులచే గుబులొక్కన్న నీ ముక్కునకున్న ముత్తెము చక్కని మల్లెమొగ్గగా నెంచెదను. తల్లీ!

66) కలుములతల్లీ! నీముక్కు ముత్తెమను నాట్యకత్తెనవ్వాను తెల్లని వస్త్రము దాల్చి గాలి నర్తకుడు హాంగుచేయగా నాట్యముచేసి నీపతి చిత్తము మెత్తగాచేయును.

67) అమ్మా! నీ ముఖము చంద్రుడు, వాతెర సంధ్యారాగము దాని సమీపాన కాంతిపుంజములుకు ఆలవాలమైె నీ ముక్కు ముత్తెము చక్కని చుక్కలాగు కానుపించును.

68) నీ ముక్కెర ముత్తెము తన విరోధులైన దంతాలను గాంచి, భయాన నీ ముకు రంధ్రములో దాక్కొనగా ఉచ్ఛ్వాసము నడ్డుకొనగా వడకును గదమ్మా!

69) అమ్మా ! నీ దంతకాంతులు, నీ నవ్వు చంద్రికలు నా పాప తిమిరాన్ని బాపుగాక !

70) నీ నవ్వు ఎల్లప్పుడూ, అగ్రవర్ణము 'హ' కారాన్ని నెట్టి చంద్రకిరణాల మైత్రిని చేయును గదమ్మా!

71) హరిని కీర్తించు వాణి శరీరకాంతి ప్రవాహ మెరవులని నీ మందహాసమును వర్ణించెదనమ్మా!

72) తల్లీ ! నీ ముక్కు ముత్తెము నవకాంతి వీచికలనందె, చంద్రుని మాచి నవ్వుపట్టి నీ చిరునవ్వు చేత నీ అధరమంకెన పూవు పాటలత్వమందెను గదా!

73) అమ్మా ! పడమర సంధ్యా బాలచంద్రుని కాంతులు, పద్మరాగమణి చెంత తెల్లని వస్త్రము, కలిగి నీ అధర బింబమున నీ దరహాసము గెల్చెనుగదా!

74) నీ పెదవుల దగ్గర నిర్మల నీ దరహాసము తీయని సుధా రసమె తెల్లగా కనుపడును, ఆ అమృతముతో కలిసిన నీ వాక్కులు నీ పతికి యింపు నింపునమ్మా !

75) తేనె వికారమయ్యింది, అరటి రుచిచెడె, గండచెక్కెర చప్పరింపబడె, నీ వాఙ్మాధుర్యానికి నిలువలేక కడమ్మా !

76) తల్లీ ! చెరకు నీ వాఙ్మాధురి దొంగిలించి దాని గర్భ కందరంతో గూఢంగా దాచింది, అందుకే దానిని గానుగలో పెట్టి ఆడి పిండి చేసిన ఆ రసమంతా క్రక్కును, మర్దనం గుణ మర్ధనమే అగును.

77) పాల సముద్రములో అమృతభానుని సుధారసము వేసి, కలిపి, చెరగు గడల కవ్వములుచేసి, మథించిన ఆ సాగరము దేలిన వెన్న కూడా నీ వాక్కులకు పోలవు తల్లి !

78) నీ పెదవులు లేత చివురుగాగ, పలువరుస తెల్లనిపూలుగా ప్రియవాక్కులు మకరంద బిందువులుగా, నే నెంచెదను నీవే మాధవి మాట తల్లీ !

79) తెల్లదనము పైకి జిమ్మిన నీ ముఖ కాంతి యను పాల సముద్రమున మధురాధరామృతము, వాక్కామృతము పుట్టెను, ముఖమున చెవుల గులుకుచు నెంతో గ్రోలియు నీ పతి తృప్తి పడడమ్మా !

80) పాపములు రూపుమాపిన నీ వాక్కులు, నిరంతరానంద సాగరమున మమ్ము తేలించుగాక!

81) ఏ వాగ్రస మాధురిని గ్రోల నాగేంద్రుడు నేత్రాలనే చెవులుగా చేసికొనెనో, అటువంటి నీ మాధుర్యము మోచఫలమును నీచముగా చూచునమ్మా!

82) అమృతానికి మారుపేరుగా, పారిజాత పుష్పములగల అమృతాని విక్రుతిగ, మన్మథ రసమునకు వన్నెగా, కామధేనువు పాలను మించి, చక్కెర రుచికి కాంతినిచ్చి, కొబ్బరి నీరును మించి, నీ వాజ్మాధుర్యము కీర్తింపబడునమ్మా!

83) పాల సముద్రమునకు ముద్దుల కూతురువు, చంద్రునికి చెల్లెలవు, మధురాధిపతి (హరికి) తియ్యని సతివి, అటువంటి నీ వాక్కులకు అరటిపండ్లు సరివచ్చునా?

84) మొదట అక్షరముతో నున్న 'రుద్రాక్ష' తరువాత రు విడువ 'ద్రాక్ష' అయింది, తరువాత మధ్య 'క' కలది "ఇక్షు" అయింది. ఈ విధము ఎన్ని అవతారాలెత్తినా నీ వాఙ్మాధుర్యానికి సాటి రానేరవు కదమ్మా!

85) నీ దంత శత్రువులు ముత్తెములు నిస్సారమై వంశ (వెదురు) ములో పుట్టాయి. నీ పలువరుస విరోధులు ఏనుగు శిరస్సులలో ఉండవలసి వచ్చెను గదమ్మా!

86) నీ పలువరుస నీ నాలుక దగ్గర (రసజ్ఞ), వాగ్దేవి కడ (వాక్కులు) నాట్యమొనర్చును, దివ్య మందార మాలగా ఎంతో కాంతులను జిమ్మునమ్మా!

87) నీ పలువరుస ఎల్లప్పుడూ కాంతవంతాలై నీ పతిని అలరించును కదమ్మా!

88) ముకుంద (మల్లె-హారి) మహోత్తవర్గమై, శుచివంతమైన (తెల్లని-పవిత్రత) నీ దంతములు ముత్తెములను నిల్చును గదమ్మా!

89) ఎర్రని మంకెన పువ్వుతో సమానమగు నీ దంతములు
దానిమ్మ గింజలని చిలుకలు వచ్చిన వాటిని పారద్రోలుట వలన
చేతులు కందెనో, అటువంటి నీ పలువరుస మా పాపాలడంచుగాక

90) సరస్వతీ నాట్యము నిత్యమూ చేయుటవలన ఎఱ్ఱబ
నీ నాలుక హృద్యమైన పద్య విద్య మాకిచ్చుగాక నంబా।

91) ఎల్లప్పుడూ తప్పులనేచేయు మమ్మ నీ సత్కృపచే రక్షి
బూని శ్రీహరి కోపము బాపు వాక్కులను పల్కి క్రమను ఎత్తివ
నీ నాలుక మాకు మోక్షమిచ్చుగాక !

92) సరస్వతి "అడవిలో నున్న వెన్నెల" అను నిందబాయ
నీరసనలో నిలిచి వాణి, వనజనియువో (పద్మవాసిని) నీ కల
వలన అధిక వనస్థితిని (అధి-కవనస్థితిని, అధిక-వనస్థితిని-పద్మస్థితి
పొందింది అద్దిరా !

93) అమ్మా ! కొలిచినవారికి వాఙ్మయ శారదగా, మ
కాంతితో శారదగా, గానామృతమున తుంబుర నారదుగా, నున్న
నాలుకను నటించు శారదను నిరంతరం కొలుస్తానమ్మా !

94) నీ పెదవులు, ముఖ పద్మకాంతి పుంజముతో నొప్పి
ఎండవలెనో, లేదా శ్రీహరి ఆనంద ప్రభాత సమయమున నున్న ఉ
సూర్యకాంతియో అననున్నవమ్మా !

95) వాక్కు, పెదవులు రూపముగా, నీ ముఖమందు, రెం
రూపాలుగా అమృతములు పుట్టెను. అందు మొదటిది శుకలాలిత
(చిలుక శాధారము), రెండవ వర్ణము కింశుకలాలితము (మోద
పువ్వు) కదా తల్లీ!

96) అమ్మా ! నీ పెదవను మంకెన పూవు, ఎరుపుతో, చిగ
టాకులు లేనిది, దంతములతో ఆవరింపబడినది, అమృతమయప
దొండపండులాంటిది, విష్ణువునకు అతి సన్నిహితమైనది.

97) బింబము=ఓష్ఠము:-బింబోష్ఠము-యీ రెండు పదాలను వ్యాకరణజ్ఞులు, సంధిచేశారు, మొదటి 'ఓ' కారక్షరము, దాని చివరాక్షరము నొలిచింది తల్లీ!

98) మునులకు అమృత (చావులేకుండుట) మిచ్చిన నారాయణుడే నీ అధర సుధారసమున కాసజెందుట చిత్రము.

99) బ్రహ్మ క్రొత్తపుటము పెట్టిన బంగారపువంటి నీ శరీర పసుపు పూత మెరుపు శలాకచేత సృష్టించి, నివాతెర అమృతము చిల్కుటకు ఎక్కువభాగము దానికి కలిగింది.

100) నీ మోమును నీ పతి ముద్దాడునప్పుడు, పెదవుల అమృతము నారాయణు ముఖానికంటె సంగీత పేశలమైన ఆతని వేణువును జెందింది, ఆ అమృతానికి తుమ్మెదలా వేణువుకు రంధ్రాలుగా పొడినవి తల్లీ !

101) తల్లీ ! నీ గళమున దాల్చిన పగడాల దండ నా పెదవులను మించిన రాగము (ఎఱుపు) గలదని మాకు చెప్పుటకే గదా దాల్చితివి.

102) అమ్మా ! రాక్షసుల ప్రాణములు తీయు నరసింహుని పాటన ఖరములు (తీక్ష్ణములు), నీ కపోలములపై చెవి కమ్మల కాంతితో ఎరుపెక్కి మృదువులగు నఖరములయ్యెనుగదా!

103) నీ చెవి దుద్దుల రత్నకాంతులతో గల బుగ్గర జూచి ఉదయం అద్దంలో నీ పతి రతిసమయాన తమ్మలపు ఎరుపని భ్రాంతితో గోళ్ళతో ఎంత గీకినా పోలేదు తల్లీ!

104) బావమరది యగు చంద్రుని శంఖము కాంతికి చాలవే ! మరి నాకెలా సరిపోతావు "విధు" పేరుంటే (విధుడు - విష్ణువు - చంద్రుడు) సరా! అని నీ పతి మీాతగలేక చంద్రుడు నీ శ్రీ లలితమైన మోమైనాడు తల్లీ !

105) ఓహో రతి సమయమున నీ పతి పాంచజన్య (శంఖ
శబ్దమును మించి, నీ మణితము (లక్ష్మీ కంఠధ్వని) మిం
మాతా !

106) నీ పతి అభిమానముతో రతిలో తప్ప అన్నిటా క్రిం
నిన్ను మెప్పించును గదమ్మా?

107) అమ్మా! నీ స్తనద్వయము బ్రహ్మాది బాలకుల
పాలిచ్చి పెంచును.

108) పాలసాగరుడు తనలోనున్న అమృత పూర్ణకలశ
రెండూ లోకరక్షణకు నీ తండ్రి నీ స్తనములుగా నిల్పెనో అం
పాలు తృప్తిగా త్రాగిన బ్రహ్మ నాలుకపై నర్తించిన వాణి కు
తెలుపయ్యెను గదమ్మా !

109) "కన్దుక-కఞ్చుక"ములు రెండు, తలక్రిందైననూ అర్థ
చెడవు, మొదటిది నీ స్తనమైత్రిని, రెండవది నీ స్తనపైటగా జేర
(కన్దుక=బంతి. కఞ్చుక=పైట) గదమ్మా! -

110) అమ్మా! నీ దేహాపురానికి వెళ్ళునప్పుడు ఎదురుప
గోపాలుడూను పూర్ణకుంభములవంటి నీ స్తన ద్వయమును
మన్మధుడూతో సంతోషించును.

111) నీ పతి అంగజపూజ (రతి) సేయదలచి పుణ్యాహవా
నము కలశములని తల్లీ! నీ స్తనములందు మహోక్షతములు(అక్షతల
గోరునట్లు) చేయును.

112) అమ్మా! నీ స్తన గిరులెంత ఔన్నత్యముండెనో! ముల్లో
కాలకీశ్వరుడగు నీ పతి హృదయగర్వమును కూడా పోగొట్టును.

113) తల్లీ! నీ అవయవాలన్నిటికీ భూషణములుంచి నీ స్త
ద్వయము విడకుండుటచేసి వాటికి రెంటికీ ఒకే హారాన్ని వేశా
తల్లీ !

114) నీ పయోధరము లెంతో ఔన్నత్యముతో నుండుట నీ పతి వాటిని పట్టి తానున్నతి నందెనమ్మా !

115) మన్మథ యుద్ధమున యెక్కువ బలము సంపాదించి, మా చిరుచికర పాలశక్తి నందీ, మహాహారాల సమృద్ధినంది నీ స్తన ద్వయము బలముతో బిడ్డలను పోషించుచున్నది.

116) బరువుగలిగి, మహాపండితుల గురుత్వమున, నుండుట స్తనగిరులు, అనేక గిరులను శిష్యులనుగా చేసుకొన్నది గదమ్మా!

117) త్రిలోక భిక్షుకుడు (వామన రూప నారాయణుడు) తన హస్తములతో నలిపిన అతనికి మన్మథ దానమొసగెను. ఆహా ! నీ స్తన ఔదార్యమేమందునమ్మా !

118) ఆనందమిచ్చుట నీ స్తనములను నరసింహమూర్తి హిరణ్యాచల (మేరువు—బంగారుకొండ) సంపదలను పొందగా వాటినే నలిపి గోరుముద్రలుంచును గదమ్మా!

119) కురచగు కుంభము (కుండ) నీ స్తనముతో సామ్యమెట్లగు నమ్మా!

120) నీ పతి రతివ్రతము చేయు మన్మథుడు నీ స్తనములను మంగళములకు కొబ్బరిబొండాలను పసుపు పూసి బహుమతిగా యిచ్చెను కదమ్మా?

121) నీ పతి నీ కుచములకు మిత్రములగు తల ధరించుట చేతనే గజేంద్రుడు వేడగా తక్షణమే రక్షించెను.

122) నీ కుచముల మధ్య ముత్యాలు జారులుట, క్రింద నూగారుతుండ ముండుటచేత "ఏనుగు కుంభములే ని స్తనము" లని కవులు వాక్కులు నిజమే నమ్మా !

123) నీ సోదరుడు మాకు విరహం చేకూర్చుచున్నాడు. అది కూడదని గట్టిగా చెప్పమని చక్రవాకాలు నీ స్తనాలయ్యాయి కదమ్మా ?

124) మదిరాక్షుల హస్తమర్దనము సహింపలేని చెండ్లు (బంతులు) నీ స్తనములయ్యెను. అప్పుడు కూడా నీ నాథుని హస్త మర్దనము వాటికి తప్పనివయ్యెను గదమ్మా ?

125) కుంకుమ చందన రాగాంకితలునైన అతి కఠినతర నీ కుచ గిరులు, నీ పతి మృదు హృదయ కౌగిళులతో కఠినత్వము నేర్పెనో!

126) అమ్మా! నీ స్తనములు బాగా బలిసినవి, కుంభములకన్న మిన్నలు, నీ భర్తయొక్క అతిశయము పొందినవి, చక్రవాకములను జయించినవి, చాలా చిత్రము.

127) రతిలో మంచి విలాసముతో, కల్పవృక్షమువలె, పెద్ద స్తనయుగము,నీవు సమర్పింపగా, నీ భర్త దానిపైనున్న వస్త్రమును లాగెను గదమ్మా?"

128) నీ స్తనద్వయము పట్టి నీభర్త సర్వలోకాలనూ పాలించు ఐశ్వర్యమందెను కదమ్మా?

129) నీ స్తనముపైనున్న హారము నీ పతి రతి సమయమున హరించి ఆనందమందును.

130) మీరిరువురూ ఆనంద పారవశ్యమున (రతి సమయమున) నుండి మమ్ము రక్షించుగాక!

131) చిన్నతనమున బ్రహ్మ నీ పాలు త్రాగి నిత్యతృప్తుడ య్యెను గదమ్మా!

132) నీకు కుచగిరులపైనుండి ముత్యాలపేరు మినమినలాడును, బంగారుకొండపై నున్న చుక్కలుతో హాస్యాలాడును గదమ్మా ?

133) నీ స్తన యుగళములపై నర్తించు ముత్యాలహారము పద్మములపై దిరుగు కలహంసములవలె నున్నవి.

134) అమ్మా! నీవూ, నీ పతీ యిరువురూ ఆనందసమయమున మమ్మాదుకొందురు గాక.

135) సూర్యుడు తన బంధువులగు పద్మాలెన్నో యోజనాలు దూరమయ్యెనని బాధపడి, వాటి దగ్గరగా ఉండగా నెంచి నీ హస్తములుగా పుట్టి పద్మాలకు సన్నిహితుడయ్యెను.

136) నీ హస్త పద్మరాగాలను మించియున్న నీ కంకణ పద్మరాగాలగాంచి దాడిమిగింజలకు నీ హస్తమునగల చిలుక యెప్పుడూ ఆకాంక్షించును గదమ్మా!

137) సువర్ణ స్థగిత కంకణాలు ఇంద్రనీల మణులతో దేవి నీ చేతులు, పద్మాలవలె అందముతో అందగించును.

138) మొదటే బాగా ఎరుపగు నీ చేయి ఆపై నీ కంకణమున గల పద్మరాగాలవలన మరింత ఎఱ్ఱబారు, వైడూర్య లీలాశుకములతో మరింత ఎరుపౌ కదమ్మా?

139) అమ్మా! కాంచీ కవీంద్రుని కవిత్వముకన్న, నీ హస్తములు కోమలములు, ఎప్పుడూ ఆశ్రితులకు దానమిడుట వలన ఎర్రబారినవి.

140) సర్వార్థముల నిడు నీ హస్తమే స్వర్ణ గతాధికము, ఎవరు నీ దానమున కర్హులౌ భువిలో వారందరూ స్వర్ణగతాధికులే ఔదురమ్మా!

141) బాధలు పడినవానిని, యే బాధలూ లేనట్లు సకలైశ్వర్యములతో వానిని తూగించెదవు గద మాతా!

142) దీనులు నీ చేతి చలువను దాన మహిమవలన సమస్త సంపదలంది భూమిలో గొప్పవారగుదురు. వారు లక్ష్మీ పుత్రులనగా వింత లేనే లేదు తల్లీ!

143) కంకణ మణికాంతుల నిగనిగలను ప్రవాహమున మీన = మత్స్య, మకర = మొసలి, శేఖలతో కూడి సరసువలె నీ హస్తములొప్పును గదమ్మా!

144) బంగారుచే ప్రకాశించు అనేక ఉంగరాలు కలది నీ కరవ అది రత్నాకరమగుట చేతనే సకల సంపదలందించు నంబా!

145) నీ కరము మంచి కాంతిగలిగి, దేవతలను పోషించినదై పండిత పోషణము కలిగి, ఉండునమ్మా!

146) నవరత్నములు నీ కరమునకు అనవసరము తల్లీ!నీ గోళ్ళ కాంతులే నవరత్నాలను కాంతిహీనముగా చేయును.

147) అమ్మా!నీ చేతిగోళ్ళు ఎరుపుకాంతి నీ పతి నోటికందించు తాంబూలము ముఖమున అతని పెదవులపై బడును. లేకున్న సున్న సున్నం, వక్క నలుపు, ఆకులు పచ్చ మరి తాంబూలం ఎరుపెందు కయ్యేను.

148) పాపులలో పాపినగు నేను సంసార నూతిలో బడగ నన్నొడ్డెక్కించుటకు నీవు నన్ను తీయుటవలన చేతులు కందినవి కదమ్మా !

149) పరమ పావనమైన నీ హస్త కమలములతో యీ దీనుని ఒక్కమారు స్పృశించు మమ్మా!

150) చంద్రుడు తనపేరివాడగు నీ పతి దశావతారాలెత్తెనని యీర్ష్యతో నీ చేతిగోళ్ళు రూపున దశావతారాలందెను.

151) తల్లీ! సాగరకన్యా! నీ ప్రశస్త హస్తముల శోభిల్లు గోళ్ళ వలె నున్న చంద్రుని పొగడగా సమానములేదు. అటువంటి నీ హస్త గోళ్ళ రూపచంద్రుని నుతింపశక్యమా?

152) అమ్మా ! నీ ప్రియుని మేనిపై క్షతశతమ్ము (నాటులు) ఉంచుటవలన నీ గోళ్ళు నక్షత్రములే అగును.

153) నీ పతి చూపుల వలన గలుగు మహాసంతోషమున గొన్న నీవు హస్తములతో మమ్మాశీర్వదించి సిరులుగూర్పు మమ్మా

154) రోమాలతో నున్న నీ వక్షస్థలహారము నాయకమణి వంటి నాభివరకు ఉన్నదానిని నల్లత్రాచుపడగ మణితోడ పైకెగబ్రాకినట్లున్నదమ్మా!

155) నీ పతి సూర్యరూపమూ కన్నునుండి కాళిందీకి కన్య పుట్టిందను యీర్ష్యచేత, అతని చరణ కలువనుండి గంగపుట్టి పరమ పావనయై ప్రపంచము నుద్ధరించెను.

156) మన్మధుని యుద్ధములో గెలుపొందుటకు నీ పతి నిన్ను సాకుగా చేసికొనియే గెల్చెనమ్మా!

157) మీ రిరువురు మాకు మాతాపితలు, అందు నీవు క్షమా గుణ సంపన్నవగుట మా తప్పులు మన్నించి, మా దారిద్ర్య బాధ పోవునట్లు ఆశీర్వదించుమమ్మా!

158) నీ మొలనూలు రత్న సమీపాన నీ కడుపు రోమాలు ఎంతో అందము నందించును గదమ్మా!

159) నీ పతి రతియుద్ధమందు నీ ఉదరమునగల రోమరాజిని ఎంతో ఉపయోగపడునట్లు చేసికొని మరుని గెల్చును గదమ్మా!

160) మన్మధుడు మీ కుమారుడే! అయినా నీ పతి రతికి నీ రోమరాజిని అడ్డముగా పెట్టుకొని విజయమంద చూచునమ్మా!

161) నీ పొక్కిలి నుయ్యిలో మన్మధుడు నీరు కొరకు నీ శరీర రోమాలను త్రాటితో, నీ స్తన కుంభాలను కట్టి నూయి లోతగులుట వలన త్రాడు అందక ఆవల పారవైచినాడు దాహశాంతి మాత్రము నీ పతికి పోలేదు తల్లీ!

162) మీరు రతియోగము చేయునపుడు మన్మధుడు మీకు బాగా సహాయపడును గదమ్మా!

163) శ్రీలనొసగి అందమైన త్రివళీ తుంగ తరంగ నాట్యముతో నీ హృదయమందుగల హారమణీ తళత్తళలుగల నీటి బుడగలతో నీ గర్భ రోమాళి కళిందకన్య నన్ను చరితార్థుని చేయుగాక!

164) నీ స్తనగిరుల కాంతి అను పాల సాగరమున, నీ గర్భమను వటపత్రమున రోమాలనే నీ శ్యామసుందరుడు "ఆహా" ఎంత వింత?

165) నీ నాభీ సరోవర ప్రాంతమందు కొబ్బరిచెట్టువలె నూగారు ఒప్పెను, ఆ వృక్షానికిగల పచ్చని కొబ్బరిబొండాలే నీ స్తన యుగమును నీ పతి పట్టి ఆనందించును;

166) బ్రహ్మ నీ నాభి అను నుయ్యి త్రవ్వి త్రవ్వి అలసిపోయి కొంసేపు విశ్రమింపగా, ఎటకో నతడేగ విడిచిన గునపమువలె నీ నవ రోమరాజి కాన్పించును.

167) పైనుండి క్రిందికి జారుట నదులకలవాటు, కాని అది నిజంకాదు. నీ నాభి నూయినుండి నీ స్తన గిరులెక్కు నీ రోమ లతను కాళిందీ నది అమ్మా!

168) నీ బిడ్డడైన బ్రహ్మకన్న, యింకొక సుతుడు మన్మథుడే మీ కెక్కువ, రతియందు మీ సతీపతులను సమానంగా ఆనందింప జేయువా డగుటచేతనే కదా!

16 ) మూడు లోకాలకూ నీ నాభి నూయి జీవనాధారమే గదా తల్లీ! నీ వళి త్రయము స్వర్గసోపానాలే గదమ్మా!

170) ముల్లోకాలనూ జయించిన మన్మథ చక్రవర్తి నీ రోమాలను జయ స్తంభాలు నాటెను. నీ వళులు మూడు మూడు లోకాలకూ గుర్తులు గదమ్మా!

171) నీ నాభి సరస్సులో స్నానమొనరించి రతి పతివ్రత ప్రతినపూను పలాశదండమే నీ రోమములు, వాటి సమీపాన వళి త్రయమే దర్భలున్న నూయి గదమ్మా!

172) యౌవనారామము పెంపుకై మన్మథుడు, నీ రోమాలను ఏతాముగా చేసి పాదాలకు సోపానాలుగా బొడ్డు నూయిదగ్గర మూడు వళులుంచాడు.

173) నీ నాభీ సరోవరము లోతు నిర్ణయింప నీ పతి నేత్ర మత్స్యములను పంపెను కాని అవి అందులో లీనమయ్యెను. నీ పతి మనస్సే అందు లీనమైనదమ్మా!

174) నీ జఘనగిరిని ఆశ్రయించిన నడుము మన్మథునకు కాపుర మగును. నీ నాభి అనంతి సరస్సగును. వళులు ధ్వజ స్తంభమే గదమ్మా !

175) పులినము నీ జఘనము, నాచు నీ కేశాలు, మత్స్యాలు నీ పతి నేత్రాలు. అందువలన నీ శరీరమే సాగరము, ఆహా ! ఎంత ధన్యవు గదమ్మా !

176) రశన అను పాము నాభీ బిలముదగ్గర పంకుకొనియుండును అది అపూర్వమైన పామేగద తల్లీ!

177) నీ నడుము రూపాన ఉన్న ఆకాశ సమీపాన, చెవులను ఆకాశమునొద్ద శబ్దములు వెలువడునమ్మా!

178) నీ మొల నూలు చిరు గంటలు మీా రతి రహస్యములు వినిపించును గదా! నీరసన గాదది రతిపతి రసనగాని, ఆహా! మీారెంత ధన్యులు.

179) నీ ఒడ్డాణము మేలు కలది, నీ నడుము నాశ్రయించి, తనయందుగల రత్నములచే చీకట్లను పోగొట్టును, నీ కుమారుడగు మన్మథుని ఆదరముకలది తల్లీ!

180) నీ బంగారు మొలనూలు, విష్ణువుచేతిలో నుంచబడినది, అందువలన ఎంతో వృద్ధినందినది, ఆ మొలనూలు చిరుగంటల సవ్వడి ఎంతో ఆనందమందించు నంబా!

181) నీ ఒడ్డాణము చెవులకింపైన శబ్దములతో గూడినది, శాశ్వతమైనది, నడుము, బొడ్డు, పిఱుదుల కాంతిచే నొప్పినది, విష్ణుని రసముతో కూడినది, అది మాకు సిరులిడుగాక !

182) నీ నడుము "ముక్తిపద"మంటారు. కాని నీ పతి మనస్సు నది నిరంతరము బంధించును గదమ్మా!

183) నీ ఒడ్డాణము మంచి రత్న సమూహము కలది. మంచి కాంతితో కోరికలనెల్ల నెరవేర్చునది, అది మాకు సిరులిడుగాక!

184) నీ పతి రతి సమయమున నీ యొడ్డాణమును తిలకించి పులకించును. దానికి నీవు రెండింతలానందము నందుదువు అట్టి నీవు మాకు సర్వభాగ్యము లిడుముతల్లీ !

185) అమ్మా! శ్రీలక్ష్మీ! నీ నడుము ఆకాశముకన్న మిన్నయైనది, నారాయణునకు ఆనందనిలయము గదమ్మా!

186) అణువైనా నీ నడుము స్తనగిరులను ధరించినది. ఔను ప్రపంచమునకెల్ల అణువేకదమ్మా ఆధారము.

187) అమ్మా! నీ నడుము మన్మథునికి వృద్ధి గూర్చునది.

188) శూన్యము (హరి పదము ఆకాశము) కనుక దానికి ఒక కన్నిచ్చావు (కన్ను-వస్త్రము-నేత్రము) పతివ్రతవగుట శ్రీలక్ష్మి నీకే తగును.

189) కన్నులు దూర వస్తువులను చూడనేరనట్లు, కన్నులకు అంజనము వేసిన కానరావు, అలాగే నడుమును నీ పతి రతియందు తప్ప వేరొకవ్వడు గాంచ నేరడమ్మా!

190) నీ నడుము చాలా అల్పమనిపించును. హరికి అత్యంత ప్రీతిపాత్రమైనదయ్యెను. సకల కల్యాణము విడిన వడ్డాణము వలన బంధింపబడగద తల్లీ!

191) చక్కని వడ్డాణముచేత అలంకరింపబడి, చక్కని తొడల సంబంధమంది,మంచి వస్త్రము వలన అలంకరింపబడి హరికి నీ నడుము ప్రేమపాశమయ్యెను గదమ్మా!

192) శ్రేష్ఠమైనది, సనాతనమైనది, నీ నడుము. అందుకే శ్రీహరి రతి సమయమున దానిని గని పరవశించును.

193) నీ నడుము వడ్డాణమును పొంది చెవుల కింపగు చక్కని ధ్వనులచే ఆనందమిచ్చును గదమ్మా!

194) మన్మథుని పుట్టుకకు మూలమైనదగుట నీ నడుము చూచుటకు కానరాదు, స్తన గిరులకు ఆధారమగుట ఊహకే అందును తల్లీ!

195) తేనెవంటి నీ పలుకు అందమే కాదు పంచమస్వరమే (కోకిలగానమే) గద తల్లీ! మధుర మంగళ శబ్దములు పలికిన నీ వక్షాణము వలన నిజముగా పంచమభూతమే యగును, (ఆకాశము-అనగా లేనిదే)

196) శ్రేష్ఠమైన నీ కటి ప్రదేశము చాలా పెద్దది. అందువలన నీ పతికి రతిసమయమున ఎక్కువ ఆనందమును కూర్చును.

197) మన్మథ సింహాసనమో, భూషణములు గల సింధునది ఇసుకతిన్నెలో, యౌవన మదగజ తలయో అనిపించును నీ కటి ప్రదేశమమ్మా!

198) నీ కటి ఏనుగు తల కాబట్టే హరి కామాంకుశముతో పొడుచును, అదియే ఆతని కానందము.

199) నీ తొడల సంపదలను ఏనుగు తొండముగా కాంక్షించెను. అరటిబోద కోరగా ఏనుగు దానిని పీకివేసెను.

200) శ్రీహరి నీ కటిప్రదేశముగని అనేక వస్త్రములు దానికి బహూకరించెను. రంభను (అరటిబోదెను) నిరసించుట వలన స్వర్గమును గూడా నివ్వగలదు తల్లీ!

201) ఏనుగు తొండము,మణికట్టు నీ యూరువులకు సమానములని అంటారు. అవి హెచ్చుతగ్గు వర్ణములు గలిగి వాటిలో అవే సరిపోవు , తొడలకెట్లు సరిపోలునమ్మా?

202) ఏనుగు తుండము, మణికట్టు రెంటికన్న నీ తొడలు దీర్ఘాకారములుంట వాటికన్న మిన్న లే కదమ్మా?

203) నీ తొడలు సంపద నీయుచుని ఏనుగు తుమ్మెదలకు దానము చేయును. అయినా లాభము లేకపోయెను.

204) ఏనుగు తుండము అసారము గలది, బయట చాలా కఠినము. నల్లగా ఉండును. నీ తొడలకు సరిపోదు. అటువంటప్పుడు కరభమెలా సరిపోతుందమ్మా.

205) కవులు నీ జంఘాయుగమునకు సాగరమును పోలుస్తారు. అది కూడదమ్మా!

206) కాహళ శతకములు కలిసికాని, వేయి సముద్రములు కలిసినైనా నీ జఘనములకు సాటిరావు తల్లీ!

207) నీ జఘనమున కాసపడి శ్రీహరి సర్వమూ విడిచి నిరంతరము వక్షమున నిన్నుంచుకొనుట గదమ్మా?

208) నీ జంఘాద్వయము మన్మథుని నిషంగముల జయుట గదమ్మా?

209) బహుసుందరము, మునుల భావముల నున్నది. సురల మనోమందిరాల్లో నున్నది. అటువంటి నీ పాదపద్మములను నేను గొల్చెదనమ్మా!

210) ఎవని పదములు వానికే యిచ్చును గతి (ఎవని పాదాలు వారినే నడిపించును), ఒకని పదాలు మరొకనికి గతి యివ్వగలవా? నీ పదాలు మాత్రం మాకు నిత్యం గజేంద్ర గతి యిచ్చునుగదమ్మా?

211) లేత చివురులకంటె మృదువులగు నీ పదములును నిత్యమూ నేను కొలిచి నా దారిద్ర్యము బాపుకొనెదనమ్మా!

212) బాలసూర్యునివంటి కాంతి గలిగి నీ పదములు త్రిలోకారాధ్యములైనవి. అవి మాకు సర్వభాగ్యములిడుగాక!

213) ఏ వస్తుగుణమూ వస్తువుకు రావలె, కానీ నీ పదములు గొలిచిన మునులకు రాగము (మోహము) లేక, విరాగము (మోక్షము) వచ్చెను గదమ్మా?

214) బాలసూర్యునికి వేయి పాదాలున్నాయి (పాదము = కిరణము), నీ పాదకాంతికి ఓడిపోయెను, సద్వసుహరుడు, (వసువు = బంగారము, కిరణము) కువలయా సౌఖ్యకరునికి జయమెటు వచ్చును (కువలయము=కలువ, భూమి)

215) అమ్మా! నీ పాదము కందునని నీ పతి ముందుగా ర్యాత్రిని త్రొక్కె తరువాత వివాహమున నీ పదము త్రొక్కెను కదమ్మా?

216) శుభము లొనగూర్చుటలో నీ మోము, నీ పాదము పద్మము కాంతికి సరిపోవును.

217) నీ పాదాగ్రశోభ జూచి ఎవరు సహింపలేరో వాని ముఖ మును చూడకూడదమ్మా?

218) కాంతి మాత్రమే కాదు నీ పాదాలు కావలసిన కోర్కె నీయగలవు. ముల్లోకాలకూ అందుచేతనే పూజనీయములైనవి తల్లీ!

219) పదము వక్షముపై హరి ఉంచుకొనెను గదమ్మా! బ్రహ్మ, శంకర, మహేంద్రాదులకు దిక్కగు నీ పదము మాకు కూడా దిక్కగు గాక!

220) ఉదారమైన ఉపకృతిచేసిన నీ పాదములు, మా పాపము లూడ్చుగాక!

221) సర్వపాపాలను పోగొట్టగలిగిన నీ పాదారవిందములే నాకు దిక్కని కొల్చెదనమ్మా!

222) నీ పాదముల నంటి మెలగిన రాజహంసయుగము, మనో హార కూజితములతో శ్రీహరి మానసమున స్వేచ్ఛగా యెప్పుడూ సంచరించును గదమ్మా!

223) పరమ పావనమైన నీ పాదయుగము నా హృదయ పద్మ మున నెప్పుడు భావింతును నాకు సకల సంపదల నొసంగుమా శ్రీ లక్ష్మీదేవీ!

224) సకల సుర, మహేంద్రాది దివిజుల తలలయందు పారిజాత పుష్పములచే పూజలందిన నీ పరమ పావన పాదములు నా శిరముపై నుంచుము తల్లీ!

225) పరమశివుడు నిరంతరమూ నీ పాదముల తలదాల్చియే గదా శాంతుడయ్యెను గదమ్మా!

226) ఘోర సంసార సాగర నౌకలు నీ పదములందురు, అట్టి నీ పదములు నా సకల దారిద్ర్యమును బాపుగాక :

227) చుక్కలు నిరంతరమూ ప్రకాశింపనెంచి నీ గోళ్ళయి నవి, అట్టి నీ పాదగోళ్ళు నా హృదయమున ప్రకాశించుగాక !

228) సర్వామరులకు పూజనీయమగు నీ పాదారవిందములే నాకు దిక్కయి సర్వభాగ్యము లొసగు గాక !

229) కోటి బాలసూర్య తేజము నందిన నీ పాదయుగమునే నేనెప్పుడూ గొలిచెదనమ్మా !

230) బ్రహ్మ, శివ, మహేంద్రాది సురలకు పూజనీయమగు నీ పాదములు నా తలపై నిత్యము నిలుపు తల్లీ!

231) నీ పాదాశ్రితులకు సర్వసౌభాగ్యములం గలుగును గదమ్మా !

232) ని పదపూజ చేయు భాగ్యము నిత్యమూ నాకు కలిగించు తల్లీ !

233) శ్రీహరియే నీ పవిత్ర పదములను వక్షమున నుంచుకొనెను. నేను నా మస్తకమున నిత్యము నిలిపి పూజింతును.

234) నీ పాదారవిందాలు ఎప్పుడూ పూజచేసిన వానికి సర్వదారిద్ర్యములూ అడగును గదమ్మా ?

235) నీ పాదాల ఎరుపును నిత్యమూ నా హృదయమున ధ్యానించెదను.

236) పాల సముద్రమున పుట్టి శ్రీలక్ష్మిదేవీ ! నీవే నాకు దిక్కయి నా సర్వ దారిద్ర్యములనూ బాపుమమ్మా !

సర్వం హనుమదర్పణమస్తు

# 9. శృంగార స్తబకము

1) శేషశైలేశవసతి ! విశ్వేశ్వరుసతి ! సకల శృంగారరూప. అమేయ మహామహిమకల శ్రీలక్ష్మి నాకు ప్రత్యక్షమగుగాక !

2) అమ్మా! చిరకాలమునుండే నీ పతిని మన్మధచేష్టల వలన మరులు పుట్టించి, నూతన కళలో సేవించి కరగించినదానవు గదమ్మా!

3) నీ చూపుల తీవులలో వేంకటపతి మనస్సు లగ్నమైనా, నీ కౌంటిల్యమును మాత్రము ఆతని కంట లేదమ్మా !

4) మన్మధ బాణ కాంతి విసరాలు నీ వీక్షణలు గద తల్లీ ! పద్మనివాసినీ! నీవు వేంకటపతి మది కరగించుదానా! నీకు నమస్కృలు.

5) పాల సాగర కన్యా! వేదాలవలన దేవేంద్రాది దేవతాగణము లచే వేడబడు హరి, నీ చిన్నిచూపు మాత్రములో కరగిపోవును తల్లీ !

6) హరి మునుపు స్తంభమున పుట్టువందుట వలన నీకు స్తంభము కలుగునట్లు శ్రీహరి రతిలో మన్మధకళలు కూర్చును కదమ్మా !

7) మెల్లమెల్లగా హరి వక్షమున నుండి తన నేత్రములను బలిమిని హరించగా, హరి రతిలో నీ వస్త్రమునే లాగుగదమ్మా !

8) అమ్మా! రతిలో హరి చేల మాసింపగా నీవు వస్త్రమునిచ్చిన నీ దానగుణమునకు నీ పతి మెచ్చును గదమ్మా !

9) తొలి రతిలో నీ పతి శయ్యకు బలముతో లాగగా, నీవు చేతులతో విదళింపగా నీ హస్త కంకణాల శబ్దములు ఘలుఘల్లనగా తలుపావల విన్న నీ చెలులు ఆనందము పట్టలేనివారైరి గదా !

10) రతి సమయమున నీ జడ నీ పతి పట్టుకొనగా, మన్మధుడు మాతృదేవివి నీ ముఖం చూడలేక, కోపముతో నీ జడలలో పూల బాణములు వేసెను గదమ్మా!

11) నీ పయోధరములు (స్తనములు) హరి కరస్పర్శచే ః మంగా పాలనే వర్షించును తల్లీ!

12) నీ పతి నిన్ను బిగుత్రగా గౌరవింపగా స్తనములుః జాకెట్టును పిగిల్చి బయటపడి నీ పతికెంతో ఆనందాన్ని కలుగజేయు గదమ్మా!

13) అతి సన్నముగా ఉన్న నీ నడుముకు బరువనిగదా యీర్ష్యతో నీ కుచద్వయము ని పతి మర్దించుచు.

14) హరి హస్త, గోరుల నాటులూ, మర్దనలు పడినడి నీ స్తనములు ఎంతో క్షమాగుణము కలిగియున్నవి.

15) చంద్రునికి భయపడిన చక్రవాక యుగ్మము నీ కుచాపములయ్యెను. ఐనా నీ పతి గోళ్ళరూపుతో చంద్రుడు నీ సనవలకు గంటులు పెట్టును. దురాత్మర్గులు దురూహాలు మానరుకదా!

16) హరి తన చేతుల్లో ఉన్న శంఖ, చక్రముల విడిచి రతిలో నీ స్తనములు రెండూ, రెండు చేతులతో పట్టుకొనును మరల నీ కంమును పట్టును గదమ్మా!

17) రతిలో నీ హస్తము నీవద్దు పెట్టిన తన కార్యము మాత్రమ ఆగకుండా చేసికొనును గదమ్మా!

18) పంచాయుధములు విడిచి, నీ శరీరమున కరముతో స్పృశిస్తూ హరి పంచాయుధు (మన్మథ) యుద్ధమున విజయమగాంచును.

19) మన్మథ యుద్ధమున, నీకోడిపోయి, తన ఆయుధాలన్నీ విడిచి, తన బుద్ధిచపలత మాత్రము విడువడమ్మా నీ పతి.

20) శ్రీహరియొక్క బిగికౌగిలింతల, స్తనమర్దనములలో ! మెడలోగల తారహారాలు నలిగి బాగా పొడియగును గదమ్మా!

21) శ్రీహరి నీ రతిలో ఎన్నో మాయమాట్లాడినా నీవు మాత్రము చిరునవ్వు చిందించెదవు గదమ్మా!

22) మంచి రతిలో నీపతి నీ స్తనమర్దన చేయువేళ నీ గళము నుండి మణితము వెలువడును తల్లీ!

23) నీవూ నీ పతి రతి సమయమున మేఘమూ, మెరుపు వలె నుందురు

24) మీ మన్మథ సంగమ వేళ (రతివేళ) పతికన్న నీకే ఎక్కువ ఆనందము గదమ్మా!

25) ఉద్యానవనమున మీరిరువురూ కలియగా, ఆ వన సుమ సౌరభమంతా నీ పతియే అనుభవించును.

26) మీరిరువురూ మన్మథ ద్వంద్వయుద్ధమున ఉన్న సమయమున నీకు కలుగు ఆనందము నా దారిద్ర్యమును బాపుగాక!

27) నీకేవిధమైన బాధా కలుగగూడదని నీ పతి రతిలో అనుకున్నా, ఆతని కౌగిలింతల వలన నీ శరీరమున గగుర్పాటు కలుగును కదమ్మా!

28) నీవు నీ పతి రతి యజ్ఞమున ఆతనికి సంతోషమే కూర్చుదువు, చెమటరూప అవభృథ స్నానమాడింతువు కూడా అమ్మా!

29) రతి అంతమందు నీవు నీ పతి వక్షమున శ్రమ పోవగా నిదురింప, చెమటచే జారిన కస్తూరి బొట్టంటుట వలన అదియే ఆతనికి శ్రీవత్సమయ్యెను గదమ్మా!

30) మీరిరువురూ పరస్పర రతి యుద్ధమున నీవా, నేనా అనునప్పుడు నీ యానందమెంతని చెప్పగలము తల్లీ!

31) మీరిరువురూ పైకి కనబడకుండా జలక్రీడలాడు సమయమున హాఠి నీ స్తనములను గిల్ల మత్స్యమటు చేసెనని భయపడి నీ నాథుని కౌగిలింతువు కదమ్మా!

32) మీ జలక్రీడలో నీ జుట్టు నాచు, నీ నేత్రములు మత్స్యములూ, నీ పాదములు కూర్మములు లాగుండుట నిన్ను వదలి నీ పతి వాటిని పట్టుకొన నీవు నవ్వుదువు గద తల్లీ!

33) చిలుకలూ, గోరువంకలతో, ఫల పుష్ప సుందరముగా, శుభముగా, ప్రకృతి మనోహరముగా శేషగిరిని నీ నాథుడేర్పాటు చేసి అందు నీతో క్రీడించును కదమ్మా!

34) మన్మథ బాణ శబ్దాలూ, వాటినను కరించు తుమ్మెదల ఝుంకారాలూ గల వనాల్లో మీరిరువురి సంచారము సృష్టికే ఆనందము తల్లీ!

35) చందనవనములో హరిని నిగూఢగా, మేఘమూ, మెరుపని భ్రమించిన నెమిళ్ళు పురులువిప్పి ఆడగా వాటినిచూసిన సర్పములు పరుగులు తీసినవి తల్లీ!

36) సూర్యకిరణాలు కూడా క్రిందబడని గొప్ప వనమున చీకటిప్పగా, రాత్రి పడెనని నీ పతి నిను గలియును గదమ్మా!

37) రతికేళిలో నీవు పెడమొగము బెట్టగా, మన్మథునికి పూలబాణమిచ్చి కొట్టమనగా, అతడు నిన్ను గొట్టజంకెను గదా!

38) నీ జడను గల పూలగంధమును త్రావ తుమ్మెదలు ఝుంఝుమ్మని రొదజేయగా నీవు భయపడి నీ భర్తను కౌగలించితివి కదమ్మా!

39) వేంకటగిరిని తిరిగి తిరిగి, వనభూములకు అరిగి అరిగి, మంచి పూలెల్ల విర్చి విర్చి, నీ పతి నీకు అభిషేకము చేయును.

40) ఎప్పుడూ పుష్పవతు (బాగా పుష్పించిన) లైన తీగలను తెచ్చి నిను బంధింపగా శ్రీహరి, అయ్యో! పుష్పవతులను ముట్టుకొంటిరా! అని నవ్వ నీవు నన్ను బ్రోవుమమ్మా!

41) నీవు రతిలో బాగా చెమట పట్టగా, ఆ సమయమున నీ పతి నీ నుదుట కస్తూరి నుంచగా, అది దిగజారగా, అద్దమున అది గని నీ పతిని నీవపహసింపవా?

42) వేంకటగిరిని చీకటిలో నీ పతి దాగుండగా, నీవు వెళ్ళి మెరపువలె అతనిని పట్టుకొన యిరువురు నవ్వుకొందురు కదమ్మా!

43) అనేకవిధముల నీ పతి నిన్ను హాస్యమాడి బ్రతిమాలి రతిలో జేర్చగా, ముసిముసి నవ్వులు పువ్వులు గల నీ ఆనందము మాకు ఆనందమిచుగాక తల్లీ!

44) నీ వెనుదిరిగి ఉండగా నీ పతి వెనుకగావచ్చి హస్తము లతో నీ నేత్రములు మూయ, అవి చేతులను మించి కానగా వారి సిగ్గొందెగదా!

45) వేళ్ళకుగూడా చపలత నేర్పిన నీ వాలుచూపులో నీ పతి లేడియై చిక్కునుగద తల్లీ!

46) ప్రసన్నము, మదనసంపదలు గల నీ చిరునవ్వు వెన్నెల వెలయగా నీ పతి మనస్సెంత కఠినమైనా చంద్రకాంతము వలెనే కర గును తల్లీ!

47) మహాపర్వతముగా నున్న నీ స్తనములవంటి, తాను గోవర్ధనమెత్తిన కథ గుర్తుకురాగ, అప్పటి సంగతులకు అప్పుడప్పుడు నవ్వుకొనును గదమ్మా?

48) తల్లీ తమాలము, మెరపుమేఘము, చంద్రరేఖ ఆకస ముగా నీవూ నీ పతీ కలసిన గానవచ్చెదరు గదా!

49) అమ్మా! ముల్లోకాలను సృష్టించిన మీ యిరువురి శృంగారములు పొగడగలనమ్మా!

సర్వం హనుమదర్పణమస్తు

# 10. ఐశ్వర్య స్తబకము

1) భూమితో సమానము, సమస్తైశ్వర్యగా బ్రహ్మవేత్త లెవరిని అందురో! ఆ జగజ్జననిని, నే విశ్వాసముతో నా సమస్త దారిద్ర్యములు తొలగుటకు ప్రార్థన గావింతును.

2) ప్రపంచమున మీరిరువురూ సమానమగు పూజనీయులే యిది కొందరకు తెలియదు తల్లీ !

3) అందరిలో శ్రేష్ఠులు మీరిద్దరే ! అయినా ! హా శ్రేష్ఠత నీవే యిస్తావు గదమ్మా !

4) గుణములందు మీ యిరువురూ ! సమానులే ! ఐనా పతికి కొంచెము ఎక్కువ గుణములను నీవు చేర్చెదవు.

5) సంసారములో సతమతమగు వారి రక్షకై దీక్షితుడై హ రక్షాయజ్ఞము చేయును నిన్ను ముందుంచుకొనియే గదమ్మా !

6) వ్యాస మహర్షి వేదములో ప్రపంచానికంతకూ విష్ణ పత్నిగా శాసనము చేసిన దానివని చాటెను నిన్నే! విష్ణుపురాణము స్వయం శాసనకీర్తివనెను, పరాశర మహర్షి గదమ్మా!

7) పతిని మించి గుణములున్నా, భార్య భర్తకు అపఖ్యా యీయరాదని పరాశర ముని చెప్పెను గదమ్మా!

8) వాక్కుల కతీతమగు మహాప్రభావము జేర్చి, భక్తు కనులు దెరపించి ముక్తినిడి, వేద వన పారిజాతముగా నొప్పి "శ్రీసూక్తం" మాకు శుభము లిడుగాక !

9) సతిని విడిచి పతికి యాగకర్తృత్వముండునా?కాదు,అందు మీ యిర్వురూ పరస్పరమన్యోన సంపదలందిరి.

10) "అతనిగూడి జగాలు ఆమె సృష్టించింది, ఐనా పే మాత్రం ఆతనికి వచ్చింది, అతడూ, ఆమే ఒక్కటే" అను రామా యణం సర్వసమ్మతమౌను కదా !

11) నీకూ, నీ పతికీ యేమాత్రం భేదములేదని వేదాలూ శ్రుతులూ, స్మృతులూ వాకొన్నా అజ్ఞులు తెలియలేరు.

12) నీ పతి సర్వాత్మగా ఉండును. నీలో సర్వుల్లో జ్ఞా రూపుతో నుందువు గదమ్మా!

13) వేదవేదాంతలే నీ వైభవాన్ని ఎరుగలేవు, మరి ఎవ రెరుగగలరో! వారికి నీ దివ్యవైభవమిడుదువు.

14) ఒకరు నీ ఘనతయిడ, వేరొకరు నీ పతికి యిడెదరు యిరువురలో పెద్ద మొదటివారే! పితృ మాతృ పూజలో మాతృ పూజయే ధర్మమైనది గదా!

15) "భర్త, భార్య" అను పదములలో తక్కువ భార్యకగుట వలన, నీకు పలికినారు శ్రీయుత రామానుజాచార్యులంతేకదా !

16) మీరిద్దరూ నాకూ పూజనీయులే ! అయినా ముందు తల్లి కనుక నీ కరుణ నాపై జూపుమమ్మా!

17) శ్రీరామునికి సీతగా, కృష్ణునికి రుక్మిణిగా, వామనునకు లేడిచర్మముగా, శ్రీహరిని అన్నిఅవతారాల్లో వెంటనంటే ఉన్నావు కదమ్మా!

18) చెడుగువీడి మంచి తీసుకొని అమ్మా ! గాఢనమ్మకంతో నీతోనున్న నీ పతిపై భారముంతును. నన్ను రక్షింప.

19) నిన్నెందరు ఎన్నివిధాల ప్రార్థించినా, గొప్పదనమంతా శ్రీహరిపై నే ఉంచి రక్షణ కలిగించెదవు.

20) కనుసన్నల మాత్రమున త్రిభువనములను రక్షించుఈశ్వరీ! అణుమాత్రము నీ కడకంటి చూపు మహేంద్రాది పదములతో శుభ ములు మాకిచ్చును.

సర్వం హనుమదర్పణమస్తు

# 11. క్షాంతి స్తబకము

1) ఎన్ని అపరాధాలు నేను చేసినా, నన్ను చల్లగా చూ మా కన్నతల్లి! శ్రీ మహాదేవి! క్షమకు నీవు పుట్టిల్లువు గదమ్మా!

2) మేము వేలకొలది తప్పులు చేయకుండా ఉన్న నీకు క్ష గుణమక్కరలేదు గదమ్మా?

3) ఘోరాతిఘోర పాపాలు చేసిన నాకు ప్రాయశ్చిత్త లేదు. అయినా, నీ క్షమాగుణాన్నే ఆశ్రయించాను.

4) క్షమయే నీ మూర్తి, లేకపోయిన కాకాసురుడు నా బ్రతికి బయటపడునా ?

5) నా ఆత్మ నీకు అర్పణము. నన్ను రక్షింపుమమ్మా! మ తైన నీ వుండ నాకు భయమేల?

6) తప్పుడు పనులు మానలేను, మంచి నేనెరుగనే ఎరుగ అటువంటి నన్ను నీవు రక్షింపకున్న నాకు గతిలేదు. నీ కడగం చూపే నా రక్ష.

7) క్షమతల్లి, అందువలన నా తప్పులు మన్నించి నా సమ దరిద్రములనూ పారద్రోలుము.

8) హింసాత్ముల మమ్ము గాచి, మాపై నీ క్షమాగుణవ చరపి మా పాపాలు ధ్వంసం చేయుమమ్మా?

9) మా పాపాలకు తగిన శిక్ష చేయుటకు నీ పతి మహ కోపంతో నుండగా, నీవు నీ క్షమాగుణంచేత ఆతని కోపము నివారిం చేసి మమ్ము కాపాడుమమ్మా!

10) నిన్ను బాధలు పెట్టిన రాక్షస కాంతలనందరను భక్షిస్తానన్న హనుమ కోరిక తీర్చలేదు గదా!

11) ఒకప్పటి మహేంద్ర, కుబేర, శంకర మొదలగు సంపద లన్నియు అంతమగునని తెలిసియు అనేక పాపాలు చేసిన నన్ను కాపాడుమమ్మా !

12) నా పాపాలకు ప్రాయశ్చిత్తమే లేదు, నీ పతి నన్ను శిక్షింపగా నీవు నీ క్షమాగుణమున రక్షించు తల్లీ!

13) నిరంతరమూ మేము చేయు పాపాలకు మమ్ము హరి కోపింపగా, నీవాతనిని నీ క్షమాగుణముననే శాంతింపచేసెదవు.

14) ఎప్పుడూ త్రికరణముల తప్పులుచేయు మాకు నీ నాథుడు కోపముతో శిక్షింపనుండగా "అయ్యో! వారు శరణన్నారు అది చాలునుగదా!" అని ఆతని శాంతింపచేయుదువమ్మా!

15) ఎప్పటికప్పుడే అనేక తప్పులు చేయు నేను శ్రీహరి నేల ప్రార్థిస్తాను? నీ క్షమయే నాకు దిక్కు తల్లీ !

16) నా దురాగతాలకు లెక్కయే లేదు, నీవు క్షమాగుణము చేత రక్షింపకున్న నాకేదిదారి? నీ పతి కోపము బాయజేయు మమ్మా !

17) నా తప్పులు రాసులైనవి. నీకు సాష్టాంగ నమస్కారం, నీ పతివలన నాకు రక్ష కల్పింపుము.

18) శాంతిని ధరించినదానవు, శ్రీకృష్ణునిచేత లాలింపబడిన దానవు, అందమైన ఒడ్డాణము కాంతిగలదానవు, ప్రకాశించు అందెలు గలదానవు గావున క్షమాధరవే నీవు తల్లీ !

19) మహా రౌద్రాకారుడగు నరసింహస్వామిని త్రుటిలో శాంతింపజేసిన దానవమ్మా!

20) నేను అంతములేని పాపాలొనరించాను. నీ భర్త పేరు పలికాను. నన్ను నీ క్షమాగుణము రక్షించుగాక.

21) కాలూ, చేతులుగల శరణావు, తొంటివి, మోక్షమి
విన్యవు, నిన్ను హాతో గొలిచిన మహేంద్రునోడించిన మహావిభ
విచ్చివవు.

22) శరణన్న మాత్రాన నా పాపాలు రూపుమాపావు,మర
నే జేసిన దోషాలు మాపుటకు శరణనగా సిగ్గుపడుచున్నానమ్మా !

23) ఒక్కమారు శరణన్న వారి సౌఖ్యములన్నీ చూతువు,ఎన్ని
తప్పులు చేసినా రక్షించు నిన్నువిడిచి వేరెవరినీ నేను శరణ
వేడనమ్మా !

24) నీవు క్షమింతువని నేనెప్పుడూ తప్పులే చేయుచుందును
అందువలన నీ క్షమాదోషమే తల్లీ !

25) ఎన్ని ఘోరకార్యము లొనరించినా "శరణు" అనుమాత్ర
నన్ను రక్షింతువు తల్లీ !

26) నిత్యకర్మలు ఏవీ చేయలేను. నీ నామము మాత్రము
శరణని పలుకుదును.

27) నిన్ను క్షమాభిక్ష వేడుచున్నాను. నా పాపాలు చూడ
కుండా నన్ను రక్షించుమమ్మా !

28) ఉక్కుగుండు మ్రింగి, శుంఠీకషాయముతో జీర్ణము చేసి
కొన నెంచిన వానివలె, నా పాపాలు రూపుమాప నీ క్షమాగుణమును
వేడుచున్నాను.

29) వాఙ్మనోకాయముల ఎన్నో నూతన పాపకార్యాలొన
రించాను. నీవెలా నన్ను రక్షింతువో !

30) "శరణు-శరణు" అను నన్ను నీ దరికి చేర్చి నిత్యమూ
నేను చేయు పాపాలు క్షమించి, నాకు సర్వభాగ్యాలూ యీయుము
తల్లీ !

సర్వం హనుమదర్పణమస్తు

# 12. ఉత్సవ స్తబకము

1) ఎన్నో ఉత్సవాలుచేసి బ్రహ్మాదులు తల్లిని కొలుస్తారో ఆ విశ్వకల్యాణధాత్రి, మా విష్ణుపత్ని నాకు సర్వసౌభాగ్యాలిచ్చు గాక!

2) ప్రజల దేహ మనోబాధలు పోగొట్ట ఎవ్వరిని యోగీశ్వర, మహేంద్రాదులు ఉత్సవాలతో భజింతురా శ్రీలక్ష్మిని గొలిచెదను.

3) ఉత్సవ సమయాల్లో నీవూ నీ భర్త ఊరేగువేళ నిన్ను చూడాలని యింటి పనులెల్ల మాని ఒకత్తె పరుగెత్తెనమ్మా!

4) చరణ ఆభరణమణులు పాద వేగానికి భూమిపై పడగా చూడకుండా నీ ఉత్సవం చూడడాని ఒకతె పరుగున వచ్చింది.

5) ఒకతె పరుగెత్తిన వస్త్రాలు కదులునని వాటిని గట్టిగా కట్టి నీ ఉత్సవానికొకత వచ్చింది తల్లీ!

6) నీ ఉత్సవ ధ్వని, ఆమె నగల ధ్వని కలిసినవని ఆమె మెల్లగా నడుస్తూ చూచింది.

7) ఉత్సవం చూడాలని వేడుకతో తొందరగా నడువగా, మెడలో గల పూలహారం తెగిన దానిని చేత్తో పట్టుకొని వచ్చి నిన్ను చూచింది.

8) నీ ఉత్సవం ఒకమారుచూచి సద్గతిని పొందిన, నిత్యం నీ ఉత్సవం తిలకించిన నాకు నీవు సర్వభాగ్యములూ గూర్చవా?

9) మనసుకున్న వేగం కాళ్ళకుంటే ఎంత బాగుండునో అని ఒకతె అతి తొందరగా నీ ఉత్సవం చూచుటకు వచ్చింది

10) పద్మవాసిని వగు నీ ఉత్సవాన్ని భర్తతో తిలకించిన వారు దేవలోకాన, భూలోకానా, ఎంతో ఆనందం పొందుచున్నారమ్మా!

11) పాదాల పారాణియే ఆలస్యానికి కారణమని దానిని కనులకు పెట్టుకొని ఒకతె నినుచూడ పరుగున వచ్చెను.

12) వేంకటగిరిని మీరిరువురూ ఉత్సవాన వచ్చుచుండ నెంతో ఆనంద సాగరాన బడి ఒకామె వచ్చెను.

13) శేషగిరి జేరిన దేవతలు అగరు, సాంబ్రాణి పరిమళమ్ములలమి అలమి మహాసంబరాన మిమ్ము చూతురు.

14) పారిజాతాలు నీ ఉత్సవ వేళలో రథమున కలంకరింపబడి నిన్ను సేవించునమ్మా !

15) ఆభరణాలకే ఆభరణమువగు నిన్ను జూచి అనిమిషులు (దేవతలు), అనిమిషులై నీ ఉత్సవాన్ని తిలకించారు.

16) శరీరమంతా కనులు చేసికొనిన జనులు నీ ఉత్సవాన్ని చూచి యిండ్లకు నేగరమ్మా!

17) స్తనభారంతో ఒకతె తొందరగా నీ ఉత్సవం చూడలేక పోయానని నిన్ను మనసున వేడ, ఆమెయే అందరికన్న ముందు నిన్ను జూచెను.

18) నీ ఉత్సవాన్ని చూచి పులకించిన శంకరుడు, తాండవమాడి శిరమునగల గంగమ్మ తుంపరలతో అచటగలవారినెల్ల చల్లగా చేసెను.

19) పరమశివుడు నీకూ నీ పతికీ సాష్టాంగ నమస్కారము చేయగా గంగమ్మ మీకు పాద్యమిడినదమ్మా !

20) ఒకరులొకరెరుగక సురలూ, నరులూ కలిసి నీ ఉత్సవాన్ని తిలకింప నరులెవరో సురలెవరో తెలియబడరమ్మా !

21) నిన్నుత్సవమున గొలిచిన అమరులు వేంకటాద్రిని విడువలేక అందే ఉన్నారు.

22) నరులూ, సురలూ, రాక్షసులూ, అందరూ నిన్నుత్సవాన తిలకించి పులకించారు తల్లీ !

23) అప్సరసలతో మునులు కూడా నీ ఉత్సవాన [illegible] మచ్చంముతో నృత్యం చేశారు,

24) మహర్షులు వేదమంత్రాలతో నిన్ను ఉత్సవాన [illegible] చారు గదమ్మా !

25) వేయి కనులున్నాయి, వేయి నాలుకలున్న ఎంత బాగుండునని దేవేంద్రుడు నీ ఉత్సవాన్ని తిలకించి బాధపడెను.

26) శరీరాలను మరచి ఉత్సవమున నినుగని ప్రజలెల్లా నుతించినారు.

27) బ్రహ్మ నాలుగు ముఖముల నుండి నాలుగు వేదములు వల్లించగా నీ ఉత్సవానికి వచ్చిన ప్రజలు చెవులలో తుప్పు పోయెనని హరిహాదులానందించారు.

28) గరుత్మంతుడు, తన రెక్కలవలన గలిగినగాలి, వేదనాద మున గలిపి ఉత్సవానికి వచ్చిన వారికి వింజామరలు వేసెను.

29) నీ ఉత్సవానికి వచ్చిన వారు శ్రుతిపక్వముగా నటులతో కలసి ఒడలెరుగనట్లు నటించి, బడలికలు లేక నిన్ను నుతించారు.

30) స్త్రీలు నీవా నేనా అని నీకు తొలిపూజ చేయ తొం[illegible] పడి ఎంతో కాలం వేంకటగిరిని విహరింతును తల్లీ!

31) చీకట్లు సూర్యుని ఎలాగ చూడలేవో ! అలా[illegible] ఉత్సవంలో నిన్ను జూచిన వారిని పాపములు పట్టలేవు తల్లీ !

32) సురల, నరుల, రక్కసుల జన సమ్మర్దమున వారి పా[illegible] ధూళి ఆకసాన్ని కప్పగా సూర్యునికాంతి ప్రజలపై పడక శాంతించె గదమ్మా !

33) అమ్మా ! నీ ముఖం చంద్రుని గాంచి, నర, సుర కర పద్మాలు ముకులించినవి, ఆహా చిత్రము.

34) జనుల నేత్ర చకోరములు, కర పద్మాలూ కలిసి ఉత్సవాన గల నీ పతి నేత్రాలు సూర్య చంద్రులను మొగిడ్చెనని.

35) ఉత్సవములో నిన్ను గొల్వగా వచ్చిన పరాశరా మునులు తమ యోగములను విడిచి జనములో గలసి నిను నుతించిరి.

36) దేవమునులు నీ దివ్యోత్సవములో కామధేనువు పాలు పిండి తెచ్చి వేదమంత్రాలతో నిన్నభిషేకము గావించారు.

37) బ్రహ్మ, శివ, మహేంద్రాదులు నీకభిషేక మొనరించు సమయమున సుస్వరము వేదము గావించిన గురులనూ, శిష్యులను కూడా మెచ్చెనమ్మా !

38) వేంకటగిరిని నీ ఉత్సవమున నిన్నభిషేకము చేసిన ముల్లో కాలకూ తాపశాంతి కలుగునని బుధులూ విబుధులూ, పల్కుదురు

39) స్తోత్రాలతో నిన్ను పూజిస్తారు. దేవతలు మంత్ర పుష్పాలతో ధ్యానిస్తారు గదమ్మా !

40) దేవతలు నీకు నమస్కరింపగా వారి కిరీట నీలమణులేవో నీ పాదాల దగ్గర తిరుగు తుమ్మెదలేవో, తెలియగా ఝుంకారమే కారణమమ్మా !

41) సుమనోయోగం ఎంతటి మహాఫలమిస్తుందో ! నీ పాద పద్మములను పూజించిన పూవులను బ్రహ్మాది దేవతలు శిరమున నుంతురు గదమ్మా !

42) అమ్మా ! సురలు నీ పాదాలను పూవులతో నర్చింపగ వాటిని నరులు శిరముల ధరింప ఎంత గొప్పవారగుదురో తల్లీ!

43) మహాపావన ఫలితాన్ని పొందగా నీ ఉత్సవము భూదేవతలూ (బ్రాహ్మణులూ) దేవతలూ నీకు నైవేద్యమిడుదురు గదా !

44) తల్లి ! నీవారగించిన తరువాత నీ ప్రసాదము కొరకు అసురులు, సురలు, నరులు నీ ఉత్సవ పందిరి క్రింద జేరి తనివితీరగా భుజిస్తారు.

45) జనామోద మోదమైన నీ ప్రసాదమారగించిన వారెల్లా పాపములు బాయుదు రమ్మా !

46) నీ భవనాగ్రమాల మీాద నీ ఉత్సవసమయమున నిల్చిన, శంకర, బ్రహ్మ, మహేంద్రాది సురలని చూడక జయవిజయులు కొరడాలతో అదలింతురు తల్లి !

47) నీ ఉత్సవ సమయమున జన సమ్మర్దనమున దండములతో విశ్వ త్సేనాదులు కొట్టి అదలించిన జనులు యమకింకరుల వలన దెబ్బలు తినరు.

48) నీ ఉత్సవమును గాంచిన వారికి సమస్తైశ్వర్యములిచ్చి రక్షింతువు కదమ్మా !

49) బ్రహ్మ కనులిచ్చినందుకు నీ మహోత్సవమును తిల కించిన చాలును కదమ్మా !

50) వేయి కన్నులవాడైనా నిన్ను వినుతి చేయలేడు, దేవ గురుడైనా చాలడు. నీ దివ్యోత్సవమును గని, మరి సామాన్యుడ నేనెట్లు నుతించగలను తల్లీ !

సర్వం హనుమదర్పణమస్తు

# 13. వదాన్యతా స్తబకము

1) అనితర సామాన్యమైన పాలవెల్లి పుత్రికవగు ఓ శ్రీలక్ష్మీ! నీకు నిరంతరం సేవజేసి కొలిచెదను.

2) రెండు నాలుకలు గాని, మూడు నేత్రములుగాని, నాల్గు ముఖాలుగాని, అన్ని చేతులుగాని ఉన్న సుకవులు నీ వదాన్యతను కొంచము వర్ణింపగలరేమో !

3) సాగరము పుక్కిట పట్టినవాడు, దానిని దూకినవాడు, దానియందు పండుకొనినవాడు, నీ వదాన్యతను కొనియాడగలుగునో, తగరో యెరుగను.

4) నిన్ను గొలిచినవారికి సర్వ వైభవాలనిడి, అమృతత్వ మిచ్చి, పాలించెదవు తల్లీ!

5) నీ వెనుక పాల సముద్రములో పుట్టినంత మాత్రమున, లుబ్ధుడొకడు, వేరొకడు చెట్టు, పరమొకడు, అయినా దానగుణమున ప్రకాశించిరి, నీ దానగుణము వేరుగా చెప్పవలెనా ?

6) నీ వెచ్చటనుందువో అచట వదాన్యతయూ ఉండును నిన్ను గూడి యున్నంతమాత్రాన హరిభక్తులకన్నీ సమకూర్చును.

7) ముఖము ముడుచుకొని, మహాదోషముతో నీ పతి హిరణ్యదాన మొనరించినాడు (హిరణ్యకశిపుని చంపినాడు) అది గొప్ప తల్లీ !

8) అమ్మా ! యిహపరముల్లో యాచకులవలె, పిశాచములవలె తిరుగకుండా మాకు నీ దివ్యమైన వరమీవమ్మా !

9) నిరుపమాన దాననిధివి నీవు గాక, కల్పవృక్షమేమీయ గలదమ్మా ?

10) అమ్మా ! నీకు వందన శతము లర్పించుచున్నాను. నీవు నా సమస్త దారిద్ర్యబాధలనూ పోగొట్టి సమస్త ఐశ్వర్యములనూ కూర్చుము.

11) శిబి ఫలం, చంద్రుడు కళ, మేఘం విషము ([illegible]) యిచ్చారు, మరి నీవో అడిగినదానికన్నా అధిక మొసగు తల్లివి !

12) కల్పవృక్షము, మేఘము, కర్ణుడు, బలిచక్రవర్తి, నీ[illegible] కేమాత్రమూ సాటికారు.

13) కోరినవారికి సమస్త సంపదల నిచ్చునట్టి నీ శరీరము కల్ప వృక్షము కదమ్మా !

14) నీ వెవరిపై నీ కడకంటి చూపు ప్రసరింప చేయుదువో ! వారికి కుబేరుడు కూడా సాటిరాడు.

15) నిన్ను గొల్చినవారి కప్పటికప్పుడే సమస్త [illegible] లభించును. మన్నా నిన్ను గానక ఏ కొద్ది ఐశ్వర్యవంతులున్నా వారిని ఎవరు చేరునమ్మా ?

16) కొలిచినంతనే అష్టైశ్వర్యాలనిచ్చిన నిన్ను [illegible], ఎవరు ధనవంతుల నాశ్రయింతురు ?

17) యిహపర యీప్సితము విడిన నిన్నుగాక [illegible] వాక్కులు పలుకు ధనమదాంధులేల ?

18) ఐహికాముష్మికార్థము విడి చల్లగా కాపాడిన నీ ప్రజగా గాలికి దూలిన మబ్బులలాంటి శ్రీలతో నుబ్బి తబ్బిబ్బగు వారేల ?

19) నిరుపమాన, నిరూహ్యమైన నీ పరమగుణ మహాత్మ్యాలను నిరంతరమూ వాకొను నన్ను రక్షింపుమమ్మా !

20) సమస్తమిడిన కల్పవృక్షమవగు నీవుండ యితరుల నేల యాచింపగానమ్మా !

సర్వం హనుమదర్పణమస్తు

# 14. యమక స్తబకము

1) జననీ ! హరి సహధర్మచరీ ! కామితార్థ సర్వమిడు తల్లీ! యమక కల్పములు నీ పదములే! నాకు సంపత్ప్రదములగును.

2) అమ్మా ! నిన్ను సన్నుతింపగ పూనితిని, మునుల మానసముల నిలుచు నీవు నా కోరికలను తీర్చుము,

3) నా మనస్సులో కోరిన కోరికలు తీర్పగల నీ పదములు నా కర్చిటకిమ్మా ! అమ్మా !

4) మా ఆపదలు బాపుము. మా యాపదమగు పుట్టువు లేకుండా చేయుము.

5) మహేంద్రుడు మనస్సులో దలచు పదములు, మౌనిమానసముల నివసించు పదములు, నీ పదములను గొలుతునమ్మా!

6) శంకరుడు నుతించిన నిన్ను నిరంతరమూ కొలిచెదను. నాకు దయనిమ్మా తల్లీ !

7) ఘనాఘన రూపుడగు హరిపత్ని పాదములే నాకు దిక్కు.

8) పద్మవాసిని, మల్లికా, పద్మ సుమహారా ! నా మనస్సున నిలిచి నన్ను రక్షింపుము తల్లీ !

9) సమస్త మంగళముల నొసగుదానివి, మా మనస్సు లలర సర్వభాగ్యము విడుమమ్మా !

10) ఆ యముడు నన్ను బాధింపకుండ నేవేలవలె ! అన్యులేల నాకమ్మా !

11) పద్మముఖీ ! నీకు సమానమెవ్వరు ? అమ్మా! నిన్నే నిరంతరమూ గొలిచెద,

12) సూర్యుని కరస్పర్శతో పద్మమువలె, శ్రీహరి కరస్పర్శతో నీవానందమందుదువు గదమ్మా !

13) నీ పతినీ నిన్ను ఏ కవి పలుకు, పలుకున, అమృతమొలుకు నట్లు పలుకునో ! ఆ కవియే పరమ పదమందునమ్మా !

14) తిరుమలపై నారికేళ వనాల్లో నీ పతితో కేళీవిలాసముల దేలు నీ యానందమును వర్ణింపంతరమౌనా?

15) శ్రీపతి రామా ! (శ్రీలక్ష్మీ), భక్తుల కోర్కెలు దీర్చు దానా? నిన్ను నుతింప మా తరమౌనా ? నీ మాటలతోనే నీ పతిని వశము చేసికొందువమ్మా !

16) మనస్సులో నీ నామ సహస్రమును జపింపగా మహేంద్రుని మించు వైభవము కలుగునమ్మా !

17) పద్మమందిరా ! అమరావాసమును గూడా నవ్వగల నీ వాసము అమోఘము, యమకమగు నీ పాదాబ్జయుగము ఎవరు కొల్తురో వారే ధన్యులు.

18) ఉదయాన్నే ప్రతిదినము నీ మోము హృదయాన గను గొన్న వారికి ఉదయానికి లక్షలు సంపదలు కలుగును గదమ్మా !

19) మా పాపాంధకారము బాపగా నీ పవిత్ర పాదపద్మా రాధనా గతిని గూర్పుమమ్మా !

20) నీ కడకంటితో నన్ను చూసిన చాలును మహేంద్రుని మించిన వైభవము కలవాడనగుదును.

21) జనన మరణ నాశనము విరాగులకు భవ నాశనము (ఇంటి లోపలి భోజనమే) అగును, నీ కటాక్షం కలిగినను తల్లీ !

22) ఉక్కుగుండు వంటి నీ పతి మనస్సులో దూరి నీవు మా యందు దయగలవానిగా చేయుమమ్మా!

23) మాధవుడు (హరి) ఉమాధవుడు (శంకరుడు)కూడా నిన్ను నుతింపలేరు. నరులు, కిన్నెరులు, వానరు, లసురులు గళమెత్తిన పాడగలరా ?

24) ఆర్తులకు కరుణామూర్తివి నీవు, తిరుపతి వేంకటరమణ హృదయపు పరమ పావనివి నీవు.

25) నీకు దయగలిగిన మాకు పరమపరమపరమ సందేహము లేని మోక్షమబ్బును, నీకు దయలేకపోయినచో మాకు నరమరమర మరమరము (తిరిగి జన్మ సంసారము) కలుగునమ్మా !

26) పాహిమాం పాహి! అమ్మా! మా హృదయముల గల చీకట్లను పోగొట్టుము.

27) మందగమనా ! శని, కుజ గ్రహముల తీవ్రతల కాల్చు అగ్ని వంటిదానా! తిరుమల కొండనుండు కల్పవృక్షమా ! పండిత పామరుల నొక్కలాగు గాంచుమా తల్లీ !

28) గర్వము, మూర్ఖతలు వీడి శమము, దమముతో పుణ్యాత్ముడై మసలి నిత్యము నిను గొల్చువానికి సమస్తమూ సమకూర్తువు.

29) నరకాంతక కాంతా ! (శ్రీలక్ష్మి!) నిరంతరమూ నిన్ను పూజించినవానికి సర్వమూ సమకూర్తువు.

30) రాక్షసుల సంహరించ, వారికి గుండెబలము పుష్టిని యిచ్చుటకే అతని వక్షమున నుండి నర, సురలకు తుష్టిని యిడెదవు తల్లీ !

31) మూడు లోకాలకు సమ్మానము చేకూర్చుటకు, చల్లని దృష్టుల నిడుటకు, కామధేనువువలె మము జూచు నీకు సరిగానమమ్మా!

32) నీ దివ్యపూజ దీక్షతో గావించిన అమరులకు (దేవతలకు) సర్వమూ అమరును గదమ్మా!

33) పద్మములు, సమస్త జీవరాసులు, నీ రక్షణము వలననే ఆనందమందుచున్నారు,

34) ధీరులగువారెల్ల నీ మహోదార గుణమును నిత్యమూ గనుగొనవారికి సర్వమూ నిచ్చెదవుగదమ్మా !

35) నిన్ను నీ పతి తొడపై కూర్చుండబెట్టుకొనునట్లు ధ్యానించినవాడు మహేంద్రుని మించి మహావిభవము అందునమ్మా!

36) నీ కడకంటిచూపు ఎవరిపై బడునో వాడు ముల్లోకాధిపత్యమందును తల్లీ!

37) పాపులమగు మమ్ము నీ పతి ఏ నరకమున జేర్చునో అని నీవాతని హృదయపీఠమే వాసము చేసికొని ఉన్నావమ్మా!

38) కారాగృహము వంటి యీ తనువును, ప్రారబ్ధమడచి నిన్ను గొల్చువానిని గనరాదమ్మా!

39) దురభిమాన సమేతుడనైన నన్నుగని నీ కడకంటి చూపుతో రక్షణ కల్పింపుము తల్లి!

40) మంచి అక్షర స్వరూపిణీ! శ్రీలక్ష్మీ! యీ దీనుని వాక్కులు నీ కర్ణపుటములలో జేర్పుము.

41) మాకు దరిద్రమంటనిగతి, నీ కృపామతితో రక్షణ కల్పింపుమమ్మా

42) నీలమేఘమును మించు కేశములుగల శ్రీలక్ష్మీ! నీ పతిని మా యెడ దయాళువై మెలగునట్లు చేయుము తల్లీ!

43) తల్లీ! ధీరులగు వారు తిరుమలవాసివగు నిన్ను నుతించి సమస్త విభవము లందెదరు.

44) హృదయగుడిలో నీ పూజాయతన మొనరించుచున్న నా సమస్త దారిద్ర్యములు బాపి కాపాడుమమ్మా!

45) అమ్మా! శేషాచలవతీ! ముకుంద ప్రియా! మాకు సమస్త సంపదలూ యిడుమమ్మా!

46) తల్లీ! పార్వతీదేవి చేయు ప్రతిపనీ నీ వలన యేర్పడినదే! అందువలననే శివుడామె నంతరంగములో దాచి ఉంచెను.

47) కృపామతీ! కాకాసురుని రక్షించునట్లుగా, మాయందున్న మాయ మాయగా మమ్ము రక్షింపుమమ్మా?

48) సుజన మనోరాముడు (మంచి మనసులను రంజించువాడు) మానిజనాభిరాముడగు శ్రీరామునకు నీ వలననే జయమమ్మా!

49) మంచి తరుణవయస్సు తరుగని గతి తిరుమల ఉద్యాన వనములందు నీ పతిని క్రీడలలో ఆనందింపచేయు తల్లీ !

50) సమస్త పాపములను రూపుమాపు నీవు నన్ను ధన్యుని చేయ ననుగ్రహించుమమ్మా !

51) నీ ఉత్సవాలను చెడగొట్టిన వారిని నాశముచేయుదానా ! పరోపకార పారాయణులను రక్షించుమమాతా !

52) చక్కని రక్షకురాలా ! మా ప్రాణ రక్షణకు దయజూపి అసుర భావాలను నాశనము చేయుమమ్మా

53) నీ చూపులు లాంటివి మరిలేవు, స్త్రీలలో నీకు సరిలేరు, నీ చూపే స్వర్గమగును, అటువంటి నీ చూపు నాపై బడనమ్మా అమ్మా !

54) మేము పాపులమగుట నీ పతి శత్రుత్వముతో మాపై పడకుండా ఆతనిని మాపై అనురాగ మూనునట్లు చేయుము తల్లీ !

55) సర్వకార్యములందూ అనురాగము చూపుదువు గదా ! నేను శిరసావహించి నీ పాదములు గొలుతును రక్షించుము తల్లీ !

56) పద్మనిలయా ! నీవు దయనింపిన ప్రాణుల గృహములందు సర్వ సౌభాగ్యములూ నిండును గదా !

57) సూర్యుడూ, నక్షత్రములుండు నంతకాలమూ నీ నామ మంత్రముండును తల్లీ !

58) సర్వకాల సర్వావస్థలందు నీ నామ పారాయణ చేయు నాకు లోటే ఉండదు.

59) నీ పాదము లాశ్రయించితిని. సర్వ దారిద్ర్యమూ బాపి సర్వసంపదలూ కలుగునట్లు చేయుము.

60) మేము సేవింప వలసిన వారీ భూమిపై యెవ్వరూలేరు, మాకు నీ అభయహస్తమే చాలు నమ్మా !

61) అమ్మా ! రమారమణుల సేవకన్న నాకు కావలసిందేదీ లేదు.

సర్వం హనుమదర్పణమస్తు

# 15. నక్షత్రమాలా స్తబకము

1) అశ్వములను, గుఱ్ఱముల సంపదలనిచ్చి, ధనమును జేర్చి, సర్వ సౌఖ్యములను నిడి భక్తమందారమగు శ్రీలక్ష్మి కడగంటి చూపులు మాకానందము కూర్చుదాత !

2) పరమ ఆభరణీ భూతగ తిరుమలరాయుని బాహువుల మధ్య సుస్థిరమైయుండి భక్తుల రక్షించు రమామణినే సేవింతును.

3) గజ చర్మ దారియై భిక్షుమెత్తుకొను శివుడు నీ తమ్ముని నెత్తిపై పెట్టుకొన్నందున భక్తుల కఖిల సంపదలిచ్చువాడైనాడు.

4) వైకుంఠాన్ని అధిరోహించిన రమాదేవత మాకు సంపత్తు లిడు గాక !

5) వేడిచూపుల ధిక్కరించుచూపు, చంద్రుని జయించు మోము, మెరుపును జయించు శరీరము గలుగు నీకు సమానమెవ్వరు?

6) కరుణార్ద్రములు, జనుల సంసారకూప తరణములు, శరణము లైన నీ చల్లని చూపులు మమ్మానందపరచుగాక !

7) దుర్వాసముని శాపమున మహేంద్రుని సంపద పోవగా నినర్చించుట వలననే యింద్రుడు తన సంపదనంతా నమ్మా !

8) ఈ కలికాలమున నిన్ను గొలిచిన వానికి వేదాయుర్దా యము, అతులారోగ్య భాగ్యము హృద్య విద్యా హరిభక్తి కలుగును

9) శ్రీ వేంకటేశ్వరుని ఆశ్లేషము కోరిన తల్లీ! భక్త రక్షణ చేసిన నీవు నా దోషాలను ద్రోలి సకలైశ్వర్యము విడుము.

10) మహేంద్రుని స్వర్గము, శివుని కైలాసము, బ్రహ్మ సత్య లోకము, వైకుంఠమునా మించి నీ యనుగ్రహమున్న వారుణింతురు

11) సూర్యభావితము, మెరపు వంటిది, సమస్త దేవతాదులుచే కొలువబడి అభీష్టములీడేర్చిన నీ పాద గృహమునే కొలిచెదనమ్మా!

12) సాష్టాంగ నమస్కారము చేసిన యంతనే ప్రసన్నురాలగు నిన్నుగాక, యితరుల నెవ్వరనూ నేను సేవింపనమ్మా !

13) సాధువుల రక్షించు నీ పవిత్రమైన చూపు నాపై ప్రసరింప నా సమస్త దారిద్ర్యములన్నీ నశించి నీ మహావిభవమందుదును.

14) హరిని, హరుని, మహేశ్వరుని, వారి లాభాల కొరకు పూజిస్తారు. వారి నందరనూ కాదని నా యాత్మలో నిన్నే ధ్యానింతును తల్లీ !

15) నీ దివ్య కటాక్షం, మహర్షుల కేకాక, మామూలు వారిపై నను కూడా ప్రసరింపజేసి రక్షించెదవు మాతా !

16) పార్వతీదేవి చామరము, వాణి విసనకఱ్ఱ, శచీదేవికళాచి, అప్సరసలు కొలువ పద్మపీఠమున కొలువు తీర్చిన నిన్ను నేను ధ్యానింతును.

17) బ్రహ్మకు నిలయమగు నీ పద్మగృహమును నిరంతరమూ సేవింతును తల్లీ !

18) పెద్దవాడయి కూడా తండ్రివాక్యాన అరణ్యానికి వెళ్ళిన శ్రీరాముని వెంట వెళ్ళావు, నీవు లేకున్న రావణవధ లేదు.

19) శత్రువుల సమూల నాశనమొనరింప దేవత లేపాదాన్ని ఆశ్రయించారో నీ దివ్యపాదము ఆపదలద్రోలి, సర్వసంపదలిచ్చుగాక తల్లీ !

20) నిరంతర తపో విభూతులతో మునులేఐశ్వర్యము కందురో అవి సామాన్యుడగు నేనూ నీ కటాక్షమున అనుభవమందుదును.

21) నిన్ను వెదకించుటకు యింత సహాయము చేసిన సుగ్రీవుడు ఎవరందలేని మహావిభవము పొందలేదా తల్లీ !

22) నీ పతి చెవిలో భక్తరక్షణ జేయుమని నిరంతరమూ చెప్పెదవు. లేకున్న నావంటి అధమునకు దిక్కేది తల్లీ !

23) నేను నియమమొనరింప నేరని వాడను. నీ పాదభక్తి యోగాన్ని కూర్చి రక్షింపవమ్మా !

24) నీ గృహాన్ని దీవించిన రాజు (చంద్రుడు) క్షయను పొందడా ! నీతో విరోధించిన ఎంతవాడైనా నశించును.

25) నీ కటాక్షము వలన మహేంద్రుడు మరల విభవమునందెనే గాని, దుర్వాసుని శాపము యెవ్వరికైనా తప్పునా ?

26) ఉదయాన్నే నీకు నమస్కరించువానికి సర్వభాగ్యము లిచ్చెదవు తల్లీ !

27) పాల సముద్రమున చంద్రునితో పుట్టి హరి ఉరము అధిష్ఠించుట మా రక్షణకొరకు కదమ్మా !

28) చిత్రపదములతో నీకు నక్షత్రమాల కూర్చి సమర్పించాను. నీ హృదయమున యీ మాలతో నన్నొక మాల చేర్చు తల్లీ !

సర్వం హనుమదర్పణమస్తు

# 16. చిత్రచరిత్ర స్తబకము

1) చిత్ర చరిత్ర స్తోత్రా! కారుణ్యపాత్ర! శ్రీహరి కళత్రా! నన్ను రక్షింపుము తల్లీ !

2) ఆదిభూతము (సాగరము) ను మథింపగా నీవు జన్మించావు. అట్టి నిన్ను నేనెప్పుడూ భజింతును.

3) హనుమ వాలము అగ్నితో రగిలినా నిన్ను ముందు గొల్చుటవలన శీతలమైనదా వాలము.

4) అగ్నిలో బడిన ఏవస్తువూ కాలి బూడిద అవవలసిందే ! నీ శరీరము కాలదు, తూలదు. శ్రీరామాగ్ని పరీక్షలో వేలిన నాడమ్మా !

5) బాధల బెట్టిన వారిని రక్షించెదవు, నిన్ను బాధించిన రాక్షసకాంతల మ్రింగుతానన్న హనుమను కాదంటివి ఎంత సాధ్వివో !

6) కాకాసురుడు నిన్ను బాధింప నీ పతితో చెప్పి వారికి అక్షయ పదములను యిప్పించినావు.

7) భార్యలను కన్నులలో పెట్టుకొందురన్నమాట విన్నాము కాని కమలాక్షుడు నిన్ను కన్నులలో నుంచుకొనెను గదమ్మా !

8) భార్యపైని ప్రేమగలవారెందరో ఉన్నారు. కాని నీ పతి వక్షముపైని నిన్నిడుకొనుట చిత్రము తల్లీ !

9 ఎక్కువ ఉపచారానికి తక్కువ ఫలితమిస్తారు తక్కిన దైవాలు, నీవో అపచారమొనరించిన వారికి ఉపకారం చేస్తావుతల్లీ!

10) వేణువుచేత నీ పతి పలికించుట గొప్పకాదు, మూగవాని నోట శ్లోకాలు పల్కించిన నీ శక్తిని గొలుస్తాను అమ్మా !

11) వృషాద్రిని నీ పతితో కూడి హాయిగా భక్తరక్షణచేయు నిన్నెన్న నా వశమా తల్లీ ?

12) సర్వజగాలకూ నీవే తల్లివే కాదు, తండ్రివికూడా ! అటువంటి నీవు నా దారిద్ర్యబాధ తొలగించి సర్వసంపద లిడుమమ్మా !

సర్వం హనుమదర్పణమస్తు

# 17. నామ వైభవ స్తబకము

1) నీ నామ పారాయణ చేయు మాత్రమున సమస్త వైభవములు నిడు నీవు నా కనుల ఎదుట నిరంతరము ఉండుదువుగాక.

2) ధనమదాంధుల వర్ణనల వలన నా నాల్క బెండువడింది. నీ నామ రచన వలన నా రసన మృదువు, శీతలత, ఆర్ద్రతగనుగాక !

3) ఆర్తితో నీ నామ కీర్తన చేయువానికి సర్వసంపదలూ కలుగును. వాడు స్వర్గవాసులచేత గూడా కీర్తింపబడును తల్లీ !

4) నీ నామ జపము నిరంతరమూ నా నోటచేయు యోగము నాకు సమకూర్పుము తల్లీ!

5) నీ నాథుడు నిత్యమూ జపించిన నీ పవిత్ర నామ జపము గావించిన నన్నే విధముగా రక్షింతువో తల్లీ !

6) గాలి ఆహారంగా మునులు తపస్సులుచేయుచు ఆ తపస్సు నీ పతికే అర్పింతురమ్మా !

7) నీ నామము, నీ ధామము, యీ రెండూ పవిత్రముగా గలయవి. నీ నామ పారాయణ నిత్యము చేయుదును.

8) వేపచూర్ణమైనా కర్పూరములో కలిపిన తాకిపీనును, అలాగే నా రచన నీ నామమున పవిత్రతత నందును.

9) "లక్ష్మి, పద్మ, సాగరతనయ, శ్రీ,పద్మగృహ, హరిసతి" అనుచు నిరంతరం జపించినవానికి సకలైశ్వర్యములూ కలుగును.

10) వేదశాస్త్రలను వల్లెవేయలేను. మంత్ర, తంత్రాలూ అభ్యసించలేను. రాత్రీ పగలూ నీ నామ పారాయణమే చేయ గలనమ్మా !

11) నీ నామౌషధమే కాక, మానసని నా పాపరోగము యితరములతో పోవదు తల్లీ !

12) కఠిన నియమ పూర్వకముగా కర్మలుచేసి హరికి ప్రీతి కలిగించలేను. నీ నామ పారాయణే కలికాలంలో దిక్కగునమ్మా !

13) ఈ కలిలో నీ నామ పారాయణే తక్క యితరము లేదు.

14) ఇతరులను నిందించుట, దుర్మార్గులను పొగడుట, మొదలగు దుష్క్రియలు నా నాలుక కంటకుండా నీ నామపారాయణచేసెదనుతల్లీ !

15) పాపాలు పోవునట్లు, యితరులను దేహీ అనకుండా, నీ భర్త నామముతో నీ నామ జపము నా నాలుకగావింప అనుగ్రహింపుము.

16) శ్రీహరికి సామ వేద గానమూ, నీ నామ పారాయణలో ముఖ్యమైనది నీ నామ పారాయణమే తల్లీ !

17) నీ నామ పారాయణ నీ పాపరూపము నార్పి సర్వభాగ్యములూ యిచ్చుగాక !

18) "కమల నిలయ, హరిసతి, సాగరకన్య, శ్రీ, భక్త చింతామణి" అని ఉదయాన్నే లేచిన వెంటనే నీ నామముతో నిన్ను తలతునమ్మా !

19) అమ్మా ! నీ నామ మహిమ మెంతని చెప్పగలము. పరమపావనమైనవి.

20) నీ నామ పారాయణ అను అగ్ని నా పాపమును భస్మమొనరించి సకలైశ్వర్యము లిచ్చునుగాక !

21) సువర్ణదీప్తి (మంచి అక్షరాలు) గల నీ నామ పారాయణ చేయగల యోగము కలిగించునమ్మా !

22) నీ నామ జపం చేయువారికి యమభటుల బాధలేవి ఉండవు తల్లీ !

23) నీ నామ పారాయణ కామధేనువు వంటిదై నా కోరిన కోరికలన్నీ నెరవేర్చుగాక !

24) నా నాలుక ఎన్నో తప్పుడు మాటలను పలికి పాపమును మూటకట్టింది. నీ నామ జపము వలన ఆ పాపము అడగుగాక !

25) నీ నామ సుమము ఎంతో సౌరభాన్ని విరజిమ్మును, కనుక నీ నామ వైభవము నాకు సంపదల చేకూర్చుగాక !

26) నీ నామ జపము మన్వంతుడును. యిహ, పర సుఖ ములనొసగుగాక.

27) నీ నామమే ఓంకారము, స్తోకాలానామమందే నిరంతరమూ ఆనందాన్ని పొందునమ్మా.

28) ఎండవేడిమికి గంగలో వట్లు నీ నామ జపంతో నా నాలుక శీతలం వహించుగాక !

29) నీ పదం వశమవగా, న్యాసంపదలూ వశమగును, రాజే వవమవ, రాజ్యం వశముగా కేమియు ?

30) నీ నామ ధేయమే వశధేయమైన, సర్వమునూ వశమగునమ్మా !

31) నీ భర్త పేరూ. నీ పేరూ జపం చేస్తాను. నా కింక లోటేముండునమ్మా !

32) అల్పనామ జపము చేయు: నీ నామ జపము యొక్క విలువను తెలిసికొనలేరు. బాడిదలో బు గాడిద పచ్చకర్పూర పరిమళ మెరుగునా ?

33) సర్వ సౌఖ్యము లిడు నీ జపం మాని, హీనజపము చేయుదురు. పెరటిలో నిధిని విడచి బిచ్చిన వారివలె.

34) నీ నామామృతమే తాగితక్కనవి నేను తృణప్రాయముగా విడుతును.

35) నీ పతి నామము ముందు పే మించి (శ్రీహరి)అని నీ నామజపం చేస్తాను.

36) మాకు గళములో శ్లేష్మ మడు నీ పతి నామజపం గావించే యోగము నిమ్మ తల్లీ !

37) గాయత్రి,పురుషసూక్తం,శ్రీక్తం అన్నిటికీ నీ నామమే అధిదేవత కదమ్మా !

38) సర్వ సంపదలూ కలుగుటకర్వకాలములా నీ నామ జపమే కావిస్తాను తల్లీ !

సర్వం హనుమదర్పస్తు

# 18. అరవింద స్తబకము

1) అమ్మా! శ్రీహరి పత్నీ ! అహర్నిశలూ, నీ వెందు నిలిచి ఉందువో ! అట్టి పద్మవనమునకు నమస్కరిస్తాను.

2) నీ పద్మ మందిరానికి తుమ్మెదలు ద్వారపాలకులవలె నిలిచి ఉందురు కదమ్మా !

3) నీ పదము (కాలు) పద్మమని, నీవు నివసించినది కూడా పద్మమని పండితులు పలుకులు నిజమే గదమ్మా !

4) నీ గృహమును (పద్మము) ప్రేమించిన సూర్యుడు లోక బాంధవుడై, మిత్రుడయ్యెను, నీ గృహాన్ని ద్వేషించిన చంద్రుడు భిక్షుని ఆశ్రయించెను గదమ్మా !

5) ఆదివరాహుడగు నీ పతి పంకమున దిరుగునని, నీవు పంక జాతమున (పద్మము) వసింతువు గదమ్మా !

6) మహా మహిమాన్వితవగు నీవు నివసించుట వలననే పద్మము పరమ పవిత్రమయ్యెను.

7) మంచి మనస్సులతో, మంచీ చెడ్డా తెలిసిన పరమహంసలు నీ పదములను గొలుతురు కదమ్మా !

8) ఎన్నో పూవులుండగా, పద్మము నందే నీవు ఉందువు, అలాగే నీ పతి తులసినే ప్రేమించును, అదృష్టమే అర్హతను నిర్ణయించును తల్లీ !

9) నీవాసమైన పద్మము చుట్టూ "దాసోఽహం" అని తిరుగు నా మనస్సను తుమ్మెదను రక్షింపుము.

10) నవరత్న ఖచిత బంగరు భవనములెన్నో కలుగ నీవు పద్మమునే నివాసముగా చేసుకొనుట దాని అదృష్టమేనమ్మా !

11) నీ పాద పద్మములు, మాకేవి కావలసిన అవి ఇచ్చు నీ పద పద్మములనే నిరంతరము కొలుతునమ్మా !

12) నీ పాదధూళి శిరస్సున దాల్చి, నీ హస్త రూపమంది, నీ పేరునూ వన పద్మము నీకు దాస్యం చేయును గురువును గొల్చిన శిష్యుని రీతిగా తల్లీ !

13) ఉదయాన్నె తూర్పు సముద్రములో మునిగివచ్చి, శుచి కడడయి, విష్ణు పద ఆసక్తితో తొందరగా నీ పద్మాలయం సూర్యుడనే అర్చకుడు తీయునుకదమ్మా!

14) నీకు పద్మము గృహము, నీ పతికి నేత్రము, పదము, ఆహా! పద్మము ఎంత పున్నెము చేసికొన్నదో !

15) నీ గృహానికి విరోధియైన చంద్రుడు, క్షయమంది, పరమ శివుని శిరముపై కెక్కి, అతనిని ఆదిభిక్షునిగా చేసెను చిత్రము కదా!

16) నీ గృహము పద్మానికి, నీ పతి యిల్లు సూర్యబింబానికి విడువరాని స్నేహము, అందరికీ ఆనందమగుట, నాకూ ముదమేతల్లీ !

17) పేరుకు ఎన్నో పూవులున్నా, అన్నీ కలిసిన పద్మానికి సాటికావు, పద్మము హరి కర, చరణ, నయనములగుట నీ సన్నిధాన మహిమే తల్లీ !

18) హరి కర స్పర్శచేత (సూర్యుని కిరణములు) సంతోష మందును. మంచినీటిలో నుండును, నీ నివాసమైన పద్మము "కమల" అనుట అన్నిటా తగును.

19) తుమ్మెదల సంగీతం, ప్రత్రములు వేయిగలుగుట, మంచి సౌందర్యమందిన దగుట, సరస్సులోనుంట, పద్మము నీకు తగిన యిల్లు కదమ్మా!

20) పద్మము నీ అనుబంధమున స్వర్ణ స్థితి నంది, హిరణ్య గర్భుడు (బ్రహ్మ)కు జన్మమిచ్చెను. ఆహా! పద్మా !పద్మము చేసికొన్న అదృష్టము.

21) పద్మవన మధ్యమున పద్మంలో నీవు నివాసం గావింపగా నీ పతి గూడా పరమానందంతో చూచెను కదమ్మా!

22) వైకుంఠము, పద్మమూ నీరజములే! (వైకుంఠము-నీరజము=రజోగుణం లేనిది, పద్మము-నీరజము= ట పుట్టినది)నీ భర్తకు ఒకటి నిలయం, నీకు వేరొకటి నిలయం.

23) సమస్త దేవతలూ నీ పాదరజము శిరస్సులందుంచుకొని పూజించి వారి కోరికలు నెరవేర్చుకొందురు.

24) జలము నీ భర్తకూ, జలజము (పద్మము) నీకూ, నివాసములు, మీ చరిత్ర చిత్రమైనది తల్లీ!

25) అమ్మా? నీ వాసము నీ సోదరునికి విరోధము, మరియెలా సరిజేసుకొనుచున్నావో !

26) నీవు కల్పవృక్షము కన్న మిన్నయగు తమ్మిగద్దెపై నివసింతువు. పతి వక్షమునకూడా వాసం చేయుదువు.

27) నీ కొడుకు నీ నివాసం నుండియే జన్మించినాడు, మరొక సుతునకు నీవాసము (పద్మము) బాణము తల్లీ!

28) సింహాసనముపై కూర్చుండుటకు అర్హురాలవు, ఐనా పద్మమే నీకు నివాస యోగ్యమైనది.

29) పద్మము సూర్యకిరణాలతో ఆనందించును, నీ సోదరుని ద్వేషించి అమృతత్వమందింది, అంతా నీ చలవే గదమ్మా !

30) హరి సహితను, పద్మమందు పండుకొన్న దానిని, క్షీరసాగర కన్యను నిన్ను తుమ్మెద వైతాళికులు మేలుకొలుపుదురుగదా!

31) సిరులు కోరువారు నిన్నాశ్రయింతురు, మరులుకోరువారు నీ కుమారునాశ్రయింతురు.

32) వేయి పడగలుగల పతి శయనము నీకు నివాసమా ? వేయిరేకులతో సిరినిడి నీ భర్త నయనము నీకు నివాసమా?

33) (శ్రీ) సూక్తం నీ ఆలయమనియే, పద్మమే నీ నివాసమని ఆదిత్య విద్య నిన్ను పొగడినది.

34) అబ్జము నాచుతో తగిలియుండి, సారంగలాంచిత వస్తువుగ నుండి, సూర్యునితో స్నేహాముండిన పద్మము పుం, నపుంసక ఖ్యాతిని పడసెనమ్మా!

35) మీ దంపతులిరువురూ ఆశ్రయించినవారి కోరికలు తీర్చువారు.

36) శంకర, బ్రహ్మ, మహేంద్రాదులు, దిక్పాలకులూ పాద రజమును తలదాల్చి నిత్యమూ నిన్ను సేవింతురు.

37) పద్మవాసినిగా ఎవరు తన హృదయ కమలమున నిన్ను ధ్యానింతురో! వారు నిజముగా కమలాసనులే ఔదురు. (బ్రహ్మ)

38) సూర్య మండలాంతర్వర్తి యగు నీ పతి రొమ్మున నిత్యము వాసము చేసిన పద్మవాసినీ తల్లీ!

39) నీ తమ్ముడు నీవు వసించు పద్మమును చూడవని నీ పతి రొమ్మున నిల్పితివా అమ్మా!

40) నీ పతి ఉరముకన్న మిన్న యగుననియే కదా! పద్మమును వసతిగా చేసుకొంటివి.

సర్వం హనుమదర్పణమస్తు

# 19. అభయ స్తబకము

1) నీవే అభయమిత్తువని నిన్నే ఎల్లవేళలా సేవించి సర్వ భాగ్యములందు యోగము చేకూర్చుము.

2) హనుమకు అగ్ని భయము, రాక్షసాంగనలకు హనుమ భయము లేకుండాచేసిన నిన్ను నే నాశ్రయించెద.

3) ప్రహ్లాద రక్షణకు నీ పతి ఉగ్ర నారసింహ రూపమునందగా ఆతని శాంతింపచేసి లోకాలను కాపాడినావు.

4) నీ పతి మమ్ము బాధించునని తెలిసి ఆతని వక్షమున నిలిచి మమ్ము నిత్యమూ కాపాడెదవమ్మా!

5) నిరంతరమూ నా హృదయ పద్మవాసినివై యుండి, నా దుఃఖ దారిద్ర్యములు ద్రోలి, నాకు సకల సంపదలిమ్ము తల్లీ !

6) నిన్ను స్తోత్రము గావించిన వారానంద క్షీర సాగరమున నిత్యమూ తేలియాడుదురు.

7) ఈ సంసార కారాగారమున వసించు నన్నెలా రక్షణ కల్పించెదవో తల్లీ !

8) నీ కటాక్షము ముందున్న వారికే భయమూ కలుగదు, సురసా, సింహికలు మ్రింగనెంచినా హనుమయే విజయమందెనుకదా!

9) నీ కటాక్షమున్న నాకావంతయూ భయముండదు, రాజు గారి లేడిని బోయవాడు వేటాడునా?

10) చదువులేదు, భక్తిలేని నన్ను నీ పాదదాసునిగా చేసికొని నన్ను రక్షింపుమమ్మ.

11) శంకర మహేంద్రాదుల కభయమిడు శ్రీలక్ష్మీ! నీ అభయ ముద్ర నా తలపై నుంచి రక్షణ కల్పింపుము

12) నీ సేవకు పరాకుపడిన పరాభవము తప్పదు, నిన్ను వెదికించెదనని సుగ్రీవుడు పరాకుపడిన పతి కోపానికి అయ్యెనుగదా !

13) నీ కనుకూలుడైన భయమన్నమాత్రమూ ఉండదు, లేని వానికి అంతా భయమే! ఘోరరాక్షసుల అందరా హనుమజయించెను కాకాసురునికి గడ్డిపరక బ్రహ్మాస్త్రమై బాధించినది.

14) నా హృదయమున నీవు నిలిచి నాకుగల సర్వ దరిద్ర దశలను బాపి సర్వ భాగ్యముల అందజేయుమమ్మా !

15) నీ పాదములనే భజించి "దాసోఽహం" అను నన్ను రక్షింపుమమ్మా!

16) దేవేంద్రాదులు పొందిన ఫలమును, నీ కరుణతో నేను పొందగలనమ్మా !

17) "శ్రీరామమూర్తికి సీతమ్మనిమ్ము" మనిన విభీషణుని రావణుడు తన్నినాడు, తరువాత లంకారాజ్యమునే పొందినాడు, నీ కరుణ గలవారు కొంచెం బాధ కోర్చిన తరువాత శుభం వచ్చును.

18) నిత్యమూ నీ పాదసేవ చేసినవారికి సర్వసౌఖ్యములూ కలుగును గదమ్మా!

19) ఈ దుర్భర దారిద్ర్య భారమున క్రుంగు మమ్మింపరనీ అభయమున సర్వైశ్వర్య సంపన్నులుగా చేయుమమ్మా!

20) భయాఽభయాలు హరిబ్రహ్మాదులకైనా తప్పక కలుగును, నీ అభయమున్న యేదీ భయమురాదని ఘంటాపథముగా చెప్పెదను.

21) నేను యమబాధలు పడకుండా నీ అభయ ప్రదానమును చేయుమమ్మా !

22) నేను చేసిన పాపాలకు యమభటులు నన్ను నానా యాతలను పెట్టకుండా అభయప్రదానము చేయుము.

23) అనుక్షణమూ నేను గావించిన అకృత్యములకు నీ పతి తప్పకుండా బాధించును. అందువలన నీ అభయమిచ్చి రక్షింపుము.

24) బయటా, లోనగల శత్రువులు నన్నునేక విధముల బాధింపుచున్నారు. నీ అభయమిచ్చి రక్షించుము

25) ఎందరకెన్ని బాధలు గలిగినా, నీ భక్తులకు మాత్రము నీ అభయ ప్రదానమువలన బాధలు కలుగవమ్మా!

26) నీవు పరబ్రహ్మ రూపముగా, మాకభయ మొసగుటకే ఉన్నావు.

27) నీ పతి అభయ ప్రదానముననే గదా! విభీషణుడు సర్వ లంకా సామ్రాజ్యాభిషిక్తుడైనాడు.

28) అమ్మా! నా వెంట వెంట నుండి పుత్రుడిని నాకభయ ప్రదానము గావింపుమమ్మా!

29) శ్రీదేవీ! నాకు సర్వసౌభాగ్యములూ కూర్చి అభయము యిప్పింపుము.

30) సర్వకాల సర్వావస్థల నీ నామ పారాయణ గావించు నాకభయమొసగుము,

సర్వం హనుమదర్పణమస్తు

# 20. దేవతాంతర పరిసంఖ్యాన స్తబకము

1) ఏ మహాలక్ష్మి కృపలేక దేవతలైనా ఎందుకూ కొఱకారో అట్టి శ్రీ మహాలక్ష్మి అనుగ్రహం నాకు కలుగుగాక !

2) నీవెగల్గగ సమస్త దేవతలూ మాకెందుకు ? నీ కరుణ కొరకే దేవతలందరూ చూచెదరు.

3) చల్లని తల్లివి సంపద్వల్లివి! నిన్నుగాక యితరుల నెవ్వరినీ కొలువనమ్మా !

4) మాకు అన్నీ యిచ్చి తనియవు, నిన్ను విడిచి యితరుల నాశ్రయించి వెతలబడనేల ?

5) యముని భయము నాకేల ? నీవు నన్ను రక్షించి సకల సంపదలనిచ్చుచుండగా తల్లీ!

6) కువలయ ధ్వంసకరుడు (కలువ విరోధి) సూర్యుని నేనెందుకు కొలువవలె ? సకల సంపదలిచ్చు నీవున్నావుకదా ?

7) తన కుమారుని రక్షింపలేని మహేంద్రుడు నాకేల? శత్రువులను కూడా రక్షించెదు నీవు మాకుండగా!

8) మిత్రుని భిక్షాటనము మాన్పలేని ఆ కుబేరుడు మాకేల? శత్రువులకు గూడా ఉపకృతి నొనరించు నీవుండగా తల్లీ !

9) నీ యింటికే నిప్పు పెట్టిన, నీ సోదరుడు చంద్రుడు మాకేల? సర్వసంపదలొసగు తల్లివి నీవుండగా !

10) ఎప్పుడో ఉచ్చభావముతో నున్న గ్రహముల అనుగ్రహము మాకేల ? ఎపుడూ ఉచ్ఛభావమున నున్న నీవుండగా !

11) కల్పతరువగు నిన్ను విడిచి, స్థాణుని నేను పూజించనా తల్లీ !

12) నీవు సర్వసంపదలూ యిచ్చుదానివి, అటువంటి నిన్ను విడిచి, ఏనుగుతలవాడు మాకెందుకు ?

13) పాల సాగర కన్యవు నీవుండగా, కొండకూతురు మాకేల?

14) పద్మవాసినివగు నీవుండగా, శ్మశానవాసి, ఆదిభిక్షుడు మాకేలనమ్మా ?

15) సర్వసౌభాగ్యాలిచ్చు నీవు గాక, ఎప్పుడూ భంగము లందిన సముద్రుడు మాకెందుకు ?

16) అమ్మా! యిందిర ! పద్మమందిరవగు నీవు నా హృదయ మందిరవాసివై యుండుము.

17) నీవు కరుణించినా, లేకపోయినా, యితర దేవతలు నాకెందుకు, రాజు మంచి చేసినా, మరొకటి చేసినా భటులేమి చేయ గలరమ్మా !

18) మా యిష్టములన్నియూ తీర్పగల నీవుండ వేరేవారు మాకేలనమ్మా ?

19) శాశ్వతైశ్వర్యమూర్తివి నీవుండగా, యితర దేవతలు మాకక్కర లేదు.

20) మహాత్ములు నీవూ, తక్కిన దేవతలూ ఒక్కటే అనినంత మాత్రాన నీవు తక్కువగునమ్మా ?

21) నీవిచ్చిన సంపదలు శాశ్వతములు, క్షుద్రదేవత లిడినవి తిరమగునా ?

22) అమ్మా! నీవక్కతె విడు కల్యాణ ఫలము యితర దేవతలు వేయిమంది కూడా యిడలేరు.

23) ఒక్క క్షణం నీపైని బడిన నా మానసము యితర దేవతలపైకి ఎలా పోవును తల్లీ ?

24) సకల సంపదలూ నీవలనే బడయనగును గాని క్షుద్రదేవతల వల్ల అగునా అమ్మా?

25) ఒక్కమారు నీ నామ జపం చేసిన వారు సార్వభౌములే అగుదురు, క్షుద్ర దేవత లేమీయగలరు?

26) నిన్ను గొలిచినవారు యితర దేవతల గొలువ ఆశపడరు గదమ్మా?

27) సర్వము తనను పోషించుచున్న వానినే కాటు వేయును, అలాగే క్షుద్రదేవతలారాధించిన వానినే నశింపజేయుదురు.

28) నిన్ను "తల్లీ!" అన శాశ్వతముగా రక్షింతువు, క్షుద్ర దేవతలు భక్తునే భక్షింతురు.

29) మీ యుద్ధరనూ వీడిన యేమిలాభమగును! రావణుడు నవకోటి శివాలయముల భజించినా చావు తప్పెనా అమ్మా?

30) నిన్ను సేవించిన వారెవ్వరైనా దేవతాంతరుల సేవింపరు కదా శ్రీలక్ష్మి!

సర్వం హనుమదర్పణమస్తు

# 21. దశావతార స్తబకము

1) అమ్మా ! నీ పతి పది అవతారాల్లోనేదో రూపంగా, నిన్నా శ్రయించుట వలననే తన అవతార కార్యములు విజయముగావించు కొనెను.

2) నీ దయా రసమును గొనుటవలన నీ పతి మత్స్యావతార మెత్తి బ్రహ్మకు పోయిన వేదాలను తిరిగి యిచ్చెను. గదమ్మా!

3) నీ నయనాకృతిలోనున్న మత్స్యరూపములో సోమకుని వధించి నీ పతి నీ కుమారునకు వేదములు యిచ్చెను.

4) అమ్మా! నీ కరుణనందిన నీ కుమారుడు వాణీపతియైన బ్రహ్మ వేదములనందెను గదా!

5) నీయందనురాగము నొందిన నీ పతి సాగరములో నున్న నిన్ను ఆనందపరచుటకు మందర పర్వతము దాల్చెనుకదమ్మా!

6) ఉరమందే కాక, శిరమందు కూడా నీ యంశయున్న భూ దేవిని ఆదివరాహ రూపమున దాల్చెను కదమ్మా!

7) ఆ హిరణ్యాక్షుడు భూమిని సాగరమధ్యమున దాచగా, ఆ భూమిని నీకు మరదలు గాగ ఆమె కష్టములను బాపెను.

8) పాలవెల్లిని పుట్టుటవలన ఉగ్ర నరసింహ రూపమును చల్ల బరచిన దివ్య మాతవు కదమ్మా!

9) హిరణ్యాక్షుని వధించిన నీ పతి అంకమున ఆనందముతో అధి ష్ఠించిన నిన్నే మనగలనమ్మా!

10) నీ సద్గుణముల వలన నీ పతిని నీవు బంధించుకొంటివి ఆహా! నీ చాకచక్యము వర్ణనాతీతము.

11) నీ పతికి అవతారములందు అత్యద్భుతముగా, అతనికి సహా యము గూర్చిన శ్రీలక్ష్మీ నీకు నమస్కారము.

12) హిరణ్యాది దానవులనంతమొనరించిన, పాపరూపముల బాపిన మీ యిరువురకూ వందనములర్పించెదను.

13) వామన రూపము దాల్చిన నీ పతికి కృష్ణాజీన రూపమున ఆతనిలో నిల్చిన అమృత మూర్తివి కదమ్మా!

14) నీవుండబట్టియే నీ పతికి ఆ మూడడుగులైనా దొరికి, అది త్రిభువన నాలుగా మారినవి కదా!

15) నీవు వక్షమున నుండుట వలననే నీ భర్తయెంతకార్యమైనా చేయుగలవాడగును.

16) బలిచక్రవర్తి ప్రశ్నలకు నర్మ గర్భముగా నీ పతి చెప్పిన జవాబులకు నీ పతి ఉరమున నున్న నీవు నవ్వవా అమ్మా!

17) "సిరిగల నీవు మూడడుగుల భూమిని యాచించుట సిగ్గుచే" టని నీవనుట చేత పరశురామావతారమున నీ పతి కశ్యపునకు భూమి నంతనూ దాన మొనరించెను గదమ్మా!

18)నీవు భార్గవరాముని కుఠారము వాట ఆతనిక్షత్రియ గొడ్డలి కంటిన రక్తము వక్షమున నుండుట కుంకుమ రూపు దాల్చెను

19) ఒకవైపు క్షాత్ర ధర్మము, యింకొకవైపు బ్రాహ్మ ధర్మమును పరశురాముడు నందుట నీ వలననే కదమ్మా!

20) హిరణ్యాక్షుడు ఆదివరాహరూప హరిచేత చచ్చెనని వాడే పది తలలతో పుట్టగా వానిని నీ పతి బ్రహ్మాస్త్రమునచంపెను.

21) అమ్మా! నిన్ను బాధించుట వలన రావణుడు శ్రీరామావతారుడైన నీ పతి వానిని వధించెను కదా!

22) అపవిత్రులగు రాక్షసుల గృహములతో దహించిన అగ్నిని శుచిగా చేయుటకే నీవగ్ని ప్రవేశము చేసితివేమో!

23) నీవు తలపులో నుండుట శివుని విల్లు విరుచుట, పరశురాము గర్వ భంగము, రావణ వధ గావించెను గదమ్మా నీ పతి.

24) హనుమ వాలమున గల అగ్నిని సంకల్ప మాత్రముచేతనే చల్లబడియె నమ్మా!

25) నీ వలననే హలాయుధుడగు బలరాముడు తానెంతయో పేరు గాంచెనమ్మా!

26) కృష్ణావతారముగ రుక్మిణిగా నీవాతనికి తరుగని పేరును సమకూర్చితివి కదమ్మా!

27) సకల ప్రపంచాన్నీ పూవులే ములుకులుగా గలుగు మన్మథుని గన్న నీకు నమోవాకములమ్మా!

28) నీవే భగవద్గీతవై నీ పతి మోము నుండి పలికించితివి కదమ్మా!

29) శ్రీకృష్ణుడుగా అవతరించిన నీ పతిని అన్నివిధాలా అలరించినదానవు కదమ్మా!

30) అమ్మా! అయోధ్యా, మయూవతీ, కాంచీ, మథురా, ద్వారవతీ మొదలగు పుణ్యస్థలాలన్నీ నీవే కదా!

31) కలిమలాప హారివయి, మ్లేచ్ఛులనెల కలికి రూపుతో నీ పతి వధించుటకు కారణము నీవే కదమ్మా!

32) సర్వ రాక్షస సంహారము నీ పతి నీ వలననే కదమ్మా చేయుచున్నాడు.

33) సీతానందము కూర్చుటకు నీ పతి కలికి రూపమున ఖడ్గమును దాల్చి పాపులను దునిమి కలిలో కృతయుగ ధర్మమును ప్రతిష్ఠించును గదమ్మా!

34) దశావతారాలూ, నీ పవిత్ర దేహముగా చేసికొని నీ పతితో కలసి యుండెను గదమ్మా!

సర్వం హనుమదర్పణమస్తు

# 22. చిత్ర స్తబకము

(ఈ స్తబకమున వేంకటాధ్వరి విద్వత్కవి అత్యద్భుత కవితా, భక్తి స్వరూపమే కాక, కవిత్వంలో ఎన్ని రకాలు గారడీలు చూపాలో చూపించాడు. అతని శ్లోకాలందు అగాధమైన అర్థము భావముతో వెల్లివిరిసినవి. అందువలన చదువరులు జాగరూకులై పఠింప ప్రార్థన- అనువాదకుడు- "శాంతిశ్రీ" బాత్సకవి)

1) సర్వ దేవతా సార్వభౌములుకూడా, నీ పవిత్ర పదములాసించియే యుందురు కదమ్మా!

2) అమ్మా! నీకు వాగ్దేవి వేయి విధముల దాస్యము చేయ పవిత్ర అయ్యెను.

3) నీ కోడలగు సరస్వతి నిత్యము ముల్లోకాల్లోగల ప్రజల హృదయాలలో నీ చరిత్రనే నింపును తల్లీ !

4) పాలవెల్లి పుత్రీ ! మా కోటి పాపాలను రూపుమాపి మాకు భాగ్యాలనిచ్చి రక్షింపుము.

5) దుర్మార్గు లందరినీ శిక్షించు నతడని శ్రీహరి వక్షముపై నుండి మమ్ము జూచుచున్నావు నీవు కదమ్మా!

6) ముల్లోకవాసులనూ వారి పాపాలు హరించి, వారినందరనూ రక్షించుటకే పాల సాగరాన జన్మించావమ్మా!

7) నాకు గలిగిన సర్వ దరిద్రములూ, పారద్రోలి సర్వ భాగ్యాలీయుము తల్లీ!

8) నిత్యమూ మేమొనరించు తప్పులను క్షమించి మాకు శుభములను చేకూర్చుము.

9) అమ్మా నీవు వచ్చి మా ముంగిట నిలువుము.

10) నాశనము లేని సంపదలనిచ్చి, మా పాపాలు రూపుమాపగా నిన్ను నిరంతరము కొలుతు మమ్మా!

11) ఓ శ్రీదేవి! నన్ను పాలించుటలో పంతమేల ? పార్వతి చేత నిత్యము ధ్యానింపబడు తల్లీ!

12) సామవేదముల రక్షించు తల్లీ ! అభయమిడుదానా ! శ్రీ భూమిదేవి రూపునందు శ్రీలక్ష్మి !

13) సమస్త స్త్రీలచేత ఆరాధింపబడుదానా ! సర్వ సంపదలకూ అధిష్ఠాన దేవతా!

14) అందమగు కాంతి గలదానా ! నా బ్రతుకు నంతయూ తరింపజేయుము మా తల్లీ !

15) నేనొనరించిన తప్పులకు మేరలేదు. అందువలన నీవు తప్పులుసైచి సర్వ భాగ్యములూ యిడుమమ్మా !

16) శ్రీహరి మనోహర ! నా దుర్మార్గము నరికట్టి నన్ను నీ కటాక్షములతో వీక్షించు మమ్మా !

17) వేగముగా రారమ్మ ! లక్ష్మీదేవీ ! యీ సంసారారణ్యమున నన్ను నన్ను రక్షింపుము.

18) వాణీ, పార్వతులచే యెల్లప్పుడూ ఆరాధింపబడిన నీవు తొందరగా వచ్చి నన్ను రక్షింపుము.

19) సర్వమత సామరస్యంబు చేకూర్చి నన్నుద్ధరింపుము, నాకు సర్వభాగ్యము లీయుము తల్లీ!

20) శాంతితో కూడినదానా ! మాకు సన్మార్గము కూర్చి మా గృహములందు భాగ్యములు నింపు మమ్మా!

21) స్వర్గమందు సంచరించుదానా ! నా హృదయమును పవిత్రమొనర్చి, నాకు సౌభాగ్యములు యిచ్చు మా అమ్మా!

22) సాగరమున పుట్టిన అన్నిటికన్నా మిన్న అగుదానా! మంచివారిని ఉద్ధరించు శ్రీలక్ష్మి !

23) కరుణా వరుణాలయా ! నా నమస్సులందుకొమ్మ ! నాకు మోక్షము నిమ్మ.

24) భూమి నుండి సీతా రూపమున వచ్చినదానా! దుఃఖము లకు దూరమగు మా తల్లీ!

25) అమ్మా! భూజాతా! జన్మలేని బ్రహ్మకు తల్లివగు శ్రీలక్ష్మి! నన్ను రక్షింపుము.

26) ధనమునకు నివాసమగుదానా! మమ్ము అనుగ్రహిం పుము, తొందరగా వచ్చి మా కోర్కెలను తీర్చుము తల్లి!

27) శ్రీరాముని యందు ఎక్కువ ప్రేమను నింపు సీతారూపా! బ్రహ్మకు స్థానమగు నీవు నాకు భాగ్యము లీయుము.

28) మన్మథునకు స్థానమయి, ధైర్యవంతులకు నిలయమగు తల్లీ! నన్ను రక్షింపుము.

29) మంగళప్రదవగు నీకు సరి యెవ్వరూ లేరమ్మా! నీ పుత్రులమమ్ము ప్రేమానురాగాలతో రక్షింపుము.

30) శ్రీరామునిలో నుండి ఆనందించుదానా! మన్మథునికి మాతా! మా పాప, తాపాలను పోగొట్టి రక్షణ కల్పింపుము.

31) ఓ భూపుత్రీ! మమ్ము నిలుపగా, మలుపగా, మా పాప రూపములను ద్రోలి మాకు సంపదలిడుము.

32) పద్మచరణా! మాకు సకల ఫలములనార్చి, రక్షణ కల్పింపుము.

33) మా తప్పులకు లెక్కలేదు. మా అంధకారమును బాపుము. తొందరగా వచ్చి మమ్ము రక్షింపుము.

34) మిక్కిలి నలుపగు తుమ్మెదల వంటి ముంగురులు గల దానా! లోకుల యందు నిలుకడలేనిదానా! నా శత్రువులనందర నాశనము చేయుదానా!

35) (ఈ స్తబకము ఎంత క్లిష్టమైనదో తెలుపుటకు ఒక శ్లోకము ఉదాహరించుచున్నాను.

"రరరార, శా, రోరరర రేరరైర
రరశార, రేరరో, రార రాగార।" దీని అర్థము—

వజ్రాయుధము పట్టు మహేంద్రునకు సంపదలిచ్చుదానా! రమ్మా, శివుడు, ఇంద్రుడు వీరిని రక్షింప సమర్థురాలా! నాశన మందు వారిని స్వీకరించుదానా! భాగ్యమునకు నిలయమగుదానా, విష్ణు భక్తులకు సంపదలిడుదానా!

36) మమ్ము బ్రోవరమ్మా! మమ్ము రక్షించుటకు దయను జూపించుము.

37) అమ్మా! నన్ను రక్షించుటకు నీవాలశ్యమేల చేయు చున్నావమ్మా! తొందరగా రమ్ము తల్లీ!

38) బుద్ధిమంతుల యందు మాయ జూపని దానా! శ్రీవారిని మాయలేని ప్రేమతో వలచినదానా! ఓ మాయా స్వరూపిణీ! అనుగ్ర హము జూపుమమ్మా!

39) గంధర్వ గానామృతమును వినుదానా! శ్రీలక్ష్మీ రమ్మా! నాకు సర్వమూ యీయుము. సచ్చరిత్ర గలవారిని రక్షించు తల్లీ!

40) ముల్లోకాలచే స్తోత్రము చేయబడుదానా! మా స్తోత్రము లను అంగీకరించి, మమ్ము రక్షింపుము.

41) మొట్టమొదట ధ్యానము గావింపబడుదానా! అందరికీ భాగ్యము నొసగుదానా! నన్ను రక్షింపుమమ్మా!

42) ఆత్రేయ వంశజుడగు వేంకటాధ్వరిని, అనువాదమొన రించు "శాంతిశ్రీ" బాత్సకవికి గల మాయను మాయించుదానా! తొందరగా వచ్చి మమ్ము రక్షింపుము.

43) సర్వ సంపదల కాలవాలమగు కటాక్ష స్తుతిని జేకొని నన్ను గ్రహించు మమ్మా!

44) ప్రవాహ రూపమగు నా కష్ట పరంపరలను నశింపచేసి వివేక దీప మొసగి సర్వ భాగ్యములు చేర్చుమమ్మా!

45) పద్మ నిలయా! నాయందు దృష్టి నిలిపి రక్షణచేయుమా! సర్వ భాగ్యము లీయుమా!

46) వేదమాతా! శ్రీ వేంకటేశ్వరపత్నీ! నీ సేవ యొనరించి నేను సర్వ భాగ్యములూ పొందెదనమ్మా!

47) నన్ను గాచెడి భారము నీదేగదమ్మా! పాలసాగరకన్యా! లేచిన వెంటనే నీ ప్రార్థననే గావిస్తాను.

48) నాలుగు వేదాల నీవు దేనమ్మా! నాలుగు మోములుగల బ్రహ్మయైనా నిన్ను స్తోత్రం గావింపలేడు.

49) నీకు సాటియగు వారు మూడు లోకాలలోనూ యెవరూ లేరు! నా దారిద్ర్యాన్ని పోగొట్టి సర్వ సంపదలిమ్మా తల్లీ!

50) శ్రీ మహాలక్ష్మీ! నన్నోబ్రోవగా రమ్మా! మా రోగాలు బాపి ఆరోగ్యమిచ్చి మమ్ము రక్షింపుమమ్మా.

51) మా పాపాలన్నీ రూపుమాపి, మాకు నీ కటాక్షంతో భాగ్యములు గలుగజేయుము తల్లీ!

52) అమృత రూపిణీ! శ్రీమహాలక్ష్మీ! నీ పాద సేవకులమగు మాపై నీ కడకంటి చూపు పడనిమ్మా!

53) నీ పాదపద్మాలు కన్న యితరము మాకక్కరయే లేదు, సర్వమూ నీ దివ్య స్వరూపమే అష్టలక్ష్మీదేవీ!

54) మా తాపాలు పోగొట్టి, మాకు నిరంతరం కూడూ, గూడూ, గుడ్డా కలుగునట్లనుగ్రహింపుము.

55) దుష్కర్మలను పాడుచేసి, సత్కర్మలొనర్చునట్లు మాపై అనుగ్రహము చూపుమా అష్టలక్ష్మీదేవీ!

56) నీవు తొల్లి సీతారూపమున చిత్రకూటాద్రిపై నివసించు అలవాటు కలదానవగుట, నా తాలిగుండెపై నుండుమమ్మా!

57) మునులచేత, సురలచేతా, ముప్పొద్దులూ, నుతింపబడు శ్రీమహాలక్ష్మి! నన్ను రక్షింపుము.

58) పద్మవాసినీ ! మా కుటుంబమునకు గలగు రోగ బాధలు బాపి, మాకు సర్వభాగ్యములు గలుగునటు చేయుము.

59) శ్రీహరి హృదయాధిష్ఠ మొనరించు శ్రీమహాలక్ష్మి ! నీ కరుణ మాపై పడనిమ్మ.

60) సంపదల తల్లీ! పిల్లలమగు మాపై నీ దయామృత వర్షము వర్షింపుము.

61) అతి పవిత్రమూ, త్రిలోక పూజనీయమైన పద్మము నివాసముగా గల శ్రీమహాలక్ష్మి ! అనుగ్రహింపుము.

62) అనేక అపరాధములు చేసిన మాయందు అనుగ్రహము చూపి, మమ్మాదుకోవమ్మా!

63) అష్టలక్ష్మి దేవీ! నీ కటాక్షం మాపై కొంచం రానిమ్మ, నీ పాదసేవ చేయునట్లు మా హృదయము లిమ్మ,

64) చిత్ర శ్రీలు మాకొసగి, నీ విచిత్ర చరిత్ర వాయుగల యోగం చేకూర్చు నీకివే మా సాష్టాంగ వందనలమ్మా।

సర్వం హనుమదర్పణమస్తు

# 23. సంకీర్ణ స్తభకము

1) పరిపూర్ణ మంగళములనిడి, అన్ని కోరికలూ తీర్చిన పద్మ గృహాము, మాకన్ని భాగ్యములి డగాక.

2) మహౌదార్యము గలదానివి, కవుల పాలిట వైదర్భివి (వైదర్భిరీతి - సీతమ్మ) ఆహా! నీ రూపును వర్ణింపగమా "అమ్మా!"

3) సకల సంతోష ఫలములను గూర్చు అష్టలక్ష్మి దేవీ! నీ మహానుగ్రహామును, మాపై ప్రసరింపజేయుము.

4) శాశ్వతమైన మహాఫలము సమకూర్చు శ్రీ మహాలక్ష్మి! నీ కడకంటి చూపు నాపై పడనిమ్మ!

5) బ్రహ్మాది దేవతలకే అందని నీవు నా బోటివాని కందుదుహా? ఐనా! నీ పాద సేవతోనే జీవిస్తాను.

6) అధికరణములతో నొప్పిన నీ పాదములు పూర్వమీమాంసగా ఎన్నుచుందునమ్మా!

7) సామీప్య, సారూప్య, సాలోక్య, సాయుజ్య ముక్తులను గూర్చు నీవు ఉత్తర మీమాంసా శాస్త్రమే నీవు మాతా!

8) నీవు బ్రాహ్మణములచే, బ్రహ్మవేత్తలచే, మంహా మంత్రములచే నుతింపబడు దానవు శ్రీమహాలక్ష్మి!

ః పద్మములచేత ఆవరింపబడిన దానవు, అమృత నిధివి, అమ్మా! భవదాహాము శాంతింపజేయుము.

10) నీ సహజ వాత్సల్యానికి కాకాసురుడు, నీ అనురాగానికి హానుమ సాక్ష్యము గదమ్మా!

11) కిటిలత, కఠినత, రాగము, లేమి, తామసము, చంచలత, మౌర్ఖ్యము, మాంద్యములు దోషములే! ఐనా నీ శరీర ధర్మములుగా వాటిని గావించి, మాలో లేనట్లుచేసి రక్షింపుమమ్మా!

12) నీ అణుమాత్ర కడకంటిచూపు నన్ను కవిగా చేసెను,యిక నీ యనుగ్రహాము సర్వమూ సమకూరగలదు.

13) నీ భర్త అనుగ్రహింపడని, నా పాపాలకు అదృశ్యవిద్య నేర్పావా శ్రీ మహాలక్ష్మి!

14) నన్ను రక్షింపమని నీ నాధునకు చెప్పా, నిరంతర భక్తుడ నగు నాకీపాటి మాట సాయము చేయు మమ్మా!

15) నీకు దయ యున్న, నా చేత పుణ్యకర్మలు చేయించుము, నీ దయయే నాకు నిధి గదమ్మా!

16) అప వర్గముగాని,మోక్షముగాని నాకక్కరలేదు, నీ పాద పద్మ భక్తియే చాలు, అదీయిడవా! నేనేమి చేయగలనమ్మా?

17) నామీాద కోపం లేకుండా, నేను చేయు పనులన్నీ, సక్రమ మార్గమున నడిపించి, నన్ను రక్షింపుము.

18) మంచి కీర్తికి నీవే మూలము గదమ్మా నాకు శాంతితో పరిపూర్ణారోగ్యమూ, భాగ్యమూ, కూర్చుమమ్మా?

19) సృష్టిలో గల సర్వమూ నీ స్వరూపమే గదా! అందులో నేనొకడను గదమ్మా!

20) పాపమును బాపగా గంగాజలానివి, కల్పవృక్షానివీ నీవే గదా!

21) శరణార్థుల నందర రక్షించగల శక్తి గలిగిన శ్రీ మహాలక్ష్మివి నీవే గదా।

22) సంసారాగ్నికి మారణహోమము నీవే! హరిపత్నీ శ్రీ అష్టలక్ష్మి ! నన్ననుగ్రహింపుము.

23) ముని మానస హంసవో! మా ఆపదల బాపవచ్చిన శ్రీమహాలక్ష్మి నీ వెవరవో చెప్పమ్మా!

24) మెరపుకు కాంతినిచ్చిన నీవు యెవరని అనేది తల్లీ! నాకు సిరులిడ వచ్చిన అష్టలక్ష్మిదేవివే అందును.

25) హరి నిన్ను మనసార ప్రేమించి, తన వక్షమున నిల్పుకొని నిరంతరానందము మా కందించెనమ్మా !

26) తామస మేఘాలకు శరత్కాలమువు, మహా సంపదలకు ఉపోద్ఘాతానివి, నాకు సర్వవేళలా శరణుగా ఉండుమమ్మా !

సర్వం హనుమదర్పణమస్తు

# 24. నిర్వేద స్తబకము

1) శరణము, శరణమను నీ పాదయుగము నిర్వేదము లేకుండా నన్ను రక్షించుగాక !

2) నీ పాదాలు కొలువలేక ఎన్నో తప్పులు చేశాను. అట్టి పాపాత్ముని రక్షించవమ్మా శ్రీ మహాలక్ష్మి !

3) ఇంద్రియాలకు వశుడనై చేయరాని పాపాలు చేశాను. నా బ్రతుకుకు పరమార్థము చూపుమమ్మా!

4) మూర్ఖుడను, దుర్మార్గుడను, పాపుడను, నన్ను నీవేరీతి రక్షిస్తావో !

5) నేను దుర్మార్గుల యిండ్లకు తిరుగుట వలన నా కాళ్ళు నొప్పులు పట్టాయి, అందువలన నాకు నీవే రక్ష.

6) చచ్చి చచ్చి అందర దగ్గరకూ నేగి విసిగి వేసారిపోయిన నన్ననుగ్రహించి రక్షింపుము.

7) భార్యా పిల్లల విడిచి, నినుగొల్చి ఎందరెందరైశ్వర్యమును చేకొన్నారో! నన్ను వారివలె అనుగ్రహించుము.

8) సభలలో మెప్పు, గొప్పకులంలో పుట్టువు, నిన్ను గొల్వని నా కివన్నీ ఎందుకమ్మా ?

9) చెడు చోటులకెల్లా తిరిగాను, ఎన్నో దీనవాక్యములాడాను. నిన్ను గొలుచుటకు యిపుడు వచ్చాను రక్షించు తల్లీ!

10) నరకయాతనలు, నానాకష్టాలు అనుభవించాను. యిపుడు నీ పాదపద్మాలు గొలిచి సుఖమందనిమ్మా !

11) నిర్వేదముతో యిన్నినాళ్ళూ గడిపాను, యిప్పుడైనా నీవు కరుణించుమమ్మా అష్టలక్ష్మీ దేవి !

12) తల్లీ ! నిర్విణ్ణుడనగు నాపై దయ దలచి, నీ చల్లని కరుణామృతాన్ని కురిపించుమమ్మా !

సర్వం హానుమదర్పణమస్తు

# 25. శరణాగతి స్తబకము

1) దురితములు పారద్రోలి, నీ పర కరుణారసమునిడి శ్రీ మహాలక్ష్మి! మాకు సర్వ సంపదలిడుమమ్మా !

2) దుర్విషయములపై పర్విడు నా మనస్సు నీ పద పద్మారాధనపై మరల అనుగ్రహింపుమమ్మా !

3) మంచి, చెడ్డ లెరుగక, వెళ్ళిన నా మార్గాన్ని మళ్ళించి, తక్షణమే నన్ను రక్షింపుమమ్మా !

4) నీవే అని నీ పాదములపై బడిన నీ బిడ్డని నన్ను ఏమి చేసినా నీదే భారమమ్మా!

5) వేదాలూ, శాస్త్రాలూ, పిచ్చిమాటలు కావేని, వేదశాస్త్ర స్వరూపిణివగు నీ పాదాలే నమ్మినానమ్మా!

6) గీతోపదేశ మెరుగని పాతకుడను, నన్ను నువ్వే పాలించి రక్షింపవలెనమ్మా !

7) భక్తి, జ్ఞానము లేనివాడనగు నాపై నీవేరీతిగా దయ తలతువో అమ్మా !

8) నా మాటలు, తిక్త షాయము వంటివి, ఐనా నీవు నాపై కనికరించి నాపై దయజూపురమ్మా ! అమ్మా!

9) దీనుడను, పనికిమాలినవాడిని, నన్ను నీ పుత్రుని చేపట్టి రక్షించు తల్లీ!

10) నన్ను మంచి కులములో పుట్టించి, భార్యా బిడ్డల నిచ్చావు, వారిని పోషింప సిరులనుగ్రహించు తల్లీ!

11) నిన్ను వేయి పద్యాలతో స్తోత్రం చేశాను. నీ భర్త నన్నే మెచ్చి వేయి యిస్తాడమ్మా !

12) యీ నా గ్రంథాన్ని పనికిమాలిన వారు మెచ్చనిచో ఏమౌను ? కోకిల గానము వియోగులకు బాధయిడినా సమస్తమైన వారికందరకూ ఆనందమే కూర్చును తల్లీ!

13) స్వాస్తరువగు నీ కృతి, మంచి స్తబకములతో గూడి, ఆనందముతో పదిది క్కులకూ అలుముకొనును.

14) నా పద్యములివి పండితామోదములు, నీ పాద పద్మా రాధనలు గొనుము తల్లీ !

15) నా పద్యములాలించిన నీ పతి నీతో కూడా నాకు సర భాగ్యాలిచ్చి ఆశీర్వదించునట్లు చేయుమమ్మా !

16) అమృత కల్ప సూక్తమగు యీ నీ స్తవమును ఎ విసునో, చదువునో, వ్రాయునో, వారికేది కావలసిన అవి త నీ కటాక్షంతో లభ్యమగునమ్మా !

17) మంచి మనసుతో ఎవరు దీనిని యీ "అష్టలక్ష్మీ ప్రస కావ్యాన్ని చదువుదురో వారి యింట శ్రీ మహాలక్ష్మీ నాట చేయును.

18) ఆత్రేయగోత్రుడు శ్రీ వేంకటాధ్వరి దీనిని రచించ తెలుగు తాత్పర్యము-గాన కవితా విశారద ! కవి మార్తేభ ! శ ధిక గ్రంథకర్త "శాంతిశ్రీ" జొన్నకవి వ్రాసెను.

శ్రీ అష్టలక్ష్మీ దేవ్యైనమః

సర్వం హనుమదర్పణమస్తు